UNIVERSAL LIBRARY

OU_204430

UNIVERSAL LIBRARY

శ్రీరస్తు.

సురానంద.

శ్రీ సంపూర్ణరామాయణాది వివిధ గ్రంథకర్త యగు

కొడాలి సత్యనారాయణరావుచే

రచింపఁబడినది.

మొదటి కూర్పు 1000 ప్రతులు

రామా ముద్రాక్షరశాల, ఏలూరు.

1924.

[గ్రంథస్వామ్య సంకలితము.]

[వెల రు 1—0—0

CHECKED. 1951

CHECKED 1958

Checked 1965

కృతిసమర్పణము.

పీఠికాపుర సంస్థానాధీశ్వరులును, సంఘసంస్కరణాభిలాషులును, ఆంధ్రభాషాసతీ పోషకులును, అనాధరక్షకులును, మహారాజేత్యాది బిరుదాంకితులును నగు శ్రీ రాజా రావు వేంకట కుమారమహీపతి సూర్యారావు బహద్దరు వారికి యీనా కృతిని వినయపూర్వకముగ నంకిత మొనర్చుచున్నాడను.

Checked 1969

శనివారపుపేట,
ది 10-6-24.

ఇట్లు
కొ. సత్యనారాయణరావు.

పత్రిక.

ఆంధ్ర మహాశయులారా!

నా గ్రంథమాలా ప్రథమ ప్రచురణమగు తులసీదాసు వెలువడి చాలకాలమయినది. అప్పటినుండియు నా తలంపు లన్నియు విచ్ఛిన్నములయినవి. మున్ముందెంత గౌరవాదరణముఁ జూపెదనని వాగ్దత్తమొనర్చిన పిఠాపురం కుమారరాజా వారగు శ్రీ నారయ్యప్పారావు బహద్దరు వారును, అత్యంతాదరణమున నన్నుఁ జేరఁదీసి వాస్తవికంబుగ మాటపదారుల నిత్తుమనియు మఱియు నెంతెంతయో యీతనిత్తుమని వీపుఁ జఱచి చెప్పిన శ్రీవనపర్తి మహారాజా వారును స్వర్గస్థులగుటచే నెక్కడలేని పక్కలైని దిక్కులేక నల్లాడితి. ఈ ప్రమాణమును గూర్చి యాంధ్రలోకంబున కిదివఱకే తెలియపఱిచిన వాఁడనగుటఁ జేసి నాకు నిరంతరమును వచ్చుచున్న పుత్తరములను బట్టి వారికిఁ బ్రత్యుత్తరములు వ్రాయుటకు సిగ్గుపడుచు నిఁక ముద్రింపకఁ దప్పదని సాహసించితి. సాంఘిక నాటక రచనంబున నియ్యది ప్రథమంబగుట కథాసంవిధానమునందు విమర్శనలు కాఁగల్గునవను ప్రగల్భములఁ బల్కుట నామతి కగాదు. ఏక మహాశయుల నిరంతర ప్రోత్సాహంబున నభివృద్ధిలోనికి రాఁగల్గుదును.

ఏ కార్యమునకైనను బ్రకృత పరిస్థితుల ననుసరించి భుక్తి, ముక్తి, భక్తి, వీటి మూటినిఁ జూచుకొనవలయుఁ గదా! మహారాజుల యొక్కయు, జమీందారుల యొక్కయు సహాయములేనిదే యితరుల నెందఱిని నాశ్రయించినను ఫలితంబు స్వల్పంబే. కృతిసమర్పణమున మహారాజుల మనంబునం దిడుకొనినఁ బైమూటికిని సార్థకంబుగ నుండును. ఎంతభక్తిచేఁ గృతినిచ్చినను భుక్తినిగూర్చిన భావముండకుండునా యని కుత్సితస్వభావులు దలంచవచ్చును. కాదననేల? వారియెడల మనభక్తిని జూపినచో వారు మన భుక్తికింత చేయూతనిచ్చిన వలదని నిరాకరించువా రుందురా? వారి గౌరవములను బ్రకటించుకొనుట యందు వెనుదీయుదురా? ఇట్టికుశంకలు నిరుద్యోగులకే గదా! నా స్వానుభవమును బట్టి కొన్ని ప్రదేశములయందుఁగల ఆశ్రితులు తమయనూయా స్వభావములను వెలిఁబుచ్చుకొనుచు నాశ్రయింప వచ్చిన పరులను గూర్చి తమ ప్రభువులతో నిరసనగమాటలాడుచు వచ్చినవారిఁ బరిభవించి పంపుటలో నతిప్రజ్ఞావంతులుగలరని యూహించుకొంటిని. అట్టి ప్రదేశములు గాకుండఁగనే సాధ్యమగునంత వఱకుఁ జూచుచు సత్కరింపఁ బడుచుంటిని. పిఠాపుర సంస్థానాధీశులకు మదీయ కృతిని అంకితమొనర్చుట యందు వారిగుణగతములను కృతిసమర్పణములోనే విన్నవించుకొంటిని. శ్రీ వారి యొక్కయు వారి యనుచరుల యొక్కయు యోగ్యతలను బట్టి యీ కృతికన్యను వరింప వారే యోగ్యులని నిశ్చయించుకొంటిని. ఎవరినో మనంబున నిడుకొని వారి గౌరవము లభించలేదని మఱియొకని ధనమును బట్టి కృతికర్తలను చేయుట యోగ్యము కాదని దృఢాభిప్రాయము. అయ్యది నీచస్వభావముగఁ బరిగణింపఁ

బహునేమో యని గూడ నాకు భయము. ఇట్టి సాంఘిక నాటకంబునకు మహామహుని కృతిభర్తగఁ జేయుట నెంతయును సౌభాగ్యతమోపాసకమహాశయులకు వదిలితి. సౌభాగ్యులు తమరిని కృతిభర్తలుగఁ జేయుమని తెలిపిన నదేసని చివాలునఁ దలయొగ్గుదురా? మన కృతిని సహము ప్రకటించుకొనినఁ బిమ్మట సంగతులు వారి యనుగ్రహాధీనము గాన నింతటితో ముగింతు.

ఇఁక నాటకరచనమును గూర్చి నేనంత యెక్కువగా వ్రాయుదలఁచలేదు. ఎందుచేతనన నొక త్రాగుబోతుని చర్యను బ్రదర్శించవలెనని నిశ్చయించినని గ్రహించుట దుర్భరము. తలలోకనరి వ్యవహారము. అందుచే మన హృదయాంతర్గతాభిప్రాయము దేశానర్థదాయక మగు త్రాగుబోతును బహిష్కరించుమని ప్రబోధించుటయే గాన నిందలి దోసంబులన్నిఁటిని త్రోసివేసి ప్రధానోద్దేశమును మాత్రమే గుర్తించి ప్రోత్సాహమొసంగి వినమ్రుండనై పాఠకుల నర్థింతును.

మున్ముందంగీకారముఁ బడయుచున్న నా స్వల్పకృతిని ప్రకటించుకొనినందులకుఁ గృతికర్తలు నన్ను క్షమించుటయే గాక నన్నాదరింతురని గూడ విశ్వసించుచు శ్రీవారికిని వారి కుటుంబమునకును దీర్ఘాయురారోగ్యముల నొసంగి పరిపాలింప నాగరత్నేశ్వరుని భజించుచు నింతటితో నావిజ్ఞప్తిని ముగింతు

శనివారపుపేట,
10—6—24.

ఇట్లు విధేయుఁడు
కో. సత్యనారాయణరావు.

ఈ నాటకమునందు వచ్చు పాత్రలు.

సూత్రధారుఁడు.	నరసింహస్వాం.
మారిషుఁడు.	సుశర్మనుఁడు.
సురానందుఁడు.	రాముఁడు.
గిరిమూర్తి.	మాధవరావు.
బట్లరు.	కొండప్ప.
గణపతిరావు.	కాంపౌండరు.
గురవఁడు.	డాక్టరు.
వెంకఁడు.	బంట్రోతు.
కోటప్ప.	శాస్త్రి

స్త్రీలు.

ఇందువదన.	భరతమాత.
జానకమ్మ.	

సమర్థులగు నటకులు దీనిని ప్రదర్శింప యత్నించవచ్చును.

శ్రీ

రామరాజోద్వాహము

చరిత్రాత్మక నాటకము. వీరరస ప్రధానము. రామరాజు యొక్క యప్రతిమాన శౌర్యమును, మూరు రాయరగండఁడని విఖ్యాతిఁ జెందిన శ్రీకృష్ణ దేవరాయలవారి పుత్రికయగు తిరుమలాంబను వివాహమాడుటకు పొందిన కష్టములు, చేసిన చిత్రములు, తాల్చిన రూపములు, వేసిన యెత్తులు, చూపిన పరాక్రమములు, చక్కఁగా వర్ణింపఁ బడినవి. వెల రు 0-12-0 లు మాత్రమే. శైలిఁ దిలకింపుఁడు.

గీ. కుప్పలుగఁ గుట్రదారులు ♦ కూలువఱకు
హంతకుల శీర్షములు తెగు ♦ నంతవఱకు
నాంధ్రరాజ్య రమాధిశుఁ ♦ డైనకృష్ణ
దేవరాయుండు నన్నుఁ గీ ♦ ర్తించు వఱకు
మదినిగలయట్టి కోర్కెలిం ♦ పొగవు వఱకు
ధర్మమును శాంతిప్రజలలో ♦ దనరి మఱల
విజయనగరంబు ప్రతిభతో ♦ వెలయువఱకు
మనమునకు శాంతి, సుఖమను ♦ మాటకల్ల.

వలయువారు:—

హనుమంత విలాస్,
శనివారపుపేట.

శ్రీరామచంద్ర.

సురానంద.

నాంది.

ఉ. మందగతిన్ జరించెడు కు ♦ మార్గచరిత్రుల సంతరాత్మయం
మందలపోయుచున్ గరుణ ♦ తోడుత జాలి వహించి సత్పథం
బందునఁ జేర్చఁగాఁదగు ద ♦ యారసచిత్తులఁ బ్రోచు నా సురా
నందుఁ డతిప్రమోదిత స ♦ నారత మేలుత నీ సదస్యులన్. 1

(నాంద్యంతమున సూత్రధారుఁడు ప్రవేశించి) మారిషా! ఒక్క సారి నిటు రాఁగలవా?

మారి—ఆర్యా—అత్యంతావసరంబుగ నన్నురావించిన గతంబేమి?

సూత్ర—ఓయీ! అవసరముగాదా? చూడుము.

సీ. ఆర్యమతసాంప్రదాయంబు ♦ లంతరించెఁ
బ్రీతిమెయి వాటిఁ బునరుద్ధ ♦ రించి దేశ
మాతగౌరవమును నిల్పి ♦ మాకుఁ దగు స
హాయమొనరించుఁడీ యను ♦ చనవరతము
వేఁడుచున్నారు మనలను ♦ విబుధవరులు. 2

మారి—దేవా! నాటకములన్న నతిహీనముగఁ జూచు విబుధవరు లేమి? మన సహాయము నపేక్షించు టేమి?

సూత్ర—అవన్నియుఁ బూర్వాచార పరాయణుల సంగతులు. ప్రదర్శనాదర్శములను బాగుగా గుర్తెఱిఁగిన యీ దేశోద్ధారకులకుఁ బ్రదర్శనములయందు హేయభావము లేదు సుమా ! మారిషా—

మ. స్థిరసంకల్పముఁబూని పూర్వకవులే ♦ దృశ్యప్రబంధంబులన్
వరలన్ జేసి దేశమెల్లగతులన్ ♦ బాగౌచు వర్ధిల్లఁగా
సరిఁజేయందగు మార్గమిద్దియను వి ♦ శ్వాసంబుతో నట్టిచోఁ
బరసాశ్చర్యమె వేఁడినారసఁగ ? హా ♦ హా ! యెంతయజ్ఞానివో.

మారి—సరే ! అందులకు మనము చేయఁదగిన దేమి ?

సూత్ర—మని యీ ప్రశ్నింతువు ?

గీ. సంఘమందునఁ గల దురా ♦ చారముల వి
సర్జనమొనర్పఁదగిన ప్రో ♦ త్సాహమొసఁగు
నాటక మొకండునాఁడీ యీ ♦ నాఁడు ప్రేక్ష
కులకు మనమెట్లు మోదంబుఁ ♦ గూర్పవలయు. 4

మారి—భావగాదు ! మన యాంధ్రభాషయందట్టి సాంఘిక నాటకములు చాల తక్కువ గదా ?

సూత్ర—అవును. కారణమేమియో యెఱుంగుదువా ?

గీ. కవులను దరిద్రదేవత ♦ గట్టి పట్టుఁ
బట్టి క్షణమేని విడియుండ ♦ దట్టి కార
ణంబున రచించుటందుమా ♦ నంబుఁదాల్చి
యున్నవారందుచేనవ్వి ♦ సున్నయయ్యె.

ఈ కారణంబుచేఁ గుటుంబ భరణార్థమై యేదో యొకగాథ నల్లుకొని.

శా. చెప్పన్ శక్యముగాకఁ గన్పడెను బుక్ ♦ కెల్లప్పు హస్తంబునన్
దొప్పన్ జెప్పి పదోపదేనొగాసి యే ♦ రోవచ్చోఁ బొమ్మంచునన్

గొప్పక వమ్మొనరించుకొంచుఁ గవులీ ♦ న్యూనంబులో నుంటచేఁ
దిప్పల్ వచ్చెను గాలమీగతిని వే ♦ ధింపంగనయ్యెన్ జుమీ.

మారిషా—వారిని జూచినప్పుడెల్ల నా హృదయము కటకటఁ బడక మానదుసుమా.

మ. ధనవంతుల్ గరుణార్ద్రచిత్తులయియు ♦ ద్వ్యగ్రంథ పోష్యంబునం
దునఁ జిత్తంబులనిల్పరేని క్షణమం ♦ దున్ దేశభాషాభి వృ
ద్ధిని జేయన్ దల పూనరే కవులు ? వే ♦ దీయట్టి భాగ్యం బటం ?
చునునా నెమ్మనమందుఁ దుఃఖము జనిం ♦ చున్ నిత్యమున్ మారిషా

మారి—బావగారూ! మీరట్టులఁ దలపోయుదురేల? కాలమొక్క రీతి గడవదెపుడను నార్యోక్తిని వినమా? ఏనాటికైన నమ్మహానీయులకు జాలిగలుగకపోదు. కాన శాంతమును శరణ్యముఁ జేసికొని యట్టి సత్కాలమునకై నిరీక్షించెదము. ఈశ్వరుఁడంతటి నిర్దయుఁడా? భాషామతల్లిని గాపాడఁడా? దానికేమి గాని మన మిప్పుడే నాటకమును బ్రదర్శించి వీరల కానంద మొసంగుదము.

సూత్ర—లేదా! "సురానంగ"

మారి—సురానంగయా! దానిపేరే నే నెన్నఁడు వినియుండలేదే!

సూత్ర—వినలేదా?

మ. తులసీదాసు గబీర్ చరిత్రముల న ♦ త్యుత్సాహతన్ వ్రాసి మె
ప్పులఁగైకొన్న యతండు, రాముకథ సం ♦ పూర్ణంబుగా వ్రాసిమ
త్కాలమున్ బావనఁ జేసితన్న ముగముల్ ♦ గొన్నట్టి భక్తుండువీ
నులకున్ విందొనరింపవ్రాసి మనముం ♦ గున్ బెట్టెఁగా మిత్రమా

మారి—ఆతఁడు పాదుకా పట్టాభిషేకమును గూడ వ్రాసియుండెనా?

సూత్ర—అవును ఏతత్కవికృత నాటకములలో నిదియొకటి.

మారి—ఆర్యా! నామందమతిచే నాకవి నామమునే మరచితినిసుమా?

సూత్ర—అది మఱచుట కాదు. నాటక ప్రారంభమునకుఁ బూర్వము గవిని స్మరింపకుండుటాచారవిరుద్ధంబని వేసినయెత్తు. ఎట్లయిన నేమి ? స్ఫురణకుఁ దెత్తును చూడు !

మ. ఘనతన్ గన్న కొడాలివంశజుఁడు; వేం ♦ కయ్యాఖ్యపుత్రుండు దా
ననుజుండౌ శివరామకృష్ణునకు నా ♦ హ్లాదక పారీణుఁడై
చిననాఁడే కవితంబునేర్చిన యశ ♦ శ్శ్రీ సత్యనారాయణాం
డను నామంబున వెల్గు నాతఁడు హితుండా! జ్ఞప్తికిన్ వచ్చెనే.

మారి—బావగారూ! వారి నాటకంబులఁగూర్చి పలువురు పలువిధంగుల అభిప్రాయపడుచుండిరిగదా! అట్టి స్థితిలో వీరి నాటకములఁ జూచి యాదరింతురా ?

సూత్ర—అదే వెఱ్ఱి. కవిమనోభిప్రాయముల గుర్తెఱుంగ నేరని యవజ్ఞులు కొందఱట్టి యవకతవక విమర్శనంబు గావింతురు. అట్టి వారి మాటల లెక్కపెట్టనేల? కవి యభిప్రాయమిది.

గీ. పండితాలికి శ్లాఘ్యప్ర ♦ బంధము లన
వసరమగు పామరుల క ♦ వశ్యమగును
అందుచేవారి కనువగు ♦ నట్టిరీతి
వ్రాయవలెనను గలఁపుచే వ్రాయునటులె. 4

మారి—సరే అట్లయిన మన మింక నాలస్య మొనర్పనేల ? నాటక ప్రారంభమునకై గడంగెదమా ?

సూత్ర—అవును. మఱచితి. పాత్రల నాయత్తపఱచి నాటకమాడించు భారంబు నాయందుఁ గలదని యెఱింగియుండియు గాలహరణ మొనర్చుచుంటిని. పోవుదముపద.

(నిష్క్రమింతురు.)

(ఇది ప్రస్తావన.)

శ్రీ

సురానంద.

ప్రథమాంకము.

(సురానందుని గృహములో సురానందుఁడు ప్రవేశము).

సురా—(స్వగతము) అమ్మయ్యా ! తలపీడవదలినది.

చ. బ్రతికిననాళ్లునాళ్ళు ననుఁ • బట్టిపలార్చి యనేకరీతులన్
జితుకఁగఁగొట్టితిట్టి యటు • చేసిన దుష్టుఁడుచచ్చె వహ్వరే !
బ్రతికితి నాకిఁకెట్టికొదు • వల్గలుగున్ ? సుఖభోగినౌచు నీ
క్షితి మనినంతకాల మెటు • చేసిన నడ్డెడువారలుందురే ?.

ఈ ముసలిముండకొడుకు బ్రతికినంతవఱకు రాగిడబ్బైనను జేతికిఁ జిక్కక నేనుపడిన శ్రమ యాభగవంతునికే తెలియువలయును. ఆవిధమగు కాసినముఁగల్గి యహర్నిశలును యినుపపెట్టెకు సేవఁజేసినవాఁడు చివఱకుఁ జచ్చునాఁ డొక్కపైసయైని వెంటఁగొనిపోలేకపోయెనేమో ? పోనీ ! ఏదో భగవంతుఁడిచ్చినందులకుఁ తానేనిఁ గనుపునిండఁ గూడుఁదిన్న పాపమునఁ బోయెనా ?

గీ. పాతరలతోడి ధాన్యమా • వరుసనుండ
ముక్కుపురుగులపాకలే • భుక్తికయ్యెఁ
పెట్టెలన్నింట జలతారు • బట్టలుండఁ
బాతకొల్లాయియే కట్టు • బట్టయయ్యె.

అబ్బా ! ఎంతకాలమునకు నేను ఋణవిముక్తుఁడనయి స్వేచ్ఛగా మెలంగు దినంబులు వచ్చినవి ? ఇఁకఁ గావలసినంత స్వాతంత్ర్యము !

సీ. రెఫ్రిష్ మెంటువా ♦ రికి నీయవలసిన
బిల్లుమొత్తముఁ జెల్లుఁ ♦ జెట్టవచ్చు
గిరిమార్తిగాడి వ ♦ గ్గెఱ వాడుకొన్నట్టి
బాకినంతయును దీ ♦ ర్పంగవచ్చు
పేకాటలో మొన్నఁ ♦ దాకట్టుఁ బెట్టిన
గొలుసును విడిపించు ♦ కొనఁగవచ్చు
సింహాచలమువద్ద ♦ సిగరెట్లువాడిన
వెధవబాకీ పార ♦ వేయవచ్చుఁ

గీ. జాలకాలమునుండి నా ♦ స్వాంతమందు
నున్న నాయుందువరనతో ♦ నుండవచ్చు
భోగములతోడ నిఁకఁ దుల ♦ దూగవచ్చు
హాయిరే! యెంతస్వాతంత్ర్య ♦ మబ్బెనాకు.

గిరి—(ప్రవేశించి స్వ) ఏ పథమునస్వైన నేమి. నా ప్రభావమంతయు వినియోగపఱచి స్వయముగ ముందుధనమును వెచ్చించి సురానందునకుఁ ద్రాగుడు నేర్పితిని. పేకాట నలవాటుఁ జేసితిని. సిగరెట్లుగాల్చు నటుల నొనర్చితిని. వేశ్యలిండ్లకు మార్గంబుఁ జూపితిని. చోరగ్రహాణంబున నధికునిఁ జేసితిని. దెబ్బలాటల యందుఁ బ్రవీణుని గావించితిని. కాని దండ్రి జీవించి యుండుటచేతఁ జేతి కేమియు దొరకకుండుటచే నాని పేరు ప్రైటకు రాలేదు. ఆ కొఱఁతకూడ తీరిపోయినది. ఇఁక వీని నాచేతిలోఁ గీలుబొమ్మఁ జేసి యాడింపవచ్చును. వీని కొఱకెంతయో స్వాంతద్రవ్యమును వెచ్చించితిని. ఇంతకుఁ బదింతలు లాగవచ్చును. ఎందులకో వర్తమాన మంపినాఁడు. తనకుఁ గల్గిన స్వాతంత్ర్యమును గూర్చి నాతో ముచ్చటించుటకే మైయుండవచ్చును. (ప్రకాశముగా) మిత్రమా! ఎందులకో అత్యంతావసరముగావర్తమానమంపితివి?

సురా—ఏమగో వచ్చితివా! మిత్రమా! కూర్చుండుము.

గిరి—కూర్చుండుట కేమి కాని నీ వదృష్టవంతుఁడవోయి.

సురా—నీదయవల్ల:-నాతండ్రి.

గీ. రాత్రియుఁ బవలును గష్ట ♦ శ్రోత్రులవలెఁ
బెఱచుకొని బువ్వ పెట్టె న ♦ వ్వారు హరింతు
రోయనుచుఁ గావలినిగాయు ♦ చుండువాఁడె?
యింత కాసినమేమయ్యె ♦ నంతమునకు.

గిరి—నీ తండ్రి యెంత కాసినుఁడై యున్నను నీ కొఱకే గదా? ఆతఁ
డావిధమున దాఁచిక మనవలెనే సుందరపురుషుఁడై పురాలరంగడి
వరకుఁ దిరిగిన మన కిప్పటి కేనియు సుఖమేది?

సురా—మా నాయన కర్మలో నుండుటచే నిన్నుఁ జూచుటకే యవ
కాశము లేకపోయినది. అక్కా! దినమొక్క యుగముగా గడిపి
తినన్నమూ.

గిరి - మఱి మనకు మేలున్నదు!

సురా—ఇఁక నిత్యమును మేజులే గదా. పేరయ్యశాస్త్రిగారి కీయ
వలసినది, నీకీయవలసినది ఆశాకీ యీబాకీ యన్నియు నేను వదలి
పోవుచున్నవి గదా?

గిరి—నేనును నదే చెప్పఁ దలఁచుకొంటిని. వెధవ బాకీలన్న శబ్దమింక
మన చెవులఁ బడరాదురా! కిల్లీలకొట్టువాండ్లకు సోడాపాపుల
వాండ్లకు యీ వగ్గై రాలంకరికిఁ గూడ చులకన. పెద్దపిన్న తార
తమ్యముండదు. ఇదంతయు సరిగాని సురానందా!

గీ. కాలుపైఁగాలువైచి సు ♦ ఖములఁ బడయఁ
దగిన యీ స్థితి సంగె నీ ♦ తండ్రి యింక
మేముకనుపింతుమే నీకు ♦ మిత్ర! వాన
మఱువఁబోకుము మమ్ము నీ ♦ మానసమున.

సురా—ఎంతమాటంటివి ! అట్టి గర్వమే నాకున్న యెడల నీకొఱకు వర్తమాన మేటికిఁ బంపుదును.

గిరి—ఇప్పటి మాటగాదురా ముందుమాట. ఈమేజుతో మన స్నేహమునకు మద్దుపెట్టెదవేమో యని యంటిని.

సురా—అంత లెన్నటికిని జరుగనేరదు.

గిరి—ఇందువదన రజస్వలయై రెండేండ్లనుండి నీకొఱకు నిరీక్షించి యున్నది నీవేమో యుద్ధరింతువని.

సురా—అవునవును. ఆముసలిముండ నా కెప్పుడును కనఁబడుచునే యుంటుంది. కనుఁబడి నప్పుడెల్ల

గీ. ఏమొ మీచలువ యున్న నా ♦ కేమికొదువ
కలుగదంచు దైవంబును ♦ గొలుచుచుంటి
నెప్పుడో ? ఎప్పుడైన నరే ♦ సుఁడీత్వ
దీయచరణాశ్రితింబె యు ♦ ద్ధరించుచుండు.

అని నవ్వుచుఁ బలుకుచుఁ బోవుచుండును. ఇంతియుగాక నా యిందువదన నిజముగ నిందువదనేనోయి !

గీ. బ్రహ్మ ననుఁగూర్చి కష్టించి ♦ స్వయముగాను
బోతఁబోసిన బంగారు ♦ బొమ్మగాదె
అట్టిబొమ్మను వదలుకొ ♦ న్నట్టులైన
బ్రతుక నేటికి మిత్రమా ♦ వసుధపైన.

గిరి—నీమాట సత్యము. కాని యింతవఱకు సురానందా ! వాండ్లకు సరియగు తిండిగాని సరియగు బట్టగాని లేదుగదా! దానిపెద్ద వాండ్లందఱు నమాయకులు. పూర్వకాలపువాండ్లు. నీమీదగంపంత నాశతోయున్నవారేమి చేతువో.

సురా—దాని విషయమై నాకంతగాఁ జెప్పనక్కఱలేదు. దానిని గూర్చి నేను వేసుకొనిన ప్లానిది.

శా. మూడంతస్తులమేడ యందున గులో ♦ బుల్‌ఫేస్లు పిక్చర్లు నూ
గాడర్ మోదముగొల్పునయ్యేలలు యో ♦ గ్యంబై హితశ్రేణిపై
కాడర్ నీక్రెంబురూమ్సు మిత్రమ! సరే ♦ నా ? పైగజల్సాలకై
కూడా కావలెనన్న వాటి నీకుఁ జే ♦ కూర్తుర్ గనన్ రాదొకో.

అక్కడకుఁ గొంప దరిద్రమువదలును. భుక్తికందునా ? నూరు యెకరములు సుక్షేత్రమైన భూమియున్నదిగదా. పదిపుట్లవసతి దానికి. ఇఁక సురానందునిఁ జేఁబట్టినపుడా యిందువదనకు గుడ్డలోటేముండును. నగలులోటేముండును.

గిరి—అక్కడకా గొడవ వదలినదిగదా. ఇఁక మనగొడవ.

సురా—మన గొడవకేమున్నది గడియ గడియ కొకరిని దేబిరించ నక్కఱలేదు. ఆదరిద్రము వదలిపోయినది.

గిరి—నీవా యిందువదనను జేఁబట్టి యంతటి భోగంబు లనుభవించు చున్నపుడు—

సురా—ఎందుకురా అనవుసరముగా నన్నని యెదవు? నే నంతటి దుర్మార్గుఁడ నగుదుననియేనా నీ యభిప్రాయము.

గిరి—నీకు నామీఁద ప్రేమవుండవచ్చును. నిన్నాముండ వదలవలదా?

సురా—వదలకేమిచేయునులే. దాని గుణములు చాలమంచివిరా ?

గిరి—బాగోగులమాట యిపుడుగాదు ముందుముందు. ఇప్పటి నవీనాచారము ననుసరించి మేడమీఁద నీపేగుతో చలువరాతి పలకవేయింతువా ?

సురా—లేకున్న దానినట్టి మంచిస్థితికిఁ దెచ్చినట్లు మనపేరేముండును!

గిరి—మనము శాశ్వతమటరా ? ఎంతసొమ్ము బెట్టినను మనవ్వారు మనపేరు మనమర్యాద వాండ్లకు లెక్కయా ! తేవు రవంత డబ్బు తక్కువకాఁగానే నడవవోయి యంటారు '

సురా—ఇంతేనా ' నీ తెలివితేటలు. నీవు చెప్పినట్లుగానే నవీనాచారములలోనే శాశ్వతకాలము వుంచుకొనువారు పత్రములు వ్రాయిం

చుకొనుచున్నారు. మనకుఁ గావలసిన పరతులన్నిటితో లంజను బిగించననుకొంటివా ? అయినను యివి యన్నియు నెందులకు ? దానిగుణము నే నెఱుంగుదును. చదువుకొన్నది. సమస్తముఁ దెలిసినది. నా తోడిదియే లోకంబను విశ్వాసముంచఁగలది. ఒకవేళ నంతదూరము వచ్చుననుకొందము. ఇంత మాత్రమునకే చెడుదుమా ? భగవంతుఁడిచ్చిన దింత గలుగుగదా ! మా కేమియు భయములేదు.

గిరి—ఎందుకో పిలిపించితివి. ఏదియో గొడవలోఁ బడితిమి.

సురా—ఏదియో గొడవనకు. మన నాటకమంతయు దానిపై నాధార పడియున్నది.

గిరి—ఉండవచ్చునులే. వాండ్లగొడవ లేనిదే మన వ్యవహారమునకుఁ గావలసిన తినుబండారములు మున్నగునవెవ్వరు సరఫరా చేయుదురు చూడు.

గీ. బ్రహ్మగాళ్ళముగద మన ♦ వల్ల నెట్టి
కార్యములు నెరవేరును ♦ గాన నట్టి
పనుల గోప్యంబుగానుంచి ♦ పరువునిల్ప
నుండ వలెఁగాక వారల ♦ యండ మనకు.

సురా—అందులకే గాదటోయి యీ యేడ్పంతయు. కాని వెంటనే మేడపని బ్రారంభించుటకు నేనొక్కందులకు యోచించుచున్నాను. తండ్రిగతించి.

గీ. మాసమైనను కాలేదు ♦ మాననమున
నదురులేకుండ వేశ్యాంగ ♦ నకయి పెద్ద
మేడఁ గట్టించి కులుకుచు ♦ న్నాఁడు వీఁడు
తుచ్ఛుఁడని యీసడింపరే ♦ తోడివారు.

గిరి — పోనిమ్ము. కొన్నిదినములు గడచినపిమ్మటనే చూతము. అంత

వఱకుఁ బెరయ్యశాస్త్రిగారి రెట్టింపు మొంటురూములోనే తిప్పలు పడుకము.

సుర—ఇంతకు నిన్ను రప్పించినపని సుముహూర్తముగా నేటిసాయంకాలము. జలసాచేసుకొనుటనుగూర్చి నీతో సంప్రదించవలయునని.

గిరి— సంప్రదింపు కుండ గావలయునా దీనికి. ఆఁ ఇఁకకంట్రీసరకునోల కొంతపఱుకాగినదన్న మాటయే.

సురా—వెధవ కంట్రీసరకు పేరెత్తకురా! అబ్రాంది సంగతియే వేఱు

ఉ. నేర్పుగఁ జేయఁగాఁబడియు ♦ నిర్మలమై దనరారు చెంతయో
యొంప్పగఁజాలకాలము మ ♦ హాహ్లాదధియానముఁజేసివచ్చియో
దార్పునఁ బెక్కుఁగాంచి భర ♦ తాన్వయమందుయశంబుఁగాంచె ని
దర్పము గల్గునే మఱొక ♦ దానియెడఁగ బరికింపమిత్రమా!

మఱియు.

గీ. కార్కు విప్పనఁ జదుకంపు ♦ గలుగకుండు
నీరు గలుపరు దానిలో ♦ నెరుపోదు!
గంట సేవుంచినంగాని ♦ గాటునంగు!
క్షణములోలేని ఫార్సునో ♦ సంగు బ్రాంది.

అది గాకున్నను మనము బ్రాందిని వాడుటలో వెంటిలుమేఁ లక్షణములు గలవు.

గిరి—ఈ సంగతు లన్నియు నాకు నీవు చెప్పవలెనటోయి. శతమారివా సహస్రమారివా అన్నారు. ఎన్ని అయినవి.

సురా—ఏదీ! ఇప్పుడిప్పుడేగా.

గిరి—గురుదక్షిణమాట యెత్తనే యెత్త వేమిరా?

సురా—నీకు గురుదక్షిణగా నేనేమిచ్చిన నంతసింతువు?

గిరి—నాకేమి యక్కర లేదు గాని ఒక్కటి కోరనా?

సురా—కోరుకో.

గిరి —నీవు క్రొత్తగాఁ గట్టించు మేడ ప్రక్కగానున్న యింటిలో నుం డనిచ్చితివా?

సురా— ఇంతేగదా! ఇంతటి నుండి దాని కియవలసిన డబ్బే నెల కానెలనే నిచ్చుచుందును లే.

గిరి—ఆ గొలుసింకను విడిపించుకొనరాదా? నాకియవలసిన మొత్త ముగూడ తీసివారవేస్తే యోగ్యో కాలము గడుపుకుంటూ వుందును.

సురా—అన్నియు వసలించుచునే యుంటినిగా. ఈ మూడువందల రూపాయలు నీవు తీసుకొనివెళ్ళి యెవరిని వారికి సరసము.

గిరి—స్నేహితుఁడనుగదా! ఆ వెధవగొలుసు నీకెందులకు. క్రొత్త గొలుసొకటి చేయించుకొనరాదా? ఈ మాత్రముగ నీస్నేహి తుని నీప్రక్క నుండనిమ్ము.

సురా—ఉంచుకోరా! నీవడుగవలయునా! మరి నీవు తొందరగా బోయి యీ జలసామాట మన పాత స్నేహితులకుఁజెప్పి నాలుగు గంటలు టంగుమని వినఁబడఁగనే రెప్రెష్ మెంటు రూము కడకు రమ్మని చెప్పుము.

గిరి—మంచిది. అట్లయిన నేను పోయివచ్చెదను. నీవుకూడ ప్రయ త్నములో నుండుము.

(నిష్క్రమింతురు.)

సురానంద

ద్వితీయాంకము.

(రెఫ్రెష్మెంటురూము).

(ప్రవేశము సురానందుఁడు, గిరిమూర్తి, నరసింహము, గణపతిరావు, సుదర్శనుఁడు, బట్లరు- కుర్చీలమీఁద నాసీనులయి)

సురా—వెల్ బట్లర్ క్లబ్ విస్కీ టూ బాటిల్సులాక్కురా.

బట్ల—సర్ ! ఫుల్ బాటిల్సు యివ్వరాదు. అనిమాకుహుకూము. అంతా పెగ్సలెక్క.

సురా—హూల్సు మాటెందుకు. లాక్కురావోయంటే. మఱిచిపో లేదులే.

బట్ల—ఆల్ రైట్. సోడా తెమ్మన్నారా లైంజూసా ?

సురా—లైంజూసే. (అని మనుష్యులను లెక్కించుచు) వన్. టు. త్రి. ఫోర్. ఫైవ్. యస్. సెవ్ బాటిల్సు.

బట్ల—యస్. (అని వెళ్ళును).

సుద—మేము నాన్ బ్రాహ్మిన్స్ పార్టీయి. దేవుఁడా. మాకుశాస్త్ర.

సురా—నీపెద్దు నేనెఱుఁగుదునులే. యు వాన్ట్ కర్రీ గిర్రీ.

సుద—ఆఁ. ఆఁ. అదే. నీకు దెలియదూ. నాయనా యీరోజుల్లోనె మిటి బ్రహ్మిగాళ్ళకు దెలియకపోవడ మేమిటి ?

సురా—మమ్మల్ని తిట్టకురా ! నీకె నొక్కుతాఁరు. వూఁరుకో. నెమ్మదిగా నొక్కటొక్కటే చెప్పవచ్చునని అనుకున్నానులే. నీకన్నా తక్కువతినే గాడిదెవరురా ?

గణ—ఆఁ. గిరిమూర్తిగారి దయవల్ల నేటికి మన సురానందుని మేజు దొరికింది.

నర—ఎవరిచలవైతేనేమి. ఇప్పుడెందుకు. నీపేరునకు సరిపడ్డంతా రి
గించు. ఎక్కడైనా జానెడు స్థ్లే కొట్టుకునేముందా వాళ్ళము.

సురా- ఇదంతా యెవరిచలువగాదు. పేరయ్యశాస్త్రిగారిచలువ. స్వ
స్వరుకంపెనివారి చలువ. ఫ్రెంచిదొరల చలువ. ఎంత చిత్రంగా
అలంకరించారో చూడరా! ఈ ప్లేట్లు, యీకప్పులు, యీస్పూన్సు,
అద్దాలబీరువాలు, ఇది స్వర్గంకన్నా మించియుంటుందిరా!

గిరి—రుచిచూపించడము నావంతైందిగాని దీనిని మెచ్చిపించడం నా
వంతవుతుందా?

సురా—మన పెద్దలంతా యీ బ్రాందితాగడంతప్పంటారే. ప్రస
న్నమైనప్పుడు వాళ్ళకిచ్చేదేమిటో. తెల్లదొరలంతా పాగ్రంగాగా
చేదేమిటో. బ్రాందికాదుగాంవల్నా.

(బట్లరు వచ్చి యిచ్చును).

సురా—తీయండి యి కాన్కలు వెల్ మిస్టర్ శాస్త్రి! కేక్ యుప్రి
పేర్ క్రీస్‌నా.

బట్ల—మేముల్లా విగ్రహాలమేగాని అందాక మాపెద్దల చలవకలగ
లేదుసార్. మా సుదేవునికి మామీద అంతకృప రాలేదు.
లేకపోతే యెక్కడనన్నా మతబోధన చేసుకొంటూ వుందును.

సురా—పోలంకొన్నావు!

బట్ల—మీదయ. మీవంటి గొప్పలంగరి కృపవుంటే నాకేమిలోటు?

సురా—నేనన్నది. కూరినార యేమైన సిద్ధపరచగలవా అని.

బట్ల—ఇప్పుడు యెక్కడొరకడం దుర్ఘటము. చాలా డియర్‌గా
వున్నాయండి.

సురా—వెధవ డబ్బును గురించి చూడకు. ఎంతైనాసరే నష్టయిచే
మాలి ప్రాపెంటు పొందాలి గాని.

బట్ల—యస్. ఆ రూపీసు యివ్వండి సర్. కనుక్కుంటాను. నాకు టైం కావలెను.

సురా—ఈలోగా మామొగాన యిన్నిరోజ్లులో గేదో పడవేసి వెళ్లు నములుతూ వుంటేగాని మజా లేదు.

బట్ల—బిస్కట్సు యిస్తాను ఫ్రూట్స్ తెచ్చి యిస్తాను సిగరెట్సు యిస్తాను. స్నాక్ వేపరిస్తాను. కులాసాగా వుండండి. ఎంతసేపు!

సురా—సరే. అయితే యీ రెండు రూపీసునోటు నీవద్ద వుంచి (అని యిచ్చును.) వెల్ బట్లర్ ప్రిపరేషన్సు మాత్రం చాలాజాగ్రత్తగా వుండవలెను సుమా. కావ్యాలు తీయండరా!

బట్ల—కావ్యాలు ఆర్డరు చేసి తెచ్చాను గదూ. నేను పోదును. (వెళ్లును)

సురా—కానియండోయ్. నే నెప్పుడు బడితే అప్పుడే తమలాకు ముందు గణపతికియ్యరా.

గిరి—ముందు తాంబూలాలకేగాదా యెందుకు గణపతీ కానీయరా.

(వరుసగా నొక్కొక్కరే కొంత కొంత తాగి సిగరెట్లు ముట్టించుచున్నారు.)

గణ—ఎన్నాళ్ళకు లభించినదిరా సురానందుని జలసా.

సురా—ఇదంతా ఒక ప్రయోజకత్వమేనా? నాబుద్ధి యెప్పుడు కూడా వెంట బదిమందిమిత్రుల నుంచుకొని చక్కగా పోకుగా జలసా చేసుకుంటూ పూలరంగళ్ళలాగ తిరుగుదామనే మీదనే వుంటుంది జన్మ యెత్తినందులకెప్పుడును పదిమందికి పెట్టినవాడు బుద్ధిమంతుడు. లోభిగా వుండి వుండి మా నాయన చచ్చిపోయే నాడేమికట్టుకొనిపోయాడు. సర్వకాల సర్వావస్థలయందు మనమంతా యిట్లాగే వుండాలెనని కోరికె.

సుద—బట్లరుగారు మనమాట మఱచిపోయినట్లున్నారే. బట్లరు కాస్తు గ్లాసు. పదోయి ప్లేట్లు.

బట్ల —రెడీనర్ (అని ప్రవేశించును.)

గణ—డబ్బుగలవాళ్ళెప్పుడూ యిట్లా వుండాలనని అనుకుంటారు. మా కేముంది నీలాంటివాండ్లు పదికాలాలుపాటు బాగుంటే మావంటి వాళ్ళకుం కడుపు చల్లంగా వుంటుంది.

నర—మంచిమాటాడినావురా. నా ఆయుర్దాయము కూడా పోసికొని బ్రదుకు.

గిరి—తెగదంచుతారు తాగ్గుకొందుకు లిచ్చేవారుంటాలి గాని

నర—నీవే పాపము. దంచ లేనివాడవు. నీయమ్మకడుపు చల్లంగాం బాచికపారించావు మనవాణ్ణిదించి.

సురా—ఒరే. ఒకరు దించేదేమిటిరా '

గణ—యేమిటోయ్ యేద్పు. నాకు నిద్రవస్తూన్నట్లుంది.

నర—తేలుగా వచ్చిందని యమపట్లు పడితే నిద్రరాదురా మఱి.

సురా—నీ దుంపతెగ. తాగడం నిద్రకోసమా ! కులాసా కబుర్లు చెప్పుకోవాలి. కాస్త యిటూ అటూ పచార్లు చేయాలి. మనము స్వాళ్ళో వున్నామనిపించాలి. మద్గూంక్ మనస్సెట్లు బయలు దేరం దంటే. ఆడవాళ్లూహడలెత్తి చావాలి...కానీయిండి ఫ్లేట్లుగుద్దండి.

(అందరు తినుచున్నారు.)

గణ—సురానందులవారి మేడకు కలపా గిలపా వచ్చినట్లుందే.

నర—రాజు తెలుచుకుంటే దెబ్బలకు కొదవా ?

సురా—అవునురా ! మీ రంతా నావెంట వుండి కనిపెట్టుతూ వుండండి. ఎన్నిమేడలు వేయిస్తానో !

నర—వేయిస్తావురా ! ఆగర్భశ్రీమంతుడంవు నీకేం దీనికేంగాని సరి పెట్టారేం పూజకానీయండి

సురా—ఊం (అందఱు మఱలం దాగుదురు.)

గిరి—ఈలంజ జాతికి విశ్వాసం ఉండ దంటారు.

సురా—మంచి ప్రస్తావమెత్తినావురా. కవులు మూర్ఖులు. ఏటావల వ్యాఖ్యలేవంటారు. అందఱి యందుఁగల దోసము మా యిందు వదనమీఁద ఆరోపిస్తే నాకు కడుపుమంట ఆగదు. దాని కాళ్లు కడిగి నీళ్ళు నెత్తిని చల్లుకుంటే మన కష్టమేమయినా దానంతటికి వాళ్ళమన్య యోగ్యత కలుగుతుందేమో.

సుక—అంతటి దానిని నీవు చేతఁబట్టిన తరువాత దాని కాలినీళ్ళ మాకు గతిగాక యింకేమవుతుంది. తావలచింది రంభ తాను మునిగింది గంగ.

సురా—వెధవ. సామ్యాలు వెక్కిరింపులు గూడను.

నర—మిత్రమా! సురానందా! ఈనాటితో చదువు కట్టిపెట్టినట్లేనా?

సుక—మహారాజు వాడికింకా చదువెందుకు వెధవ చదువు.

సురా—కాకపోతే నేఁటి నవుకరీ చేస్తనేగాని గడవదా.

(మఱల బట్లరు ప్లేట్లు యిచ్చును. తినుచుందురు.)

గణ—ఇదంతా నేమిటి? కళ్ళుతిరుగుతూవున్నాయి. నేను తిరుగుతూ వున్నాను మీరు తిరుగుతూ వున్నారు. రూముతిరుగుతూ వుంది.

సురా—అన్నీతిరుగుతూ వుంటే యింక తిరగనిదే ముందిరా?

సుక—నాకుగూడ అట్లాగే వుందిరా.

సురా—నాన్ బ్రామిన్సు మీరేమి చేస్తారు. గర్భపోటులు గొట్టిరా ప్లేట్లు యెగరవేసిరా జంధ్యాలు బొంగ్లో దోపిరా మేం గాని మీరా? గిరిమూర్తిగా! తియ్యరా పేక

బట్ల—దొరలు వస్తారు సర్ యక్స్క్యూజ్ చేయాలి పేకవీలులేదు.

సురా—పోనిలే పోతాము బిల్లు.

బట్ల—సర్, యిస్తాను.

సుక—ఇక్కడినుండి క్యాంపెక్కడికి?

సురా—పోదాం పదండి. ఏ దాసీల కొంపలకో ఏ భోగంవాళ్ల కొంపలకో!

గణ—డబ్బుగలవాడవు వెడతావు. మాగతేట్లా—

సురా—రండోయి వెధవల్లారా. తలానాలుగిచ్చుకుంటానులే. మీ నిష్టు మీరేడుద్దురుగాని.

గణ—మీరింక భవనములోకి వస్తారుగావల్ను.

సురా—ఇక్కడి కింత ఆలస్యమైంది. ఏమంటుందో అని గుండె దడదడ కొట్టుకుంటూ వుంది. కాస్సేపు కనబడకపోయినా హా ప హారా మీక హారా! ఏ ఆడది నన్ను పలుకరించినా యింక వాళ్ళగతి వుందే. మిత్రులారా! దాని ఆదరణము. (త్రేపి పొట్ట సర్దుకుంటూ) ఓర్వాలేదు. అప్పుడున్నానులే. నాప్పు మేజు దూజుంలో చూచిందా! ఆ ఆనందము. అబ్బా! యింటిలో కాలు పెట్టగానే "ప్రియా! రమ్ము." అని గట్టిగా కావలించుకుని లోపలికి దీసికొని పోయి వెచ్చటి నీళ్ళ స్నానము చేయించి మల్లు చొక్కా తొడిగించి ఫ్రెంచివిస్కీ గ్లాసులో పోసి యిస్తే దాని మొగం చూసుకుంటూ తాగేవాణ్ణి. గుమ్మగా వుండేది. ఇప్పుడు అరగంటకెక్కే కైపు అప్పుడు పావుగంటకే యెక్కేది.

సుక—ఎందులో వుందంటావు ఆతమాషా.

సురా—ఎందులోవుందా! దాని మొహంలోవుంది. చూపుల్లోవుంది. ముక్కులో వుంది. చిరునవ్వులో వుంది. ఆ హొయల్లో వుంది. ఆసోకులో వుంది. ఆకులుకులో వుంది. ఆనడకలో వుంది. నాయానందంలో వుంది.

సుక—ఈ దండకాని కంతెప్పుడు.

సురా—నిషాదిగిన తరువాత...ఈ వెధవప్రశ్నలన్నీ యెందుకు. తరువాత విను. యింటికిపోతాను అన్నాని కన్నానా! చచ్చానే.

ఇక్కడే భుజించండి అంటుంది. సరేనంటూనురా! కూరి కూరి కొచ్చేటంతగా పెడుతుంది. ఎట్లాగో తింటూనా శాస్త్ర ఆయాసం తీర్చుకోనీయదు గదా. తియ్య పేకంటుంది. తను వోడు వచ్చిందా పరియూంచ కానికి దిగుతుంది. మున వోడు కనపడ్డదో పెట్టు డబ్బక్కడ పెట్టు అంటుంది. శాస్త్ర డబ్బు లేసి. అనక యిస్తాలే అన్నానా! తీయ్, రిస్టువాచ్ అనేదీ లాగేదీ—

సుద—మళ్ళీ యిస్తుందా!

సురా—ఛీ! ఛీ! బోగంది చేతిలోలాక్కుంది మళ్ళీ తీసుకోడానికేమి గాడ్దెననుకున్నావురా!

(బట్లరు బిల్లు తెచ్చియిచ్చును).

సురా—ఎంతఅయింది రు 28-14-0 లా? రు 10-0-0లు పోను రు 18-14-0 సరే రు20-0-0 లు యివిగో మిగతది ప్రెజంటుతీసుకో.

బట్ల—సలాంలుచేస్తాను. దొరలువచ్చే వేళయింది. ఇక మీరు దయ చేయవలెను.

సురా—ఆ రండర పడకు. వెళ్ళక కూర్చుంటామా! వృందు. సుదర్శనం! పలుకులు చిలుకపలుకులు. కంఠముకోకిలకంఠము. దానిచూపులకు మన్మథుడు హడలెత్తి పరువెత్తాడు. దీని మొగంజూచేటప్పటికి చంద్రుడి మొగం వెలవెలబోయిందిగానాల్గు వెనక్కుబోయాడు. దానిసరసత. ఆఅదరణ. ఎందుకురా! యజ్ఞాలు యాగాలుచేసి రంభకోసం దేవులాడే వెధవలు తప్పు తప్పు. ఒరే. ఏమిరోయి. మాటలు తూలుతూవున్నాయే. పొరపాటు వచ్చునప్పుడు ఆ అని అదలించవద్దటరా! ఆపడరానిపాట్లు పడే పెద్దమనుష్యులంతా వున్నారే వాళ్ళసౌఖ్యం నాసౌఖ్యంక్రింద యెన్నోవంతు.

గిరి—ఇప్పుడు నామాటలు మీబుర్రలో ఎక్కేటట్టుగాలేవు.

సురా—ఎక్కకేమివుండరా! ఇప్పుడెక్కినంతవరకు చాలును. కుమ్మరసారె తిరిగినట్లుగా తిరుగుతూవుంది. ఆకాశము. భూమి. నీవు.

నేను. వాడు. వీడు. అరే' బట్లర్. టేబిల్సు, అలమార్లు, సీసాలు అన్ని తిరుగుతూవున్నాయిరా.

గణ.—మరి అలా అయితే గతేమిటి. నీకూతిరిగి నాకూతిరిగి అంద రికి తిరిగితే యిళ్ళకు(జేరే సూత్రాలెల్లాగంటా ?

సురా—ఒక సూత్రం. భుజాలమీద చేతులేసుకోవడం. బయిలుదేరి నడవడము.

గణ—ఎవళ్ళన్నా యెదురుబడతారాని'

గిరి.—పడితేనేమిరా ! వాళ్ళపొమ్మెట్టారాని ! మన సొమ్ముపెట్టి మనంతాగాం. తందనాలు ఆడుతాం. రోడ్లమీద దొర్లిపుచ్చకా యల్లాగ దొర్లుతాం వాళ్ళకేమీఅంటు:-

సురా—అంటగోరింటా మీసొమ్ము మీరేడవండి నాదారిని నేను పోతాను.

సుద—మహారాజువి గనుక-చక్కగా మేడగట్టించుకున్నావు గనుక-బంగారపు బొమ్మను సంపాదించావు గనుక-చక్కగా, కవిగా, సొకుగా, సౌకుమారంగా పూలరంగడిలాగ ఆ పందిరిమంచము మీద ఆ బొమ్మలు చూచుకుంటూ సరదాగా వుంటావు.

సురా—అవునురా ! అంతేగాదు. యింకావుంది సరదా. ఆ యిందు వదనచేత, ఆ సుందరవదనచేత, ఆ మందయానచేత, ఆ సుంగ రాంగిచేత, (త్రేపి) ఆ కడలమారింది. దీని తస్సాగొయ్య.

గణ—పొట్ట రాసుకో.

సురా—(సర్దుకొని) ఎక్కడున్నాను.

గణ—రైలుస్టేషనులో ప్లాటుఫారంమీద. ఆఁ, ఆఁ, కాదు. కాదు. రెఫ్రెష్మెంటు రూములో.

సురా—అదిగాదురా! మన సంభాషణెక్కడున్నదన్నానురా? గాడిదా! అని రాగందీయును.

గణ — సంగీతములోకి దిగింది.

సురా — దిగిందీ? వహ్వా! ఆనందంలో తన్మయత్వముఁ జెందినామన్న మాటే. పరమానందంలో పరిసిపోయినామన్న మాటే, బ్రహ్మానందంలో లీనమైనామన్నమాఁటే. ఇప్పుడు మనము భూమ్యాకాశముల మధ్య మెస్మిరిస్ట్లోకి బడి పోతూవున్నామన్నమాఁట.

గణ — కాదు. తాగుబోతులమై కళ్ళు మూసుకపోయి గబ్బిలముల మైత్రిమన్నమాట.

సురా — కాదురా! తాగుబోతు లేమిటి! పరబ్రహ్మ స్వరూపమును కనుక్కొనే సూత్రం గట్టిగా పట్టుకున్నామన్నమాట.

గణ — వారు గంజాయి దంచుతారురా?

సురా — మనము బ్రాందీ దంచుతాము. ఏదైతేనేమి తల దిమ్ముబట్టి ఆనందము కలగడానికి నిశ్చలత్వము కుదరడానికి. మనకుమాత్రము తత్త్వాలురావా? భజనచేయలేమా! అనండి. రమారమణ గోవింద హరి. (అందఱు నందురు).

బట్లర్ — అయ్యా! ఏమిటీ అల్లరి. పెద్దమనుష్యులనుకుంటే. చాలు. దయచేయండి—

సురా — ఏడిశినావులే పోరా టప్పాస్. కానీయండిరా! ఒక పాటాంతరముంది. చెప్పనా! పాడుతారా!

తత్త్వము.

సర్వమెఱిఁగి బ్రతకవలెనండి ♦ మానవులారా!

(అందఱు నందురు).

సురా—చ. నిర్మలంబగు బ్రాందియిదిగో ♦ నిశ్చలత్వముగూర్చుమిమ్మును
ధర్మయుతులుగఁ జేసి నిరతము ♦ దానకర్తలుగాగ జేయు॥

(అందఱు పల్లవిఁ బాడుదురు).

సురా—చ. స్థైర్యవంతులఁ జేయునుసుమండీ! భాగ్యులారా!

ధైర్యవంతులఁ జేసి తగుప్రోత్సాహమిచ్చి యనేక సాహస
కార్యములఁ జొరఁబెట్టి తానౌదార్యబుద్ధినిజాపుదీని॥ మ॥

సుద—(పాటకు అడుగు వేయుచుఁ దూలి టేబిలుమీఁదనున్న సీసాలు పగులఁగొట్టును.

బట్లర్—(కోపముతో సుదర్శనుని తెక్కపుచ్చుకొని యావల కీడ్చిపారవేయును.

గిరి—అగాఫల్! మనుష్యునిముట్టుకోమని యూలేదురా! సీసాలుపోతే పెబ్బుతీసుకో.

బట్లర్—మాటలు చిన్నఁగా రానీయండి. పెబ్బిస్తే సీసాలువస్తాయా? స్వెన్సరువారు పంపించాలిగదా!

సురా—ఏమిటోయి వచ్చినప్పటినుంచి వెళ్ళండి వెళ్ళండి అంటూ సోడిపిస్తున్నావు. కావాలం టెపబ్బుతీసుకో. డామేజెస్ భరిస్తాము. మేమేమి పగాల్నుమనుకున్నావా? తాగినవాండ్లల్లరిచేయరా! మేము మాపనిచేసుకోవడంతోనే నిన్నా బాటిల్సుతీయవద్దన్నారా? కాస్టెంతవుతుందో చెప్పు. తీసుకో! దారలల్లరిచేస్తే నోరు మూసుకుంటారా లేదా?

బట్ల—సర్. ఎందుకుమాకు వాదమువద్దు. డ్యామేజెస్ రెండి యిరవైరూపాయిలు.

సురా—ఇంతే గందా? భాగ్యము. తీసుకో (అని యిచ్చును.)

బట్లర్—(తీసుకుని) యిఁక దయచేయండి మాట తక్కదు.

సురా—పోక కూర్చుంటామా! మాకు పనులు లేవనుకున్నావా? రండర్రా! ఇగంతా పద్దగొడవగా వుంది.

గిరి—మొత్తం రు 50—0—0 ల అయిందిరా!

సురా—ఎంతో అయింది రండి. వారు కొప్పడుతారు నాకూ నిద్ర వస్తూవున్నది.

గిరి—మీకు మమ్మన్ని వదిలి దయచేయడమేనా!

సురా—మూండు రోజులనుండి పెగ్గొడవగా వుంది. యీాజల నాల నరదాలో అక్కడా యిక్కడా తిరుగుతూ వుంటే యింటి కాడ పెళ్ళాంగోల. అక్కడ అముండగోల

గిరి —అడగడం మఱచినాను. పెళ్ళాం వూరుకుంటూ వుందిరా ?

సురా—వెల్. బట్లర్. ముందు నీవీ రెండు రూపాయలు తీసుకొని శాస్త్రపు కూర్చో. పదిహేను మినిట్స్ వుయివిల్ బి ఆన్ (అని యిచ్చును.)

బట్ల—(పుచ్చుకొని ఊరకుండును.)

సురా—ఏమిరా గిరీ! నీ ప్రశ్న పెండ్లాం వూరుకుందా అంటావా ? చచ్చినాగమ్మనా— వెఱ్ఱిదమ్మనా. పిచ్చిపుల్లాయినా! మగ పురుషుండుగా నర మానవులలోంబుట్టి ఆమాత్ర మాండుదానిని లొంగదీయలేక పోతానను కున్నావా! పెత్తనం నెత్తిని వేసు కొని నీ యెడమచేయి తీయి నాపుర్రచేయి పెడుతానన్నట్లు వస్తా నుగాని చెప్పుకింద తేలువలె, మదించిన యేనుగుకు అంకుశము వలె పాడుస్తూ లోకులకు జూపించకుండా వుంచాలిగాని పెళ్ళాం మీాద జాలిదలిచామా నెత్తికెక్క మొత్తరంటావా? అబ్బా కొన్నిచోట్ల వున్నారు నాయనా! మగవాళ్ళను వెధవల్ని చేసి కూర్చోపెట్టారు గందా.

గణ—మరీ గోడ్పించకోయ్.

సురా—ఛీ! ఛీ! కటికవాడినను కొన్నావా! నాకెదురుమాట చెప్ప దుగా. అల్లా వున్నట్టయితే పక్కటెముకలు విరుగదన్న నను కొన్నావా ? నేను యింటికి వెళ్ళేటప్పటికి యెదురుగా వచ్చి డ్రెస్సంతా అందిపుచ్చుకొని వేనీళ్లతోడి వెండిపళ్ళెంలో అన్నం గిన్నం పెట్టి రెడీగా వుంచవలసిందన్న మాటే.

గిరి—మఱీ మేమంతా పోవలయునన్నమాటే !

సురా—(గిరితో రహస్యముగా) ఈ మూటను దోలిపారేసి మనం పోదామ్. నరసింహం! నువ్వు సుదర్శనం గణపతి ముగ్గురు నడుస్తూవుండండరా! గిరితో కభురు చెప్పి పంపిస్తాను.

(ముగ్గురు వెళ్ళుదురు.)

గిరి—పీడ వదిలిందిరా! మనము పోదామా యిక.

సురా—పోదాంగాని నేనేదో దానితో కూడా పడివున్నాను. నీవు వారికే పడివుండడం నాకు మర్యాదగావుండదయ్యె. ఏలాగురా భగవంతుడా! అని ఆలోచిస్తూ వున్నాను.

గిరి—నాకేంగాని మనం యిక పోవడ మెప్పుడు?

సురా—నేను వస్తునస్తాను. లేకపోతే లేదు. ఒక్క పనిమాత్రం చేసిపెట్టు.

గిరి—ఏందో చెప్పు.

సురా—నేను నాగపూరికి వెళ్ళానని నీవు రాత్రిదాకా రాననన్నానని మా యింటివద్ద చెప్పు,

గిరి—అందాకా అక్కడేనా మకాం.

సురా—అక్కడే. ఎందుకంటావా? మూడు రోజులనుండి నాగా.

గిరి—నేను కూడా అందాకా అప్రక్కనున్న లేమ్చావు దాని కొంపలో పడివుంటా! సర్దిచెప్పి త్వరగా రారాదూ?

సురా—వాడు చూచాడంటే విరగదన్నుతాడు,

గిరి—ఏడ్వాదుగాని నాలుగు రూపాయలు యిట్లా పారెయ్. నా యేడ్పు నే నేడుస్తాను.

సురా—సరే. యిందా. తీసుకో. గొడవ. ముందు యిక్కడ నుంచి మనము వదిల్తే పిల్లగారి గోల వదుల్తుంది.

(నిష్క్రమింతురు.)

శ్రీ

సురానంద.

తృతీయాంకము.

ఇందువదన గృహము.

(ప్రవేశము:- ఇందువదన)

ఇం—(స్వగతము) మా అమ్మ సన్నింతవరకు నిలిపి యుంచినందు లకుఁ గోరికలు సిద్ధించినవి. పెద్దవాండ్ల మాట తీసివేయరాదు. "ఏపుట్టలో నేమిపామున్నదో అమ్మాయీ' యింటికి కలప నడిగితివా యింతయిల్లు వేయించుకుందా మన్నది." అడిగిన వేళా విశేషమున మూఁడంతస్తులమేడ పడ్డది. పైగా పెద్దలు చేసి యుంచిన ఋణము వేయిరూపాయిలు తీఱిపోయింది. ఇన్ని వస్తువులు, ఇన్నికోర్కెలు అమరినవి. కాని పంతులుగారు బ్రాందిసీసా తెగఁ వేయుడం మొదలు పెట్టిననాటనుండీ రొక్కపుస్థితి వదలడమే గాకుండా భూమికూడా తరిగిపోతూ వున్నది. దీపముండఁగానే వెదకుకొనుమని యింత భూమికూడా పంతులువారి పేరుమీఁద సంపాదించితినా కులస్త్రుల నందరిని బలాదూరు తీయవచ్చును. ఏమేమో శ్రీరంగనీతులు చెప్పెదరుగాని మా మాయలలోఁ బడని వారు లేరని మా పెద్దలు చెప్పె సంగతులన్నియు వాస్తవములే.

సీ. పురుషులమని గర్వ ♦ మున విఱ్ఱవీగెదు
వారి గర్వమడంచు ♦ వారకాంత
ముడిఁగట్టినాము లోఁ ♦ బడుదురే మేమును
వారి లొంగఁగఁదీయు ♦ వారకాంత

కోటీశ్వరుల నేనిఁ ♦ బూట కూటికి లేని
వారిఁగా నొనరించు ♦ వారకాంత
లోభి నేని క్షణంబు ♦ లోఁ గరగించుచు
వారిపి త్తముఁ జూచు ♦ వారకాంత
గీ. వారకాంతలఁ జూచుటే ♦ పాపమనడు
వారి వాల్చూపున కెగట్టు ♦ వారకాంత!
అట్టి వారకాంతల మాయ ♦ లందుఁ దవిలి!
జోగులై పోని వార లె ♦ వ్వోటఁ గలరు?

మూడు దినంబుల నుండియుఁ బంతులుగారి పత్తా లేకుండ యున్నది. ఎచట తాండవమాడుచున్నారో? ఎవరు నాలుగు తాపులు తగిలించిరో?

ఆ-వె. తాగిచక్కా రాకఁ ♦ దండనా లాడుచు
వారివీరితోడ ♦ వాదులాడి
చివఱకింత శాస్తి ♦ చేయించుకొనుదాక
నింటిమొగముఁ జూడ ♦ రిట్టివారు,

నేనును మాయమ్మయుఁగూడ యిల్లా యెందుకు చెప్పు అయి పోతే పట్టినా లేవరును లేరు. ఈ విధముగా తిరిగితే రాజాధిరాజు లంటివాళ్లు క్షౌరమైపోయినారు మన మెంతని యెన్నివిధాలఁ జెప్పినా ప్రయోజనముకనబడ లేదు పోనిమ్ము. నాకేమి? ఏమోమంచి దారిలో వుంటే నాలుగు రోజులుంచు దానిని చూచితినిగాని మొగమోటము పెట్టుకొన్న ప్రయోజనము లేదు. ఈయన క్షౌరమైన నాకేమి?

(తెరలో తలుపు చప్పుడు)

వచ్చుచున్నట్టు లున్నయది. ఈనాఁడు పంతులు వారినిబుట్టలో పెట్టేపద్ధతి చూడాలి.

సురా—(ప్రవేశించి) వెల్ ఇందువదనా' ముస్తాబు బాగుగా కుదిరినది కాదేమి! ఎగాదిగా చూచుకొంటూ వున్నావు.

ఇందు—(విస్మయమున) మామస్తారెంత? మేమెంత? కానీయండి పంతులు వారికిల్లు యిప్పటికైనఁ గనపడ్డదే.

సురా—స్నేహితుల జలసాల్లోమునిఁగి తేల్తూవున్నాను చివాట్లు పెట్టకోయ్.

ఇందు—జల్సాల హడావుడిలో స్నేహితులంతా చేరి కొత్తసానిని తగిలింప లేదుగదా.

సురా—అబ్బే ఒకవేళ వాళ్లుతగిలిస్తే మాత్రం నేను తెలివిమాలిన వాఁడినా? నిజిజా తేదనుకొన్నావా? ఏమిటి? సరేగాని యీ వేళ నీ వేమో విపరీతముగా నున్నట్లున్నావే.

ఇందు—నేనా! ఒకప్పుడు మీకు సరసంగా గనబడుతూ వున్నాను గనుక యిప్పుడు విపరీతమంటారా! ఎప్పుడూ నా బ్రతుకు నవ్వులపాలుగానే వుండెను.

సురా—అదేమి? తాటియాకుల యింటిని మేడగామార్చితిని. వసువులు మంచాలు బొమ్మలు ఉయ్యాలలు అత్తరుదానులు రకరకాల కోకలు వొంటినిండా నగలు యింటినిండా తినుబండారాలు లోప మేమి లేకుండా యిన్ని అమర్చితిని గదా! నీ బ్రతుకు నవ్వుల పాలెందుకుఁ గావలసి వచ్చింది.

ఇందు—ఇన్ని యమర్చినను మీబుద్ధిమారనందుకు నవ్వుచున్నారు.

సురా—అదిగాదే. వద్దురామీముంజె మొయ్యాలంటే వెంటపడుతారు. నేనుతాగనురామొర్రో అంటే పడదీసి నోట్లోపోస్తారు. మీతో రానురా అంటే పట్టుకొని లాక్కుపోతారు. ఎట్లాగేడవను వీళ్ళతో. నేనైతే జాగ్రత్తగావుందామనేవుంది గాని బుద్ధి మధ్య మధ్య గడ్డితింటూవుంటుంది.

ఇందు—పోనీయండి. నాకేమి. మీబాగుకోరినదానను గనుక చెప్పెదను. మీకొక్క మంచి సలహాచెప్పెదను చేస్తారా?

సురా—నీవేమిచేయమంటె నేనుచేయలేనో చెప్పు. చేతిలో యీసొజ రుసిగరెట్టువుందిగదా. ఈ యగ్నిహోత్రంసాక్షిగా చెప్పుచున్నాను విను. నీవు గంగలోదిగరా అను. నేను దిగకపోతే మూతిమీద చెప్పు.

ఇందు—మీరిట్లాగ తిరుగుతూవున్నారా? మీపొలంఅంతా క్షౌరము. తరువాత చిప్పా, కట్ట పుచ్చుకుని అయ్యాబువ్వ. అయ్యాబువ్వఅని తిరిగేగతి పడుతుంది. అప్పుడు స్నేహితులుపెట్టరు. బంధువులు పెట్టరు. తెలిసిందా?

సురా—నీవైనా పెట్టకపోతావా?

ఇందు—తాటాకులుగావాల్ను. మేమెల్లాపెడుతాము లెండి. శాస్త్ర విశ్వాసముండి పెట్టినా మీపేరుమీదుగాయిచ్చిన యీనాలుగూ క్షౌరమవేద్యదాకా పెడుతాను. తరువాత మీవెనుక నేనుకూడా బయలుదేరవలసిందేగా. అయ్యో! యింతపొలముంది. దాని మీద యీ అయివజువస్తుంది. పెట్టుదాం అని నాలివేయడాని కైనా పొలాలు తాకట్టుపెట్టుకోవడమేమో పదిమందిని చేర్చుకో వడమేమో తప్పతాగి తందనాలాడడమేమో? అంతేగా! సాగను.

సురా—అదిగాదు. నాకొక పద్ధతితోస్తూవున్నదే. ఇదుగో నాపొలం అంతా నీపేర వ్రాసియిస్తాను, దానిమీదవచ్చే డబ్బుతో కాల క్షేపముచేద్దాము. నీయిష్టములేనిదే కాని ఖర్చుపెట్టను. అట్లాచేస్తి నా తల్లికి మొగుడు. సరేనా!

ఇందు—మాపేర ఎందుకువ్రాస్తారు లెండి. మాది నీతిజాతిలేనికులము, విశ్వాసములేని ముండలము.

సురా—ఎవరన్నారు నిన్నంత మాట. నీబుద్ధి విచారించకుండానే నీయింట్లో కాలుపెట్టితి ననుకొన్నావా యేమి? చదువుకున్న దానవు. తెలివిగలదానవు. నీప్రాణమే నాచేతిలో పెట్టినదానవు.

నాకే లోటుపాటు లేకుండా ఆదరిస్తూ వున్నదానవు. అట్టి నీయందు నాకు నమ్మకము లేకపోతే యింకా నాకు లోకమేముంది?

ఇందు — ఎందుకు వచ్చిన కథున్లు. ముఖప్రీతి మాటలు నాకు నచ్చవు సుమండీ.

సురా — నావి ముఖప్రీతి మాటలా? ఇన్నాళ్ళనుంచి నాతో స్నేహము చేసి నీవు గ్రహించిన దింతవఱకన్నమాట. నీపైఁ భ్రాంతిఁ జెందుటచేత — నీ సౌందర్యం గోరని వాని జన్మ మెందుకని దలంచుటచేత, నీ రూపరేఖలను జూచినప్పుడల్ల ప్రపంచమే మరచి తన్మయత్వముఁ జెందుచున్న వాఁడనగుటచేత. వేయుమంది వేయి విధాలుగా చెవ్వాళ్లు పెట్టినప్పటికి వాటి నన్నిటిని త్రోసి రాజని నీయనుంగులకు మనుగులానొ నీ గీత దాటకుండ నీ వేది కోరిన నది యప్పుడని యిప్పుడని వాయిదాలు వేయకుండ తక్షణం చేస్తూవచ్చిన ముండావాడని నమ్మిపట్టుకుని యింతమాట అనడం న్యాయమేనా? త్రాగడం త్రాగడం అంటు దాని మజా నీకు తెలియకపోవడంచేత అల్లా అంటావు. నేను చెడిపోతానా? ఎన్ని కరాలు వ్రాసినా తరగని ఆదా వచ్చే పొలాలు వున్నాయి గందా!

ఇందు — మీరు చెప్పినట్లుగా తాగినా తందనాలాడినా ఆకాస్తనా పేరను వుంచి మీసిగలో పువ్వు తీసేవారున్నారా?

సురా — నీ మాటలోచనకు ముందుగానే నేనంటినిగా వెనుకకులాగను. నా పొలం నీయిష్టప్రకారం నీపేర వ్రాయించుకో. నాకు నా సంసారానికి, నీకు నీ సంసారానికి గూడా నీవే పెత్తనం చెయ్యి. నీవు పెట్టినదాడు తింటాను. పడుకోమంటే పడుకుంటాను.

ఇందు — అంతమాత్రం నమ్మకం నాయందుంచి వ్రాయండి. నేను మిమ్ముల నేదశలో వుంచుదునో చూచుకోండి.

సురా—మస్ఫె నమ్మకమని అనకు. నీ పెత్తినంలో నే నున్నానంటే నాకేమి కొట్టురాదు. బాగుపడ్డానన్నమాట. ఒక్క సంగతి అడుగుతా. కోపమురాదుగదా!

ఇందు—నా కెందుకు కోపము!

సురా—మొన్నరాత్రి యులమాయిలో నుంచిన బ్రాందిసీసా వున్నదా. మీా తమ్ముడు పీల్చివేశాడా?

ఇందు—అదెక్కడికి పోవును? తెమ్మనరా.

సురా—తెమ్మనెదరా ఏమిటి వచ్చిదానా! రాత్రి తలదిమ్ము యిప్పటివఱకు వదలలేదు.

ఇందు—కానీయుండ పుత్తైనుపుట్టిన బుద్ధి పుల్లలతోగాని పోదు.

సురా—చివాట్లు పెట్టకోయి. ఇకనుంచి నీ యిష్టమువస్తే తాగినట్టు లేకపోతే లేనట్లు. ఇప్పుడైనను నీవు సంతోషముగా యిస్తే పుచ్చుకుంటాను. లేదా లేదు.

ఇందు—నా కెందుకు విచారము. మీాసొమ్ము మీారు ఖర్చుపెట్టుకుంటారు. నాముల్లె యిస్తువున్నానా?

సురా—అదే వస్తున్నది. నీనా అనేమాట మానమంటె మానవు గందా!

ఇందు—పోనియుండి అంతా. నీనా తెచ్చియిస్తా వుండండి.

సురా—త్వరగారా పో—

ఇందు—(వెళ్ళెను.)

సురా—పిచ్చిముండ కభిమానము ఎక్కువే. కాస్సె పెడిపించాలని యిట్లా చేస్తుంటుంది. ఈ వ్యవహారంలో పదిమంది వెంట వుంటారని, యెటువంటి కార్యానికైనా చొరవ పుట్టిస్తుందని, అగ్నిహోత్రుడు గంగాభవాని మీాదికి వచ్చినప్పటికి ధైర్యముగా యెదురోడానికి శౌర్యం యిస్తుందని. యీా పదార్థంతో

యెంతలెంతవాళ్ళను కట్టివేయడానికి వీలుంటుందని యిందులో యింత గొడవవుందని యెంతచెప్పినా వినదు. ఉత్తము మీద నన్ను బాగుచేయాలనే వుద్దేశము. ఉన్న భూమిశాస్త్ర దీనిపేరులో వుంచానా అప్పలాళ్ళ సంగతి గోవిందా. వాళ్ళతోన్లో మన్నే. వెధవల నప్పగూడ అడగాలి. తిండికి పదిపుట్ల గింజ లుంచుకున్న నల్లే పుట్లు శుభ్రముగా రోజూ బలపాలు చేసుకున్నా యిబ్బంది వుండదు, (అటు నిటు చూచి) వస్తూవున్నది. ముందను దీనినిగూడా ముంచాలి. అప్పుడుగాని దీని మజా తెలియదు.

ఇందు—(పక్క వేసించి) ఇంకండి పంతులుగారు. గ్లాసులో పోయనా?

సురా—ఊ.

ఇందు—(పోసి యివ్వగా)

సురా—ఇవాళ్ళయినా నాముచ్చట తీర్చుదూ!

ఇందు—మీ కేమండి మహారాజులు ఈరాజిస్తారు రేపిస్తారు తరువాత యిచ్చేవా రెవరు?

సురా—ఇస్, అబ్బా! తెలవొప్ప మాటలు. నామాటవినక పోతివా నామీదనే ఒట్టు

ఇందు—(తనలో) ఇప్పుడీతని మాటవినక పోతినా మన వ్యవహారము నెరవేరునట్లు లేదు. కనుక వినుటయే యుక్తముగా దోచుచున్నది. నేనును పుచ్చుకుంటాను.

సురా—నట్టిమాటలు. నామీదనొట్టేనా?

ఇందు—వొట్టే

సురా—చేతిలో చేయి వేయి

ఇందు—(అట్లే నవ్వును)

సురా—(గ్లాసులోనిది పుచ్చుకొని మరల గ్లాసులో బ్రాందీ పోసి యిచ్చును.)

ఇందు—(పుచ్చుకొనును)

సురా—ఇప్పుడు నా జన్మ ధన్యమైనది. నా కులం పావనమైంది. తల దిమ్ము దానంతటనదే వదిలి పోయినట్లున్నది. మామూలుగానే యెదిరిస్తావనుకున్నానుగాని నన్ను సెహబాస్ అనిపించావు. ఏదీ! ఒకముద్దు పెట్టు.

ఇందు—ఎప్పుడూ అదే పనిమీకు. ముద్దులకేమిగాని ఫలహారమేమైన తేవద్దూ.

సురా—త్వరగా తే మరీ.

ఇందు—(వెళ్లుచు) మీరీకుర్చీమీదనే కూర్చుండండి. తొందరగా వస్తాను.

సురా—ఆముండాకొడుకునుగూడ కొట్టుకురా. ఎక్కడున్నాడో చూచి.

ఇందు—అలాగే (వెళ్లును)

సురా—దీనిని తెలియని మూర్ఖులంతా దోషమంటారు.

శ్లో॥ పీత్వాపీత్వా పునఃపీత్వా యావత్పతతి భూతలే।
పునరుత్థాయ వై పీత్వా పునర్జన్మ న విద్యతే॥

చదువుకొన్న ముండావాడిని ఇంతమాత్రం తెలుసుకోకుండానే యిందులో దిగాననుకున్నారు కాబోలు. బాగా కడుపునిండా స్పృహ లేకుండా పడిపోయేటట్టుగా తాగమన్నారు. తెలివి కల్గిన తరువాత మళ్లీ తాగమన్నారు. అట్టివాడికి పునర్జన్మ లేదన్నారు.

మద్యం మాంసంచ మీనంచ ముద్రామైథునమేవచా
ఏతే పంచమకారాస్స్యుర్మోక్షదాహియుగే యుగే.

మద్యము, మాంసము, మత్స్యములు, ముద్ర మైథునము యీ పంచమకారములను ధరించు వారికి తప్పక మోక్షం వస్తుందన్నారు. ఇవి పూర్వులు చెప్పినవి కావా? శ్లోకములు గావా? అర్థము రావడం లేదా? మనస్సునకేది సంతోషమిస్తుందో దానిని ఆచరించడానికి వీళ్ల అభ్యంతరమా? వీళ్ల తాతలడ్డంవస్తారా! ఇట్లాగే రోడ్డు

మీద నడుస్తాను. హడలెత్తిపారిపోవాలి మా సెట్టుకనబడ్డదాంటే. భగవంతుణ్ణి తలవడానికి దీనిలో మార్గంలేదా! (కండ్లు మూసుకొని) రాముండు అదుగో! నీలమేఘశ్యాముఁడు. భద్రాద్రిరాముఁడు. కోదండరాముఁడు. తాగినవాండ్లకు దేవుఁడిట్లే కనబడ్తాడు. (లేచి) ఆఁ. ఫర్వాలేదు. ఆనందం. పరమానందం. బ్రహ్మానందం (కుర్చీమీదనుంచి లేచి అటునిటుఁ దిరుగుచు) దీనికి జోడుగా కైమా. షోకు.. చీకులు. తగిలిస్తే వుంటే మజా స్వర్గానికి బెత్తెడెత్తంగా వుంటుంది. అద్దంలో నా మొగమెట్లావుందో (అని ప్రక్కనున్న అద్దమును చూచుకొనబోయి తూలిపడిలేచి మరలఁ జూచుకొనుచుండఁగా)

రాము—(ప్రవేశించి) ఏమండోయి బావగారు. తందనాలాడుతున్నారు. రంగఁడు జోరుచేస్తున్నాఁడా? ఎందుకు అర్జెంటుగా రమ్మన్నారట.

సురా—ఏమి లేదురా. కాస్త పత్యాచేస్తావని.

రాము—మీకే చాలదు. నాదాకా రానిస్తారా?

సురా—ఏర్పాటువుందిలే. దా. కూర్చో. (రాముని ముక్కుదగ్గర వుంచి) వాసన జోరుగా దంచుతోందా యేం.

రాము—లెక్కలేకుండా?

సురా—ఓరనీయుంట మొయ్యా. ఎంత తొందరలోఁ బసికట్టుకావురా! పుచ్చుకో. అదిగో. గ్లాసు సీసా.

రాము—(కావలసినంత వేసికొని త్రాగును) బావగారూ! బ్రాహ్మలు తాగుతారుగందా తప్పుగాదండీ.

సురా—తప్పేమిటి. శాలింతరాళ్ళకు పనికొచ్చి, ఆసుపత్రులలో మందులలోఁ గలపడానికి పనికొచ్చి మనకు పనికిరాదూ? సరిగాని అదేదిరా.

రాము—అదేవరు.

సురా...నీ యక్క.

రాము—అక్కా! రావేమే. బావగారికి డాకలోది అడుగూబొడుగూ తుడిచి యేమైన పెట్టావా! బావగారూ! ఈ సిల్కు కొత్తగావుంది. ఎప్పుడుకొన్నారు?

సురా—నిన్న నేరా! నీకళ్ళుబడ్డాయి! యింకెందుకు. తీసుకో.

(అని యిచ్చును).

రాము—(తీసుకొని) మీకేమండి మహారాజుబిడ్డలు. పెట్టిపుట్టారు.

సురా—అగంతామెందుకురా! రాజవుతాను. మహారాజవుతాను. పకీరునవుతాను. చస్తాను.

రాము—చావటమెందుకండి. మీరు నాలుగుకాలాలుపాటు వుంటేనే మాకింతఆధారము.

సురా—టక్కరులో త్తుకోదుకా! మీఅక్కయ్యను చంపిపుట్టావురా! సరేగానిబావా! యిప్పుడెక్కడవున్నురా?

రాము—మాబావగారల్లేనే వున్నారు.

సురా—నీ అక్క మొగుణ్ణల్లే లేను?

రాము...గడియారమిస్తాను. గడియారమిస్తాను. యిదుగో అదుగో అనడమేగాని యేదీ?

సురా—గడియారమిస్తే కోకేదీ!

రాము—అదిచ్చినవారిదివ్వరాదోమిటి? మీరు తొడుక్కున్నకోటు కొట్టిందిగా యివ్వరాదూ? చిరిగినకోటుతొడుక్కోవడమేమిటి?

సురా—(యిచ్చును).

రాము—సెబాస్. ఇప్పుడుబాగుందండి. మీప్రక్కనుంచున్నా మీరు ఎవరువీరంటే నాబావమరదని చెప్పుకున్నా ఆ అంగచందాలు యిప్పుడుగాని.

సురా—సీసాలో నేమైనవుంచావా? అంతా పొట్టలోబోశావా!

రాము:—అంతేనా? మీకు లేకుంటా తాగడమే? యిదుగో దంచండి.

(అని సీసా యిచ్చును).

సురా—(సీసా యెత్తి తాగును).

రాము—గ్లాసూగీనూ గా మీ అక్కరలేకుండానేనా?

సురా—మాకదంతా న్యూసెంసు. బ్రాందితాగితే సీసాతోనే. కల్లు తాగితే లొట్టితోనే. మాకు ముక్కువిరుపులు. మూతివిరుపులు, ఫ్రిమ్మి వెయ్యడము యూపిచ్చివేసా లేమీలేవు.

రాము—మీ పొట్టలు మహాపెద్దవండి.

సురా—మీ అప్ప అదేపోకపోయిందే?

రాము—(అటునిటుఁజూచి) అదుగో! వస్తూవుంటానే గాజరాపడుతా రేం బావగారూ! మీ పెద్దరింతగడించి యిచ్చారు గనుక చిత్తుగా రోజూ పుచ్చుకుంటారు. మాకెల్లా చెప్పండి. మీ ధర్మమా అంటూ యివ్వాళ కోటూ గడియారము, సిల్కూ దొరకినాయి గదా. బలే బావగారండి మీరు! మీవంటి వారు చస్తే దొరుకుతారా? ప్రపంచకములో యెందరినో సరసులను చూచా గాని మీవంటివారు మళ్లీ పుట్టరండి! ఒక్క నాకొడుకూ—

సురా—అంతరిని చుట్టచుట్టి దంచుతున్నావేమిరా?

రాము—సాక్రమ్ముండావాళ్లెం. తాగుడు తాగకులం మాది. అచ్చరం ముక్క రాదయ్యె. ఇదంతా అల్లా పెట్టండి. మీ ధర్మమా అంటూ నాలుగు సుక్కలిచ్చారుగదా. తూలుమాట లేమైనా వస్తే క్షమించుకోకపోతే యల్లా.

సురా—ఒరేయి బావా? ఆకోటు తొడుక్కొని గడియారం పెట్టుకొని సిల్కుకండువా బుజాన వేసుకొని బయలుదేరావా అంటే,

రాము—సురానందులవారి బావమరిదినంటారు.

సురా—ఛీ! వెధవ! దానితమ్ముఁడల్లే వున్నావంటారు.

రాము— ఇంతేగందా! దురుసు రావడంలేదుగదా! బ్రాందిమహత్తు చెప్పనక్కర్లేదండి.

సురా—నాకంత దురుసు లేదురా?

రాము—ఎంత తాగినారని? పట్టుమని అరబుడ్డి లేదయ్యె. నేనంటే ఏకదమ్మున పీల్చేస్తిని;

సురా—ఏదీ సీసా యెత్తుచూదాం. (రాముడెత్తగాజూచి) ఓస్ యింతేనా. పో య్యి గ్లాసులో. (పోయగా త్రాగి) మా అక్కగారింకా యేం చేయలేదేమోయి.

రాము—వస్తోందండి. అక్కా! రావేమే!

ఇందు— (ప్రవేశము పెద్ద పళ్ళెముతో) పంతులుగారు! ఆరగించండి.

సురా—(తినడం మొదలు పెట్టుచు) ఓ! దానికేం. మహదానందంతోటి తుడుస్తా నీ బుగ్గలవంక, నీమూతివంక, నీముక్కువంక, నీకళ్ళవంక, నీపాదాలవంక, రాముడువంక, నావంక, నావంక, సీసావంక వోరకంటితో చూస్తూ చంకలెగరవేసుకుంటూ, చప్పట్లేసుకుంటూ, కమ్మ కమ్మగా పుల్లపుల్లగా మళ్ళీ యీ పళ్ళెం మీదా కొరానిస్తాను.

రాము—బావగారూ! అలాని మాత్రం చేయకండి. పళ్ళెం మీరు తినేస్తే కరువుకాలంలో కొనుక్కోలేము.

సురా—మనోహరీ! నీవు నా ప్రక్కలేనిదే అదియెంత రుచిగానున్నప్పటికి నాకు చప్పగానే వుంటుంది సుమా. నాతోపాటు—

ఇందు—వీటికేమి లెండి

సురా—అంటే.

ఇందు—అంటే మరేమీ లేదు. బ్రాందిసిల్లు ముద్దుముక్కలు యేమహారాజు నడిగినా యిస్తారు గందా. దీనికేమిగాని మన మనుకున్న వ్యవహారం—

సురా—ఏ వ్యవహారము.

ఇందు—మరచిపోయాను. ఇదిగో యిదే యిందులోని మహత్తు. నా నా ప్రసంగముల లోనికి దింపి అసలు వ్యవహారమును పాడుచేస్తుంది భూమి నా పేర.

సురా—ఓ! యిదా. అన్ననాటకు సెనక్కు తీస్తాను కున్నావా? నీవు గీసినగీత దాటితే నీయెడమ కాలిచెప్పు నా మెడలోకట్టు సరేనా?

ఇందు—ఈలాంటి మాటలు సాధారణముగా మనలాంటివాళ్లు మీలాంటి సమయాల్లో అంటూవుండేవే నండి కొత్తవిగావు.

సురా—ఇప్పుడు నేను తాగిమాట్లాడుచున్నాననేనా! నావి తాగుబోతుమాటలు చేశావుగా! చెప్పు చెప్పు ఇదుగో, ఈసురానందుడు, ఈ నీప్రియుడు. ఈ నీ మోహనాకారుడు. ఈ నీమనోహరుడు యింకా చెప్పనా? సుందరీ! తూలుగా మాట్లాడుతూ వున్నానా? చూచుకో ఈనీ సేవకుడు నీ యాజ్ఞలను నీ మనవులను, నీవిన్నపములను, నీ మాటలను, నీ యాటలను నీపాటలను యీ బొమ్మలు, మంచాలు, పరుపులు, తలుపులు, కిటికీలు, యీ గోడలు, బావరాముడు యిదంతా యెందుకు? యీ సీసా సాక్షిగా, యీ కూరపళ్ళెం సాక్షిగా, నాగాయత్రితోడుగా, మీ యమ్మతోడుగా, శిరసావహించి ఆనందపూర్వకముగా, ఆహ్లాదపూర్వకముగా, మనస్ఫూర్తిగా. నీ పాదాలసాక్షిగా (అని పాదములు పట్టుకోనబోయి క్రిందపడిలేచి) ఊఁ! కాస్తపట్టుకుంది.

రాము—(నవ్వుచు చప్పట్లుకొట్టి) బావగారు పరమానందభరితులై శివాలాడుచు నాడవాళ్ళ కాళ్ళమీద బడుచున్నారు. వరేవా! మీరేమిమగవాళ్ళండి.

సురా—నేనురా వెధవా! ఆడస్త్రీల కాళ్ళుపట్టుకునే వాణ్ణిగాను. నా ప్రేమంపురాసి యని- నాసుగుణాలవాల యని- నావరహాల

కుప్పని- నాకనకంపు విగ్రహంబని- నామనోహారిణి యని-నా బహిఃప్రాణమని అనుకొని అట్లా చేశాంగాని నరమానవ జన్మం బడసి మగపురుష వీరపరాక్రమ సాహసధైర్య స్థైర్యశౌర్యము లుగల కేసరి సింహమునని పేరు పొందిన నేనేమిటి! అంత అ ప్రాచ్యపు పనిచేయడమేమిటి సుందరీ! తరువాత ఆ స్త్రీవచ్చిం ది. పొలం నీపేరవుంచితే బాగావుంటుందన్నావు. వోక్ యింతే గందా? నీవే నేను! నేనే నీవు. నా యిల్లు నీది, పొలం నీది, నా భార్యనీది యింకా యింకా అంతా నీవూ నేను.

ఇందు—పంతులు గారి ధోరణి బహురత్నంలోనికి దిగుతూవుంది.

సురా—నిజమేనా?

రాము—మొత్తం మీాక బావగారికి రెండు ప్రాణాయు యొక్కటే అయి నట్లుగా వుంది.

సురా—నిజమేరా! వాసన బాగా దంచుతోందంటావా యేమిటి?

రాము—కభుర్ల సందడిని కూరంతా వుఫ్ అని వూదేశాగే?

సురా—పోరా! నీతో నాకేమిటి సుందరీ! మంచి తాంబూలం పట్టు కురా? కాస్తస్పీడ్ తగ్గిద్దాం

ఇందు—తాంబూలం తయారుచేసి యెంత సేపయింది (అని యిచ్చి) ఎప్పుడూ మీా యానందం మీా సోకు మీా స్నేహితులు మీా భాగవతాలు యింతేనా?

సురా—ఉండు. రాముడూ! సిల్కు కండువా, కోటు గడియారం అన్నీ నీవే లాక్కుంటే యిప్పుడు యింటికి వెళ్ళాలంటే.

ఇందు...అదే నేను చెప్పవచ్చేది కూడాను. ఎప్పుడూ యింటికి వెళ్ల వలెననే చూపా? ఇక్కడుందా మని లేదా, నా అందచందములు మీాకళ్లకు నచ్చలేదా! నానరసములు మీాకు రుచించలేదా! నా వాక్యములు మీా చెవులకు కఠోరములుగా వున్నవా!

సురా—నీతోడు నీనోటి వెంట నీవ బలనఁగూడదు. నేవినఁగూడదు నామీఁదవొట్టు. సుందరీ' నీవెట్లాఁవున్నావరే. ఈ సింగారములన్నీ తీసివేస్తే మాత్రం నీ యందానికి లోటువస్తుందా ? నీవు మూతి ముడుచుకొని కూర్చుంటేమాత్రము సరసానికి లోపమువస్తుందా? నీవు బూతులు తిట్టితేమాత్రం నా చెవులకు విపరీతంగా వినబడుతవా ? ఎందు కిదంతయును. ఆగు ఆగు.

ఇందు—ఇంత వాసనతో – ఈ వేషముతో—ఈ వాఘ్గోరణితో—ఈవుద్యాల నడకలతో... యీ వింత చూపులతో...ఈ విపరీత చర్యలతో—యింటికి వెళ్లుదమనే మీ యభిప్రాయమా ?

సురా—ఆఁ. అంతేనా ' పందెం వేస్తారా ? ఒక్కడనే పోనా (అని లేచి తూలి క్రిందఁబడి మరల లేచి) భావా ' రామన్నా ! నవ్వకురా ? కాలు తూలింది. కాదు. జారింది.

రాము—నవ్వనులెండి. మీరు పడడం నేను నవ్వడమునా ? మనలో మనమే నవ్వుకుంటె యెట్లా ' అంతా అట్లా పెట్టండి. మీకన్న తక్కువ తాగిన లంజాకొడు కెవఁడు చెప్పండి.

సురా – సుందరీ ! విడితో నేమిగాని నేదీ వొక ముద్దు పెట్టూ మజాగాను.

ఇందు—ఒకటిగాదు. నూరు పెట్టెను. ముందు మనపని గానీయండి. ఆలస్యం అమృతం విషమున్నారు.

సురా— ఓ ' లెక్కలేకుండా ! కానివ్వించు ప్టాంపు. నాకేమి సంశయ మనుకున్నావా ? నన్నుఁగాక నీవు తింటావా ?

ఇందు—మా జాతినిబట్టి లోకమంతా విపరీతముగా మాట్లాడుతారు గానీయండి నాసంగతి మీరు యిన్నాళ్ళనుంచి చూస్తువున్నారు కదా ! ఎప్పుడయినా ! ఏవ స్తువుచేసుకున్నా ' ఏచిత్రంచేసినా ? మీరులేనిదే. మీరు రానిదే. నే నొక్కదాన ననుభవించానా ?

మీబాగుకోసం చెప్పితినిగాని నావాళ్ళు యేమీ పడదునుమండీ. మీ యిష్టం.

సురా—అబ్బా! అదంతా ఎందుకు! కాగితం తెప్పించమంటినిగా.

ఇందు—తెప్పించితిని. వ్రాయించియుంచితిని. మీదస్కతు మాత్రం కావలసియున్నది. ఇక్కడనేయున్నది కూడాను పట్టుకొని వస్తాను.

సురా—పట్టుకురా! పెట్టుతాను.

(ఇందువదన వెళ్ళెను).

రాము—బావగారూ! అదుగూబాడుగూ గమైనాఫుందేమో పెట్టుకురానా!

సురా—ఊ! పో.

రాము—(వెళ్లెను).

సురా— ఇది యానందమే. స్వర్గలోకసౌఖ్యానందము. దీనిని మించిన యానందములేదు. నే నెక్కడున్నానిప్పుడు. ఎక్కడున్నానా! నా మేడలో- దీనిని నిషేధించామన్నారు. వీరు మాకేమి దొరలా! లార్డ్లా! గవర్నమెంటా? అంత రికసన్న ముఖవృతుందో కాదో, అని నిషేధించారు. అర్భకులు వాసనపట్టలేక నిషేధించారు. దీనిపేరు ఆస్త్రీవృంచితే చాకు చిప్పాకట్టా లయిస్తుందట. కీర్తిలోకి యీడుస్తుందట. ఈష్టేదయితే యీపాటికేయీడ్చును. వీడి తాతముత్తాతలంతా పోయినట్లుగా తాగంబోకు. గుండెలుమాడుతాయి అంటాడు. (కృష్ణునిపటముం దీసి) ఓహోహో! ఏమివిగ్రహమండీ! బాలగోపాలకృష్ణుఁడు. నవనీతచోరుఁడు. గోపికావస్త్రాపహారి—కోకలన్నీ యెత్తుకుపోయి చెట్టుమీఁదఁగూర్చుంటె ఎట్లాన్నువాఁడో నేనుగూడా అట్లాచేస్తే ఆడవాళ్లంతా యేమంటారో? కృష్ణుఁడంటారా! దేవుఁడంటారా! అనరు. దొంగదొంగ అని వీపు పగిలే వఱకు నంచుతారు. తాగినవాళ్లు కక్కేదాకా తంతారు. ఎముకలు

వేరుతారు. చూర్ణంచేస్తారు. కృష్ణా! నీపుణ్యమేమిరా! నీవంటివా
ణ్ణిగాదూ? నేను మగవాణ్ణిగాదూ? నీకు పదహారువేల నూట
యెనిమిదిమందిభార్యలేమి? నేను యిద్దరితోవుంటనే యీజనం
అంతా కళ్ళల్లో నిప్పులుగొట్టుకోవడమేమి? నీవు దేవుఁడవా? నేను
దయ్యాన్నా? నిన్నుఁగన్నట్లు నాయమ్మనన్నుఁకనలేదు? నీవు దేవుఁ
డవేగాని దొంగలంజకొడుకవు. నీగుణాలన్నీమంచివేగాని ఆరెండు
చెడిపోయినాయి. (క్రిందఁబడవేయఁగాఁ బటము బ్రద్దలగును)
పగిలిందీ? వెధవపటము. ఇటువంటివనేకపటాలు కొంటాము. డబ్బును
మనముసంపాదించామూ మన్నిడబ్బుసంపాదించిందా? వెధవడబ్బు.
తాగానునాసొమ్ము నేనుతాగుతాను. నాతండ్రియిచ్చాడు. చచ్చాఁ
డు. మా అమ్మకు నామీఁదకోపము. దాని అండఁజూచుకొని నా
పెళ్ళాంకూడా నన్నేమోనాలని మిఱ్ఱిమిఱ్ఱి చూస్తుంది. అనడ
మేనా? నోరుతెరిస్తే పక్కటెముకలు విరగఁబడవూ? నుంచోమంటే
నుంచోవాలి. కూర్చోమంటె కూర్చోవాలి. అంతే మన సంగతి.
వ్యవహారాలెల్లావున్నా అనుకొన్నట్లుగా జరిగి తీరవలసిందే గాని
యెదురువచ్చిందే పంతులు తడాఖా. ఊఁ. నాసంగతెఱుఁగనివారె
వ్వరు? (సీసా చేతఁబుచ్చుకొని) బ్రాండి. చక్కని బ్రాండి. నిర్మల
మైన బ్రాండి. నాప్రాణతుల్యమైన బ్రాండీ. అమ్మా! నా జన్మలో
నేను బ్రతికి వుండఁగా విడవడమేనా? హుఁ. చస్తే. ఓ ప్రియ
మైన బ్రాందిసీసాగారూ! సలాం. నీప్రభుత్వమాచంద్రార్క
ముగా నిలుచుఁగాక. అందాకనాసేవ నీకు లభించుఁ గాక. పెద్ద
ఆచారంపెట్టుకొని బైటున్నదని లక్ష్మీదేవిని ఆవతలికిఁ గొట్టితే
యెంత దశపట్టిందో నిన్ను నిషేధించామనేవారి కందరికీ అంత
దశపట్టుఁ గాక. సురానందులవారి శాపము వేదములోనిముక్క.
మాదేశంలో వున్న సముద్రాలు. ఏళ్లు. చెర్వులు. కాలువలన్నీ
కూడా బ్రాందిమయం చేయాలని వుంది. తలుచుకుంటే యెంత

సేపు. అమెరికాదేశంలో కార్నీజిహారగారు అనలేదా! ఎప్పటికైనా కోటీశ్వరుణ్ని అయితే పుస్తకభాండాగారాలతో దేశమంతా నింపాలని! ఏమో! అంతవాణ్ని కాకూడదూ? అప్పుడు యీ మద్యపాననిషేధకులంతా నమస్కరిస్తారు! ఇప్పటి కీదేశంలో మాపార్టీ ఎక్కువ. కాదనేవారి పార్టీ తక్కువ. అసలు వారు మావారు. చుట్టుపట్ల యెవ్వరూ లేకుగందా? నాబోగందాని యింట్లో నేను నూఅనుకొంటాను. వద్దని బోధచేసేవారు, లెక్చర్లు కొట్టేవారు బయల్దేరారా! మాజట్టును వప్పగింత పెడితే నాసామిరంగా అని బుర్రలు రామకీర్తనలు పాడించరూ? (అటునిటుఁజూచి) అదుగో వస్తోంది. యీ అరుపు పెంకులు చూచిందా తిట్టుతుంది (అని గొందరగా నెత్తుచుండఁ బెంకు గుచ్చుకొని నెత్తురు వచ్చును). అబ్బా! గుచ్చుకుందే? నెత్తురు. (చేయి రొయిత్తుకొని) పోయింది. పోయింది. ఎంత దెబ్బ తగిలినా కనఁబడనీయదు గదా (త్రేపి) నోకువస్తూవున్నట్లుందే. (ఆపుకొనును) ఆగదు. ఆనేట్టుగా లేదు వ్యవహారముచూస్తే. కుర్చీమీఁద పడుకుంటా (అట్లుచేయును).

ఇందు—(ప్రవేశించి) పంతులు గారూ! పంతులు గారూ! నిద్రేనా? దొంగ నిద్ర!

సురా—కనుక్కున్నావే టక్కరిముండా!

ఇందు—కనుక్కున్నాగానీ యండి ఈ అల్లరేమి టండీ! బాగానే వుంది.

సురా—సురానందులవారి కడ్డుమాట రానీయఁగూడదు. వేమన్నగారంతటివారు, చిత్తుగా పూర్తిగా కడుపునిండా తాగవచ్చునన్నారు అప్పుడుగాని ఆనందం కుదరదన్నారు. అప్పుడు గాని దేవుఁడు కనుపించడన్నాఁడు. (చేతులుచూచి) ఎవరువీరు! ఇందువదనేనా? నా మనోహరియేనా? నాభామా శిరోరత్నమేనా? నా బంగారు

బొమ్మనేనా? రాచిలుకల కొలికినేనా? దొంగముండా! చెల్లించుకో నీముద్దు! చెల్లించు నాముద్దు.

ఇందు—ముద్దెంత సేపు లెండి! కాగితము తెచ్చి యుంచితిని,

సురా—తే!

ఇందు—(యిచ్చును)

సురా—(సంతకం పెట్టును) తీసుకో. వెధవది యింతమాత్రం దానికి పెద్ద బ్రహ్మాండమా? నాలుగోకోటీ సుమా! పుట్టిందెక్కడనో తెలుసునా?

ఇందు—మీకు నిద్ర వచ్చుచున్నట్లున్నదే.

సురా—అవును పక్కేదీ.

ఇందు—పక్కలు తక్కువగునా! మెల్లఁగా గదిలోకి వెళ్ళి పరుండండి నేను యిప్పుడే వత్తును.

సురా—తొందరగా రా! పందిరి పంచముమీఁద పరుండెదను. నీవు వచ్చువఱకు నిద్రపోను. (అని నెమ్మదిగా వెళ్ళును.)

ఇందు—అమ్మయ్యా! కావలసిన పని పూర్తి అయినది. ఇంక నీశ్వరుఁడెట్లు పోయిన నాకేమి? ఈతఁడెంత? ఎన్నవవాఁడు?

సీ॥ పిసినిగొట్టయిన యా ♦ వీరయ్యశెట్టి యా
స్తిని గుంజి జోలెనం ♦ దించినాను
గాబులూరి కవాగి ♦ డబ్బియనేర్చు నా
గురునాథుఁ జప్పఁగా ♦ గొరిగినాను!
భోగంబుఁ గొలికించి ♦ జోగినిగాఁ జేసి
పార్థసారథిని నెట్టి ♦ పంపినాను,
వాల్చాపు బోనలో ♦ భత్యంబు మఱపించి
శేషయ్యనుక్ష బిక్షుఁ ♦ జేసినాను

గీ. వారువీరన నేల నె ♦ వ్వారు నాదు
చేతిలో దాటిపోయిరి ♦ నాతరంబు

గాని దోకటున్నదే యందుఁ ♦ గాదె మాదు
వర్ణమంతయు ననుగౌర ♦ వముగఁ జూచు.

వెలయాలి తెలివితేటలలోని ముఖ్యములగు ఘట్టములందు చక్కఁగా దరిబీయునైన నే నీమాత్రపు స్వల్పపుపనికి జంకుదునా ? తరతరంబులదాక సుఖముగాఁ గాలిపైఁ గాలు వేసుకొని యనుభవించఁదగినయాస్తిని సంపాదించితిఁగదా. కాని తమ్ముఁడు త్రాగుఁబోతు. తల్లి నల్లమందుది. ఇదిగాక నన్నుగూడ నీముండాకొడుకు మూతిముంచివాఁడు. సంపాదించుట కేమి. వేలు, లక్షలు, కోట్లు గడించుటలో మావాండ్లు ప్రజ్ఞావంతులే. కాని యేమిప్రయోజనము:-మా ముండలు!

గీ. చల్లఁగా నెవరికేని నా ♦ పక్కపడి ధ
నంబు సర్వంబు వాడి మొ ♦ గంబునందుఁ
బెట్టి యవ్వాల జోలెతో ♦ బిచ్చమునకు
వెదుకుదురు సిగ్గువిడియముల్ ♦ విడిచిపెట్టి.

ఇఁక ముసలిముండలసంగతిఁ జూతమా !

గీ. కల్లు త్రాగుటకని కొంత ♦ నల్లమందు
కనుచుఁ గొంతఁ బుగాకున ♦ కనుచుఁ గొంత
ననుదినంబును వ్యయముఁ జే ♦ యంగ మొదలు
పెట్టి సర్వంబునకుఁ జేటుఁ ♦ గొట్టుచుండ్రు

ఒకవేళ వీరు లోభులై కొద్దియో గొప్పయో దాచుకొన్నను మగముండాకొడుకు లూరకుందురా.

గీ. త్రాగుబోతులరై సమ ♦ స్తమును గొల్లఁ
గొట్టి కర్రలజేఁ గొని ♦ కొట్టి తిట్టి
బయట రౌడీలతోఁ జేరి ♦ వాదులాడి
చేరుచుందురు రచ్చల ♦ సిగ్గువిడిచి.

గీ. జూదములనాడి మితిలేని ♦ షోకులందు
బుద్ధిఁ బోరనిచ్చి గోష్ఠిపైఁ ♦ బొరలి పొరలి

పౌరుషజ్ఞాన కీర్తుల ♦ వదలిపెట్టి
తిరుగుచుందురు దేశద్రి ♦ మ్మరులరీతి.

రాము—(ప్రవేశించి) అక్కా! బావగారు ప్రక్కనిండా శక్కారే!

ఇందు—వాడి దుంప తెగ. అనుకొన్నంతా చేశాడు. రాముఁడా!
ఆయన్ను కింద పడేసి కాస్త మన్ను పోయలేకపోయావా?

రాము—నీతో చెబుదామని వచ్చా! వెళ్లుచున్నానులే. నీవుకూడా రా!

ఇందు—వస్తావున్నా పో! (నిష్క్రమించును.)

రాము—ఓరి బ్రహ్మదేవుఁడా! మాగతి యింతేనా?

సీ. మాటల మెప్పింప ♦ చేఁతల నందింప
వ్యక్తిమీఱకంచుఁ ♦ గల్పించినావు
పీనాలఁ జేర్చియా ♦ చెనఁటులఁ గృత్యుఁ జెం
దించుచు నీగతిఁ జే ♦ యించినావు
నీచంబుయైన యుక్తి ♦ తోచనా వృత్తిగు
దిక్కు మీఱకంచు వి ♦ ధించినావు
పవలు రేలును బుట్టి ♦ భ్రష్టులఁ బిలుచు టీ
మీఱ విధియంచు ని ♦ ర్మించినావు!

గీ. త్రాగి కక్కిన వారల ♦ గండ మొఱిగి
సేవఁ జేయుటయే గతిఁ ♦ జేసినావు
నమువు సంధ్యల బుగ్గ పా ♦ ల్గలిపినావు
పాడిగాసిరు యీ బుద్ధి ♦ బ్రహ్మదేవ.

(అని నిష్క్రమించును.)

శ్రీ

సురానంద

చతుర్థాంకము.

మాధ—(ప్రవేశించి స్వగతము) కట్టా! ఎట్టి దేశమున కెట్టిగతి పట్టినది ?

శా. కర్మక్షేత్రము భారతోర్వియని ప్రఖ్యాతిగాగనజాలి స
ద్ధర్మంబుల్ మితిమీరి సంపదల వేదప్రాభవం బందఁగా
మర్మప్రక్రియఁ జేరి కొందఱు సదా మద్యంబునున్ ద్రావి దు
ష్కర్మారంభులగాటఁ దాపుగలిగెం గా నీకు దారిద్ర్యమా!

ఔరా ఈపాట్లు భరతఖండమునకు రాఁదగినవేనా ?

సీ. సకలవేదపురాణ ♦ శాస్త్రంబులుద్భవిం
చిన భూమికా యిట్టి ♦ చెట్ట బుట్టె
సిరిసంపదల విల ♦ సిల్లుచుఁ బ్రభఁ జెందు
భరతోర్వికా! యిట్టి ♦ పట్టుకలిగె
వీరకర్మవ్రతో ♦ ద్వీపితుల్ జరగిన
రణభూమికేన? మా ♦ రకముబుట్టె
ధర్మంబు నాలుపా ♦ దములపై నడచెడు
కర్మభూమికె? యిట్టి ♦ కర్మమొదవె!
కారణమదేలకో యిట్టి ♦ కష్టదశకుఁ
దక్కె భారతజనయిత్రి ♦ సుక్కియుంట
కక్కటా! మద్యపాన దు ♦ ర్వ్యసనమందు
సుతులు మ్రగ్గుటె కాఁబోలు ♦ చూడఁగతము,

సురాపానంబు సప్త వ్యసనంబులలో నొక్కటి యనియు, హైందవమతాచార విరుద్ధంబనియు, శృతీస్మృతులును. బురాణేతిహాసంబులు ఘోషించుచున్నవే? ఇట్టి దురాచారంబుల విసర్జించి స్వధర్మానుష్ఠానపరులగుచు దేశాభ్యుదయమునకుఁ బాటుపడుఁడని దేశబాంధవు లుద్ఘోషించుచున్నారే? ఒక్కరును వారి యాదర్శనములను, వారి విజ్ఞాపనలను చెవులఁ జేర్చువారు లేరే! వినకున్న వినకుండురుగాక. పైఁగా.

గీ. ఱాళ్ళపై రువ్వి, మద్దుక ♦ ఱ్ఱలను దాల్చి
కొట్టఁగా దొమ్మిగావచ్చి ♦ తిట్టి పురము
వగలి వెళ్ళడిదాక దు ♦ ర్భరదురంత
కార్యము లొనర్చుచున్నారు ♦ కలుషమతులు.

ఈ నవనాగరికతాభ్యాసమునకు లొంగిన కొందఱు యువకు
లి మరభ్యాసమునకు లొంగి

శా. నిద్రాహారములన్ ద్యజించి ధనమెం ♦ తే ప్రాణతుల్యంబుగా
భద్రంబొప్పఁగ దాచి పెద్దలిడు స ♦ ర్వస్వంబు క్షీణింపఁగా
క్షుద్రప్రక్రియ మద్యపానమునకున్ ♦ భోగంబులంచున్ గృహ
చ్ఛిద్రంబైనను లెక్కఁజేయక యొవె ♦ చ్చింపంగఁ జొచ్చెఁగదా.

ఆహా! ఈ సురాపానీయము దేశమునంగల ప్రతిపట్టణంబునను బల్లెలందును విరివిగా నల్లుకొని భారతీయుల గౌరవకీర్తుల నాశపఱచుటయే గాక మితిలేని ద్రవ్యంబును గుంజుకొనుచున్నయదిగదా. దారాసుతాదుల వస్త్రవాహనంబుల సంగ్రహించుకొనఁ యర్పించుకొనువారు కొందఱు, పవలంతయుఁ గూలినాలిఁజేసి దారాసుతాదులఁ బస్తుంచి వ్యయపెట్టువారు కొందఱు, పూర్వార్జితముల నాశమొనర్చి కొంపలార్పుకొనువారు గొందరు. అక్కటా! రాను రాను దేశమెంత యధోగతిలోనికి వచ్చినది. ఈమత్తువస్తువులు.

గీ. కొల్లకొల్లలుగ ద్రవ్యంబు ♦ గుంజుకొనుచు
సర్వదారిద్ర్య మనెడు సా ♦ గరమునందు
ముంచుటను దేశమాత క్రు ♦ శించి సుతుల
ప్రల్లదనముల కెంతయో ♦ వగచుచుండె.

ఈ నిర్భాగ్యులు కుక్షికనిండఁ ద్రాగి వీధులవెంటఁ బోవుచుఁ జేయు వికారపు చేష్టలఁ దిలకించుచు న్నప్పుడెల్ల నా హృదయము కటకట పడక మానదు గదా!

గీ. ఒకరిపై బట్టి క్రిందనే ♦ పడెనొ భుజము
పైన నేగలనో! సుంత ♦ గాని తెలియఁ
జాలనంత మస్తితినుండి ♦ గోలఁ జేసి
కొనుచుఁ ద్రోవలకడ్డుగాఁ ♦ జనుచు నుంద్రు.

గీ. నీతిజాతి విసర్జించి ♦ బూతుపాట
మొగలు పట్టుచుఁ గనఁబడ్డ ♦ సుదతినెల్ల
పిచ్చివర్ణనలనుఁ జేసి ♦ విచ్చలవిడి
పరుషములనాడుచుందురు ♦ మరితులగుచు.

గీ. గోష్టిపై వ్రాలునాసన ♦ గూటకువచ్చి
బొడ్డులంపునఁగల్గు డ ♦ బ్బులను నూటిఁ
దీయువాని పరామర్శఁ ♦ జేయువారు
కొండఱగుపించుచున్నా ♦ ర లెందుఁగన్న.

ఇట్టి దౌర్భాగ్యులఁగన్నయమ్మ శాశ్వతవిచారసాగరంబున మునింగియున్నదన్న నాశ్చర్యమేముండును. ఈమద్య మెంతప్రభావముచే మా దేశంబునఁ దాండవమాడుచున్నది!

గీ. మద్యమా! నీవులేని దే ♦ యుద్యమంబు
సాగఁగాఁబోదు నీదెంత ♦ సాహసంబో?

పదముపెట్టిన నక్షత్ర ♦ ఫలముగాడె
వెలుఁగుచున్నావు దశదిశా ♦ వలయమందు.
గీ. ఎన్ని కోట్లుగడించుచు ♦ నున్నఁగాని
తనివితీఱదు నీకు మ ♦ ద్యంబ! సిరి
కడుపా? లేకను జూడంగ ♦ ఖండవల్లి
మడుగా? యేదియుఁదోచద ♦ య్యెడివినాకు.

దుర్మార్గచరిత్రుండగు గిరిమూర్తిగాడి సహవాసంబునుమఱఁగి సురానందుఁడు పూర్తిగాఁ జెడియెను. ఆబాల్యమిత్రుఁడును, రక్తబంధుఁడనన్నమాటయే మరచెను. నన్నుమఱచిన నేమంతయుపద్రవము కాని '

గీ. తండ్రియార్జించియిచ్చిన ♦ కొండ్రెల్ల
వ్రాసియిచ్చె భోగముదాని ♦ వలనుదవిలి
స్నేహితులతోడఁజేరి వె ♦ చ్చించె రొక్క
మంతయును ద్రాగుటకును బే ♦ కాటలకును.

జానకమ్మ దీనాలాపములువిన్న నెవ్వనికంట నీరురాకుండును- ఆమహాపతివ్రతాశిరోమణిని దిలకించిన నెవ్వనిగుండెలదరకుండును

సీ. పెండ్లికాలమునందుఁ ♦ బెట్టిన నగలెల్ల
నూడగొట్టుకపోయి ♦ యూడ్చిపెట్టె
పుట్టింటివారలు ♦ పెట్టిన నానుపో
చయు నెత్తుకొనిపోయి ♦ నానికచ్చె
నల్లపూసలయందు ♦ నగల కాసును
పట్టుకుపోయితా ♦ కట్టఁబెట్టె
పెట్టెలోనున్నట్టి ♦ పట్టుచీరల నమ్మి
పేకాటలో నోడి ♦ పెట్టివచ్చె
గీ. నెన్ని చెప్పిన వినకఁ దా ♦ నెంతజేయఁ
గలఁచెనోయంత జేసి వ్య ♦ ధాగఁ జెడియె

సర్వవిధములఁ జెడిసట్టి • జానకమ్మఁ
గన్న గుండె లవిసిపోవఁ • గాదె యకట.

(ఇటుఁ నిటుఁ జూచుచు) అదుగో సురానందుఁడిటే వచ్చుచున్నాఁడు. ఈ దినమునఁ బూర్తిగా మందలించెదఁగాక—

సురా—(ప్రవేశించి) నన్నుఁజూస్తే అందరికీ ఆగడమే నా ఆస్తి నేను పాడుచేసుకున్నా వీళ్ళకే. పెళ్ళాం నగలమ్ముకున్నా వీళ్ళకే, బోగం దానికి మాన్యాలు వ్రాసియిచ్చినా వీళ్ళకే. వీళ్ళ సొమ్మేమైనా పోయిందా? అయిపోయింది. బ్రాంది తాగ రోజులు. రెఫ్రెష్ మెంటురూము బాకులు. పూర్తయినాయి. సారానీళ్ళలోకి వచ్చింది వ్యవహారం. రోజుకు రూపాయి దొరకడం గూడా కష్టములోఁబడ్డది. ఎంతో నమ్మకంగా అంతా నీదే. నీవే నేను. నేనే నీవని చెప్పింది. దాన్నన్న పాపమేముంది. తింటు తిన్నది వెధవ మాన్యాలు. గీత బాగుండాలిగాని యెంతైనా సంపాదించాలి. పేరెక్కడకుఁ బోయింది. తలుక పిక్కని యెంతచచ్చినా నేనుయిచ్చిన ఆస్తి నంటూనా' ఇవ్వాళఁ బయటకు గొట్టిందేమో! రేపు యమధర్మరాజుగారి ముందు అనుభవించాలేమో ఏముంది! ఇస్తి వాయనం. పుచ్చుకుంటి వాయనం. వాళ్లు బాగుపడ్డప్పుడు చూదాము. నాలుగురూపాయలు తెస్తే కాస్త నయదలచేలాగుంది. రేపునోములంట ఎక్కడనుండి తేను? కన్నుఁబొడుచుకున్నా చిల్లిగవ్వ కనఁబడదు. అప్పిచ్చేవాళ్లు లేరు. ఎవరిస్తారు. ఎరిగి పున్నంతవరకీయరు. పై తాకట్టుపెట్టి టోపీదంచుతామంటె తూర్పుబండి తయారుగా వుంటుంది. అన్నట్లు మరచిపోయాను. అంతా పోఁగా మంగళసూత్రం మిగిలి యున్నది. అది తెంపానా? బ్రతికివుండగానే తెంపనా? ఆమాత్రం తేలేసి వెధవకు ముండేమిటంటాసి గందా—చెడి అమ్మినా పదిరూపాయలు వస్తవి. వెధవ నారాపావలా దాసితో మూఖి ముంచితే ఏమి మజావుం

టుంది? నాలుగుపోయినా ఆరుంటాయి. ఆనందంగా నాలుగు రోజులు వెళ్లుతుంది. మాధవుఁడు కొంపతీస్తున్నాఁడు కనఁబడ్డప్పుడల్లా పిలుస్తాడుగాని ఎల్లాగో తప్పుకుంటున్నా! మాట్లాడాలంటాఁడు. ఏమి వ్యవహారాలున్నాయి. చకారగుళ్ళకులంకించుకుందామనేగా వాడి యేడ్పు. ఈ దారినిఁబడి యెల్లాపోతే పత్తా చిక్కదు.

మాధ—సురానందా. సురానందా.

సురా—ఎవఁడ్రా వాఁడు. అవశకునపుపక్షి. ఎనిమిదిం పోతావుంటే పిలుస్తాడు. బుద్ధి లేదు.

మాధ—నేను గాని క్షణము నిలువుము.

సురా—నిలువను.

మాధ—ఒక్కటేమాట. రెండు నిమిషములకన్న ఎక్కువ పట్టదు.

సురా—ఎందుకో చెప్పు.

మాధ—నే నెవరో గుర్తించితివా?

సురా—మాధవుఁడవు. పెత్తండ్రి కుమారుఁడవు. రుక్మిణమ్మకు సుబ్రహ్మణ్య సోమయాజులకు కొడుకువు. నాకన్నవు. నా పెళ్ళానికి బావవు. యిదేనామాట.

మాధ—తొందర లేదు. కొంచెము నిదానముగా మాట్లాడుము.

సురా—ఏడవవోయి. ఏడ్చేమిటో.

మాధ—నీభార్యకు శాపగారికైన నయిందువనకో.

సురా—అంతా దాన్ని చూచి యేడ్చేవారే. దాని పేరెత్తేవారే.

మాధ—దానిని జూచి యేడ్చుట యెట్లున్నను నిన్నీవిధమునఁ జూచుటకు మాత్రము విచారించుచుంటిని ఏమందువా?

ఉ. జంకవు చూచువారలకు ♦ సహ్యమునొందఁగ నుంటివంచు లోఁ
గొంకవు రాత్రియుఁ బవలుఁ ♦ గూడను ద్రాగుచు నుంటివంచు నీ
వంకరచేష్టలన్ గని చి ♦ వాట్లను బెట్టెదువారి చూడ నీ
వింకను బుద్ధిరాఁ జరి ♦ యించుటఁజూచిన నేడ్పుకాదొకో,

సురా—ఎవరిసొమ్ము? నానాయన సొమ్ము. నాకు యిచ్చెను. ఖర్చు పెట్టితిని. నాసొమ్ము పోయినందుల కడుగుటకు మీకేమిరూల్సు న్నది ?

మాధ—రూల్సేమియు లేకున్నను.

గీ. రక్తబంధువు తనదు స ♦ ర్వసముదురిత
కార్యముల పాలుచేయుటఁ ♦ గనిన యొకవ్రు
చింతచే యూరకొనలేక ♦ నింతబోధఁ
జేసి తామందుచుందురు ♦ చిత్తశాంతి.

సురా—చేశావు వినలేదు. నీకు చిత్తశాంతేగా కావల్సింది. పో.

మాధ—నాయనా ! తృణీకరింపకు నా మాట వినుము.

గీ. త్యాగుడందు మరగినవారు ♦ జోగులగుచు
సర్వవిధములచేత భ్ర ♦ ష్టతను గాంచి
యెందునకుఁగాక చెడిన వా ♦ రెంకరిలను
నల్లలాడుచునున్నారో ♦ అరయుమయ్య.

సురా—దానిలో మహాత్తుఁ దెలిసికోకుండా వెధవ కబుర్లు చెప్తావేమిటిరా.

మాధ—తమ్ముఁడా ! నీకుఁ దెలిసినంతగా నాకుఁ దెలియకున్నను లోకానుభవమును బట్టి, జరుగుచున్న విచిత్రములను బట్టి, చూచుచున్న విపరీతములను బట్టి నా తెలిసినంత వఱకెఱింగినదిది.

సీ. లక్షలహరియించి ♦ భిక్షుకునిఁ జేయు
దార్ఢ్యుడుగ త్తె యీ ♦ త్యాగుబుద్ధి
బలమెంతయున్న దు ♦ ర్బలుని గావించుచుఁ
దనువు దగ్ధముఁ జేయుఁ ♦ ద్రాగుబుద్ధి
మానమున్నను గాని ♦ ప్రాణంబు హరియించి
తలవంపుఁ దచ్చునీ ♦ ద్రాగుబుద్ధి

కులగౌరవముఁగూల్చి ♦ నలుపురిలోన నిం
దలపాలు గావించు ♦ తాగుబుద్ధి
గీ. పూర్వులయశంబుబూదిలోఁ ♦ బూడ్చిపెట్టి
కలిమిలేటల దిగఁద్రావి ♦ దివ్యములగు
రూపములనూడ్చి నిత్యంబుఁ ♦ బాపకార్య
ములకు దారిచ్చు నీత్రాగు ♦ బుద్ధి నిజము.

మఱియు: —

గీ. తగనివ్యయముల మనుజులఁ ♦ దార్చి పెద్ద
చివ్వలంబెట్టి రచ్చలఁ ♦ జేర్చి రాజ
దండనల పాలుచేయు నీ ♦ త్రాగుబుద్ధి
తగదు తగనయ్య మనకిట్టి ♦ త్రాగుబుద్ధి.

సీత: వినుగుకొనియెదవని యింతతో విరమించుచుంటినిగాని లేకున్న నీ త్రాగుడువలనగలుగు నరిష్టములనుగూర్చి చెప్పవలయునన్న దినములుచాల వన్ననతిశయోక్తిగాదుసుమా.

సురా — నీవెన్నాళ్లువాగినా నాబుఱ్ఱకెక్కదు. నామనసున కేదితోచిన నదిజరుగవలసిందే

మాధ — నీమనస్సునకుఁదోచినదే యార్యమతసాంప్రదాయమని విశ్వ సింతువా ? హితంబుల నాలింపవలదా ? భావిగతిఁ జూచుకొనవ లదా ? ప్రపంచమునకువెఱువవలదా? భార్యయవస్థఁజూడవలదా! ఈ దుర్వ్యసనమునఁజిక్కి చెడిపోయినవారిచరిత్రలవినినయెన బుద్ధిఁ దెచ్చుకొనవలదా ! అయ్యో ! వడసారము ముప్పదేండ్లు లేవే' ఇంక నెంతయోకాలము జీవింపవలసినవాఁడవే. ఇంతియగాక

గీ. అగ్రవర్ణంబునందు వే ♦ దాధ్యయనప
రునకు జన్మించితంచు నీ ♦ మనమునందు

క్షితివహింయింపవలదె యీ ♦ రీతినీతిఁ
దక్కి చరియింపఁగానెంతె ? ♦ తమ్ముకుజ్జ.

నీతండ్రి నీకొఱ కెంతె కష్టపడియెనో యోజింపవలదా ?

గీ. పరిగఁదిన లేదు మంచివ ♦ స్త్రములుగట్టి
యెరుఁగఁ డావిధగడియించి ♦ యింతిధనము
భూమి, యిచ్చెనఫలితమే ? ♦ బుద్ధిమాలి
సర్వసంబును నగ్గిపా ♦ ల్సెలువుకొనుట.

సురా—అవును. నాతండ్రి యిచ్చినాడు. చెప్పే మీలాటివాళ్ళంతా ఆయనకు తద్దినం పెడుతున్నారా ? మీకుఁగూడా పెట్టలేదని యేడ్పు గామాల్ను.

మాధ—నాహితము నీకు వికటముగాఁ దోచినను, నిపు తలయుఁ దోకయు లేని ప్రత్యుత్తరంబుల నొసంగుచున్నను, బంధుగుఁడ నగుటచేత, నీహీనస్థితిని జూచి జాలిఁబొందుచున్న వాఁడ నగుటచేత చెప్పకఁ దప్పదు. నీకు విసుగు జనించునని మానుటకు వలను పడదు. మఱియొక విశేషము.

గీ. పెట్టుపోతల సంగతు ♦ లెట్టులున్న
గౌరవా గౌరవముల భా ♦ గమునుబంచు
కొనుటలో మేము నీ బంధు ♦ గుల మటంచ్రు
లోకమును మాయనెంచ్చున ♦ మూడుదున్న.

కాన,

గీ. చెడినదేమొ చెడినది యింక ♦ చెడకుమయ్య
త్రాగుడు తనంబిఁకనుమానఁ ♦ దలఁచుమయ్య
బంధుగులయింపు గౌరవం ♦ బందుమయ్య
కులము, కీర్తిని, నీతిని ♦ నిలుపుమయ్య.

సురా—ఏదీ ! అనమను. ఏగాడిద నేను చెడ్డానంటా ? మక్కెలు

విరగబడంతాను. ఎక్కడో చాటున గడ్డితిన్నారని యంటే ఎట్లా. కాదమ్మా! చెడ్డాననుకో కానివ్వు. చెడ్డచేతకు మూడు మంచేలా? పోయిన ఆస్తి రానుగదా! పోయిన గౌరవం రాదు గదా? నాకు నేను పెట్టుమని నేను గాని నా పెళ్ళాంగాని నిన్ను యాచించలేదుగదా! ఇందాక నమ్మకంగావుందిగదా బోగంది. ఇప్పుడు మెతుకులు నా మొగాన పారేయ్యదూ! నన్ను గూర్చి నీవేమీ అవమానపడనక్కరలేదు. ప్రొద్దెక్కింది. దయచేయండి.

మాధ — అఖండ యశంబార్జించిన వంగడమున కిట్టి కళంక మాపాదించుచుంటివిరా!

సీ. సోమయాజులకొడుకని ♦ శుంఠయగుచుఁ
ద్రాగి తిరుగుచున్నాఁడు ♦ బోగమింట
నన్నముం దినుచున్నాఁడె ♦ యన్నమాటఁ
గలుగు తలవంపులింతని ♦ తెలుపఁ గలనె?

వర్ణభ్రష్టుండవై తిరిగినను పోనీయనుకొందము. ఇంతయా స్త్రీని నమ్మకముగా వ్రాయించుకొన్న యా బోగముది స్థైన విశ్వాసవంతురాలా! ఎంత నెత్తిఁవాఁడవోయి!

గీ. సర్వమంగళ మొసఁగించి ♦ నాని నీకుఁ
బోషణ మొసఁగ్చునన్న న ♦ మ్ముటకు శక్య
మగునె? వినికని యెఱుగుదే ♦ యవనియందు
నట్టివారాకులాన ను ♦ న్నట్టివార్త.

గీ. సొమ్ము గొరిగెడిదాక మీ ♦ సొత్తటంచుఁ
బ్రాణములుమీవె యంచును ♦ బలికి పిదప
శునకమునకన్న హీనంపు ♦ చూపుఁజూచి
వెడలనడిపింత్రుగాదె గో ♦ వెలదులకట.

సుర — ఛెదుగో! అన్నా! నీమాటలువినలేదని నీకాగ్రహము వలన నాకర్మమెట్లున్న నట్లుజరుగును. పోనిమ్ము.

మాధ— సురానందా! నీకుఁగోపమువచ్చిన నేఁజెప్పఁజాలనుగాని పాపము మఱఁదలు జానకమ్మ నీకొఱకెంత విలపించుచున్నదో నీకుఁదెలియునా ?

సురా—నాభార్యసంగతి నాకుఁగాక నీకెక్కువగాఁదెలియునా ?

మాధ—నాకెక్కువగాఁదెలియనిమాట వాస్తవమే గాని భార్యల నుసురుపెట్టుట మహాపాతకము. అట్టి యుసురుయొక్క ఫలితమును మనమనుభవింపకఁ దప్పదు. ఉదయంబున లేచి యామెముఖారవిందమును దిలకించినఁ బాపంబులన్నియుఁ బటాపంచలగునే? ఆమెనోట మాటవెలువడిన నమృతంబొలుకుచుండునే ? సురూపసంపదయే. సుగుణాఢ్యురాలే. అట్టి సాధ్వీలలామను సర్వవిధముల గొష్టుఁబెట్టుట మనకు ధర్మముగాదు. నామాటవినుము. చూఁడు. ఈవిచిత్రకాలమున నట్టికాంతలబ్బుటయే యరిది. అబ్బిన వారిని చక్కఁగా నేలుకొనక కష్టపరంపరలపాలు జేయుటవలనఁ దరతరంబులదాఁక నాపాపంబు గట్టిగుడుపుసుమా:—

సురా—ఇంతయుపన్యాసాలెందుకయ్యా ? నీకు వాగవలెనన్న చాలా చోటులున్నాయి. చాలామీటింగులున్నాయి. అక్కడకు వెళ్ళి లెక్చర్లియ్యి. వినను నాయిష్టము మొట్రో అంటూంటే నీకీ మొండితనమెందుకంటా !

మాధ —రక్తస్పర్శగలవాఁడ వింతవింటివిగదా ! ఇఁకవాదమువిందుకు, ఈపాపకార్యప్రవాహ మిప్పఁడాగునదిగాదు. దీనికడ్డుకట్టయు లేదు!.

గీ. ఎన్నఁడో సముద్రుఁడుపొంగి ♦ యింతపాప
మడచకుండఁగమానఁడు ♦ హరిహరాదు
లెప్పుడో బనిఁబూని హ ♦ రింపకుండ
నుండ రీభారతీయుల ♦ దుండగముల.

సుదా—పోనియ్యవయ్యా! అప్పుడు మీరంతా మిగులుతారు. మేము పోతాము. అన్నరాజ్యమంతా మీరేలుకోండి నేనుపోతాను

(నిష్క్రమించును).

మాధ—వీని జాలికప్రభావ మిట్లుండ నవ నేమి చేయఁగలము.

శా. మాయాజాలమునందుఁ జిక్కుపడి దు ♦ ర్మార్గక్రియాలోలుఁడై
ఆయిల్లాలి మొగంబుఁ జూడఁడు సతం ♦ బిల్లాముచున్నాఁడ దనే
సాయంబుం బొనరింపఁ జాలఁడిఁకలం ♦ సంసార విచ్ఛిన్నమున్
జేయంజాలిన వీని నేమనుదు ఛీ ♦ ఛీ యింత దౌర్భాగ్యమే.

ఏనుఁగు సింహము మున్నగు వన్యమృగంబులు నయితము కడుపార నీరంబులఁగ్రోలి జవసత్వంబులఁ బొందుచుండ మృగజాలమందులేని యీదురాచారము మానవుల పాలిఁటనిట్లు దాపురమైనదో! హైందవాదర్శవిరుద్ధ కార్యాచరణమున మగ్నులమై యుండుట భారత మాతృవిలాపమునకుఁ గారణ భూతులమగుట నే గదా యున్న విచారమొక్కటి కేవియుఁ లేకున్నదే! వేదంబు లుద్భవించిన తావు. మహాఋషులజన్మలకు స్థానము, శ్రీరామ కృష్ణులుపుట్టిన చోటు, హరిశ్చంద్రాది షట్చక్రవర్తులు పాలించిన నేల! రాజసూయాది మహాధ్వరంబులచే వెలుఁగొందిన! భూమి, అభిమన్యాది వీరపుంగవులు తమ రక్తమును నిజదేశరక్షణార్థ మర్పించిన ప్రదేశము! అష్టాదశపురాణములవతరించిన ధర! ఇందుఁగల కర్మాధికార మెందును లేదే. అట్టి ఆర్యావర్తమిట్టి యగస్త్యభ్రాతలతో, యిట్టి తుచ్ఛులతో, యిట్టి నిర్భాగ్యపు పెద్దమ్మలతో నిండి భూదేవికి భారమును కలుగఁజేయుచున్నారే! మొగంబులకు గుడ్డలడ్డముగాఁ బెట్టుకొని జందెంబులదాచి తక్కుమఁ దూరుచు నటుల సందుగొందులఁబడి సారాదుకాణములకుఁ బరువులెత్తు చున్నారే ఇంత దొంగతనమేల? సిగ్గు బిడియముల విసర్జించి యీ దుర్వాసనలమధ్య, యీ ముడుసు ముక్కల కాల్పుల

మధ్య, యీయపవిత్రస్థలముమధ్యఁ జేరి త్రాగి తందనాలాడుచుఁ గుల గోత్రముల మఱచి యటుల వివిధకులజుల భుజములపైఁ జేతులువైచుకొని భాగవతము లాడుచున్నారే! ఆ గ్రుక్కెఁడు నీళ్లు గొంతుకలోఁ బడిన పిమ్మట దొంగతనముగా దుకాణములలోఁ గొరఁబడుట లేమైనది. అహాహా! ఏమి వీరి మహాత్మ్యత? ఎందఱు కక్కుచుందురో, ఎందఱుమియుచుందురో-ఎంద ఱాతలంబునఁ బరమాసహ్య కరములగు పనులఁ జేయుచుందురో తలంచుకొన్న యీ పెద్దమ్మల కొడళ్లు జలదరించవు కాఁబోలు-ఖండఖండాంతరముల నుండి వచ్చి మనలను జూచి, మనదేశమునుగాంచి, మన చర్యఁగాలించి-మన విపరీతదశలవలోకించి-మన మహాత్మ్యతవిలోకించి-మన తెలివితక్కువలఁ బరికించి. హృదయములు కఱుగునట్లు మొత్తుకొనుచున్నారే- అట్లయ్యు వారి రోదన మరణ్యరోదన మొనర్చి-సిగ్గులేక-మానాభి మానములఁ ద్యజించి-మొండి తనము వహించి-పడద్రాగుచున్నారు. భరత మాత కాన్పు-నవ్వుల చేటు-తలవంపు-కడు హైన్యత. ఇట్లు చెడఁద్రాగి, యల్లరులకొఱకు, పోరాటములకొఱకు, విలాసముగా-దారి తెలియక వెఱ్ఱి గొల్ల వాండ్రరీతి నాటకములఁ జూడవచ్చువారికి-భావగర్భితములై-రసమిళితములై-గీర్వాణసమాస పూరితములై యొప్పాఱు నాటకములా గావలయును? ఆదినంబులన్నియు మాయమైనవి. దైవమా! కన్నులఁ దెఱువవా! ఈ దౌర్భాగ్యుల హృదయక్షేత్రంబులఁ బ్రవేశింపవా? పాపకృత్యంబుల మాన్పింపవా! ఈ యలవాట్లు వలన నెన్ని సంసారములు కట్టగుడ్డకు తినదిండికి మోము వాచియున్నవో, ఎంతద్రవ్య మదుఁగంటి పోవుచున్నదో విచారింపవా? ఎన్ని ప్రాణములు గుండెలు మాడి హరియింపఁ బడినవో! యీ విపరీతజీవనములవలన నెన్ని ఘోరకృత్యంబులు ప్రబలి ఎన్ని ప్రాణులు హింసింపఁ బడుచున్నవో తిలకింపవా! ఎందఱు ధనికులు బిచ్చగాండ్రై యల్లాడుచుండిరో చూడవా! ఓ! పరమేశ్వరా! చిత్ర విచిత్ర నాటకంబు

లాడించుచు, నీ యైంద్రజాల ప్రభావమును లోకంబునకుఁ జాటుచున్నావా! నాయనా! భగవానుఁడా! నీ వెఱుంగనిదేది! నీకశక్యమగు కార్యమేది! ఇది యొక భక్తి భాగవతం బాడించుచున్నావు. కానిమ్ము. ఓ పరాత్పరా!

సీ. ధనమున్నవారి స్వాం ♦ తములందు సద్గుణ
బీజంబు వేసి మొ ♦ ల్పించవీవు
చదువుకొనిన వారి ♦ హృదయములను జేరి
సత్క్రియా పరులుగా ♦ సలుపవీవు
పాడిపంటలుగల ♦ వారిలోఁ జేరినీ
పై భక్తిఁ జూపుచుఁ ♦ బఱఁగనివు
వేదోక్తులగు వారి ♦ వేద ఘోషలయందు
స్థిరబుద్ధితో నుండఁ ♦ జేయవీవు
గీ. పరమ తాచారములయందు ♦ వరలుటందొ
సాధువులఁబట్టి హింసల ♦ సలుపుటందొ
కొంపలనుగూల్చి ధనముఁ జే ♦ కొనుటయందొ
వాంఛితాలఁ జేతు వీవేమి ♦ బాపుకొనదొ.

నీ యాంతరంగికోద్దేశ మేమియో గ్రహింప నశక్యమేగాని.

" క. ఇందుఁగలఁ డందు లేఁడని
సందేహము వలదు చక్రి ♦ సర్వోపగతుం
డెందెందు వెదకి జూచిన
నందందే గలఁడు దాన ♦ వాగ్రణి వింటే.

అని పోతనామాత్యుఁడు వ్రాసిపెట్టెనే. నిజముగా నీయందంత మహాత్మ్యమే యున్నయెడల,

ఉ. నేర మొకింత లేని తరు ♦ ణీమణియొక్కతె తల్లడిల్ల ధా
త్రీరమఁ బ్రోచు నీకిది భ ♦ రించుట దుర్భరమానె? దీనమం

దారుఁడవన్న పేరు వసు ♦ ధాస్థలి నిల్పఁదలంతువేని నీ
కారుణికత్వమిప్పుడిటుఁ ♦ గానఁగఁ జేయఁగదయ్య మాధవా.

కొండన్న—(ప్రవేసించి) అయ్యా! మాదవయ్యగారు, జానకమ్మా రుపని యేమైందో యున్నారా మారాజా?

మాధ—(ఆతురతతో) ఏమయిందిరా! తొందరగఁజెప్పు!

మాధ—సురానందయ్యగారి యిల్లు బొబ్రయ్యచెట్టిగా రొప్పగించుకోడాని కొచ్చారండి. అమ్మగారు రన్నదిగందా! అయ్యగారొచ్చా కెల్తానందుండి. ఆమారాజేడున్నాఁడో! అకోవఁటి యిన్కుండా యిల్లో దొరమడి సంబు తెప్పాళా కైటుఁ బారనూకి యింటికి తాళమేసిండండి. అమ్మగారు రాక్కిల్లోకూకుంది యేడుత్తోంది. నేనా దారినెల్తుంటు పిల్సి మాదవయ్యగారితో సెప్పి మొట్టు నాయనా అంటు లగెత్తుకొచ్చినా!

మాధ—హరిహరీ! ఎట్టిసంసారమున కెట్టితిప్పలువచ్చినవి!

సీ. తరతరంబులదాకను ♦ దరుగనట్టి!
యాస్తి గల్గిన సంసార ♦ మడఁగి తుదకు,
నిలువ నీడయులేకుండఁ ♦ గలిగెపాట్లు!
యింతఘోరంబులున్న వే ♦ యేడనైన.

దైవమా! ఎంతనిర్దయుఁడవైపోతివి!

ఉ. కడువఁగ కూటికిలేకఁబోయినను లో ♦ కుల్ జూడకుండంగ లోఁ
బడియుండంగల కొంపగూడనరిగెన్ ♦ బాపంబికేదారి? యె
వ్వాఁడు జాలిఁ గనియాదరించు పడతిఁ ♦ భారంబుగాఁగొంచి యీ
వలకుఁ దోసిన నీకునెక్కడిదయా ♦ ప్రారంభవిస్రంభముల్.

ఇంత యుక్తాయుక్తవిచారశూన్యుండవగుదువని దలంచకపోతి మిగదా! ఓకరుణామయా!

గీ. మగఁడు ఆరీతి వేధించి ♦ మాడ్చుచుండ.
యాస్తి సర్వంబు క్షీణించి ♦ యడలుచుండ
కఠినతనుజూపి నీవును ♦ గాసిఁబెట్ట
జగతి నేరీతిమనును మా ♦ జానకమ్మ.

సీ. తన యాస్తిసర్వంబు ♦ దగ్ధమైపోవునఁ
గినుకఁ బూననియట్టి ♦ యనఘురాలు,
పతియెంతనిచంపు ♦ గతిఁ జూచినను గాని
పరిచర్యమానని ♦ భక్త్యురాలు
కూఁకుగుడ్డకును గా ♦ కుంజెందినను గాని
యొరులకుఁ దల్పని ♦ యోగ్యురాలు
తనకుఁ దల్చిన పల్ల ♦ తనతోడివారికిఁ
దల్పిసన్నుతులందు ♦ దివ్యురాలు

గీ. పరులు తనవారనెడు భేద ♦ మెఱుఁగకుండ
సమముగా నాదరించెడి ♦ సదయురాలు!
దిక్కు లేమి నల్లాడెడు ♦ శక్తిఁ జూచి!
మిన్నకుండెద వేమి స్వా ♦ మీ! రమేశ.

కొండప్పా! ఇంకా జానకమ్మగారచటనే యున్నదా? ఎవరును వచ్చి ఆదరించి తోడ్కొని పోలేదా!

కొండ—ఆదరించ కేమిలెండి. ఈచంగతంతా మీ భార్యగారిందంట. వచ్చి తీసుకెళ్ళిందండి. సామీ! అంతా గొడ్డుమోతోళ్ళంటారండి? ఇదంతా నండి దాయాదాళ్లు చేయించారంటండి. పురా రడ్డది ప్రారంతాను.

మాధ—కొండా! ఇంత పిచ్చివాఁడవేమిరా?

గీ. ఏకమత్యమె యున్న, దా ♦ యాదులందు
ద్వేషభావంబ లేకున్న ♦ దేశమందు

గాత్రమతకక్ష లేకున్న ♦ క్షణికమందు
రాక యుండున మనకు ♦ స్వరాజ్యపదవి.

మఱియు,

గీ. త్రాగుఁబోతు దనంబు, మాం ♦ దంబుఁ, గూట
సాక్ష్యము, లన్యాయమును, వ్యభి ♦ చారతనము
చౌర్యము లివన్నియును మానఁ ♦ జాలి రేని
గలుగవిక కల్లు భారత ♦ ఖండమునకు.

కొండప్పా! నాతోఁగూడ రారా!

కొండ—చిత్తము. నడవండి.

మాధ—ఓ పరమాత్ముఁడా! వాసుదేవా!

సీ. ధర్మమం దాసక్తి ♦ తగ్గిపోయెను జీవ
హింసయం దాసక్తి ♦ హెచ్చిపోయె
సూనృతంబు నశించె ♦ శుంఠలు హెచ్చిరి
మతదూషణంబు సం ♦ తతము మీఱె
కులగౌరవంబులు ♦ కూలిపోవుచునుండె
కూటసాక్ష్యంబుల ♦ పాలు హెచ్చె
మద్యపానాసక్తిగ ♦ మహిమ పెంపొందుచు
నుండె గోహత్యలో ♦ నిండె జగతి
వావివరుసలు వమ్మయ్యె ♦ దేవ! నీదు
పూజలునశించె భరతోర్వి ♦ పూర్వయశము
బూదిపాలయ్యె మాకు ది ♦ క్కేది యింక
నీవగాక నమామయా! నీరజాక్ష.

దేవా! వాసుదేవా! దారిద్ర్యాంధకారగర్తంబునఁ జిక్కి విలపించు భారతీయుల నుద్ధరింపుము, ఉద్ధరింపుము, ఉద్ధరింపుము.

(అని యిరువురు నిష్క్రమింతురు).

శ్రీ

సురానంద.

పంచమాంకము.

(మాధవరావు గృహమున నేకాంతమున జానకమ్మ ప్రవేశము).

జాన—(స్వగతము) అక్కటా! నామనోహరుండింతటి యవనీతుం
డగునని స్వప్నమున నైన నెఱుంగుదుమే?

సీ. కూడుగుడ్డకు నట్టి ♦ కొఱఁత లేకుండంగఁ
గలవిన్ని మడిమాన్యము ♦ లని కలంచి
సద్గుణంబు భయభక్తు ♦ లల నేర్చినాఁ డార్జ
నంబున లోభుండు ♦ కాఁడని కలంచి
పిన్ననాఁటనె పేరి ♦ వినయప్రవృత్తులు
ముఖ్యముగా వృద్ధిఁజెందు ♦ నని కలంచి
నిమ్మచెట్టున వన్నెఁ ♦ జేసివగానుండు
నల్లుఁడంచును హృద్య ♦ యమునఁ గలంచి
అడిగినట్లుగఁ గట్నంబు ♦ లమరనిచ్చి
నన్నిడి వివాహ మొనరించె ♦ నాదు తండ్రి
కాని యిటువంటి స్వప్నమం ♦ దేనిఁ గలఁప
రయ్యె వారేమి చేతువు ♦ లారె? కలంచ.

భగవానుఁడా! యెచ్చటనుండియము తెచ్చితివో గాని యెంత యైశ్వర్యస్థితిని బూరిఁ గల్పించితివి? ఎన్ని ధాన్యరాసులను హరింపఁ జేసితివి? ఎట్టి గృహము నుండి వెడల నడపించితివి? పూర్వపు స్థితిఁ దలంచుకొనినపుడెల్ల గర్భనిర్భేదకముగను గాని సామాన్యమా? అంతటి సిరిసంపద లనుగంటినను పట్టెడన్నంబునకును కట్టుబట్టలకును గూడ

మాముపాయునంతటి దుర్దశ నానాకు గల్పింతువు? దయామయా! గతజలసేతు బంధమునకై వగవనే? అతిసుకుమార జీవితంబును గడు పవర్ధింపనే? ఆర్యమత సాంప్రదాయ విరుద్ధంబీ సురాపానీయమని, భారతజాతి కగౌరవమని, అగ్రవర్ణంబునందు దలవంపని, నామనోహరుని యంతరాత్మం బ్రవేశించి ప్రబోధించి సన్మార్గశీలునిం గావించి యగ్నిసాక్షిగం బరిణయంబై, స్వకులధర్మంబుల బాటించుచుం, బతిసేవనే మహాభాగ్యంబని విశ్వసించుచు, వానితోడిదియో లోకంబని గట్టిగా ముడివైచుకొని జరించునన్ను నాపెనిమిటి యనుభాగమునకు-వాని దయకుం బాత్రురాలనుగ నొనర్చి యుద్ధరింపు మంటిని. కరుణామయా! ద్రౌపదీ మానసంరక్షణాది ఘనకార్యంబు లొనర్చిన నాఁడవు నీకీ కార్యంబొక్క లెక్కయా! నావలననే యపరాధమును గనిపెట్టి నన్నివిధిగాసిపెట్టెదవు చూడు.

ఉ. ధాన్యపు రాసులెల్ల వెల ♦ దారగృహంబునఁ జేర్చునాఁడు తా
మాన్యము వ్రాయునాడుపది ♦ మందినిగూర్చుకొఁ ద్రాగునాఁడుఁ గా
ఠిన్యముఁబూని నాపయి శ ♦ ఠించిననాఁడు హృదీశుఁడన్న నే
నన్యముగాఁ దలంచను గ ♦ దా! జగదీశ్వర నీవెఱుంగవే.

అక్కటా! జీవితేశ్వరా! మీకింతటి శాఠ్యమేల? ఇంత ఘోరకలి నా వర్ణంబునందును లేదే. చేతనింత ద్రవ్యమున్నంత వఱకు బ్రాందితాగితిరి. కలిగిన మాన్యంబుల నెల్ల వేశ్యకు ధారపోసితిరి. అప్పుతెచ్చి పప్పుకూడన్నటుల ఋణములఁ జేయుచు సారాయము త్రాగుచుంటిరి. అయ్యో! చివఱకు మద్యమా! ఆహా! ఏమి విపరీతము. పోనిండు. ఏ వ్యవహారము లెట్లున్నను యింటికి వచ్చి భోజనముఁ జేయుటకైనఁ దీఱిక యుండదా! ఓ మనోహరా! మీ రాక కొఱకుఁ దపించుచున్న యీ దీనురాలి యెడల మీకింతవఱకు యీషన్మాత్రమేనియు జాలి జనింపకుండుట నా పాపపరిపాకఫలంబుగాక వేఱేముండును.

ఓ ప్రాణపతీ. ఎందుంటివో గదా! కడుపున కింత యన్నమైనఁ దినుచుండిరో లేదో గదా! పరుండుటకైన నావేశ్యగృహంబునఁ దావొసఁగుచున్నదో లేదో గదా! వట్టి మాట. చేర్పదు. చేర్పదు,

గీ. మేడలోఁ దూగుటుయ్యాల ♦ మీఁదఁ జేరి
హాయిగా నిద్రఁబోయెడు ♦ ప్రాప్తి కలుగఁ
గానుఁ లేనట్టి నాపతి ♦ గటికి జాలిఁ
జెందివిశ్వాసమున నింటఁ ♦ జిక్కెనొక్కొ.

గీ. ,, తెమ్ము తెమ్మన్న రీతినిఁ దెచ్చియిచ్చి
సర్వమును గూర్చె నేని వి ♦ శ్వాసమింత
యేని లేకుండ గౌరవ ♦ హీనుని బలెఁ
జూచె నా కాంత యిదియేమి ♦ చోద్యముగద.

అని వారము దినముల క్రిందట వ్రాక్రుచ్చిన ప్రాణేశ్వరుఁడా గుమ్మ మింకఁ ద్రొక్కునా? గౌరయ్యశెట్టి యింతటి పనికి దారకొనెనని పాపమాయనకుఁ దెలిసెనో లేదో! తెలిసిమాత్రమేమి చేయఁగలరు? పాపము మాపాలిఁట భగవంతుని వలె మాధవరావు గారింత సాయమొనర్చకున్న గతియేమై యుండునో! ఓ తల్లీ! భారతాంబా! ఒక్క సంసారం బీటులక్షిద్రంబయినందులకే వేఱుగతిఁ గానక యిట్లల్లాడుచుంటిమి. కోట్లకొలఁదిగఁ బుత్రులఁ గనిన నీవు యిట్టిమాధ్యులఁ గనినందులకెంత సంతాప పడుచుంటివో! ఏమని బాఁగలుచుంటివో! ఏవిధంబుగ గుండె రాయి చేసుకొంటివో గదా. అమ్మా.

ఉ, రాళ్ళను బువ్వఁబూనుట దు ♦ రంతగుణై మితిమీరి త్రాగి అం
గళ్ళను గొల్లకొట్టుట వి ♦ కావికనవ్వుట దొడ్డదోపుగా
బళ్లను నడ్డగించుట స్వ ♦ భావము తానటుఁ జేయుత్రాగుటం
గల్గ వినాశమొన్నఁడు జ ♦ గత్థలిఁగల్గునా భారతాంబరో.

ఏది యెట్టుల నూడ్చి పెట్టుకొనిపోయినను యిప్పుడేని నీ నీచవృత్తిని విసర్జించుదమన్న యాలోచనము లేక పోవుట నా ప్రారబ్ధము గాక మఱేమగును. ఆహా! ఈ నా శరీరమును జూచుకొని యేమని విలపింతును,

సీ. అదిలేదు యిదిలేద ♦ టంచుఁ జెల్వఁగఁబోవ
మూలగోఁకలిఁ దెచ్చి ♦ మోదుచుండు
వస్త్రహీనఁగనుండి ♦ వసనముల్ దెమ్మనఁ
జేపచువ్వలతో వీపు ♦ బెల్లఁగొట్టు
సంసారమందు ల ♦ క్ష్యముఁ జూపుమని వేడఁ
జీపురుకట్టతోఁ ♦ జెండుచుండు
మాయత్రాగుడజేని ♦ మానుఁడీయని జెల్ప
బండబూతులఁదిట్టు ♦ చుండునకట
గీ. అగ్రవంశాన జన్మంబు ♦ నంది యిట్టి
హేయవృత్తికిఁ దాఁగొని ♦ యిన్నిగతుల
జెట్టలనుబెట్టుచున్న దు ♦ శ్శీలుఁడైన
పతిగతినిగూర్చి యెంతగా ♦ వగచుదాన.

మాధ—(ప్రవేసించి) అమ్మా! జానకమ్మా! ఇక్కడ నొంటరిగ నేమిచేయుచుంటి వమ్మా!

జాన—(కన్నులఁ దుడుచుకొని) అయ్యో! ఊరకనే కూర్చుంటిని

మాధ—విచారపడు చున్నట్టులున్నావే?

జాన—విచార మెందులకు?

మాధ—జానకమ్మా! నీ విచారమే నెఱుంగనిది గాదమ్మా! అయినను మనమేమి చేయఁగలము? చెప్పవలసి నంత చెప్పి చూచితిని. వినఁడయ్యె నీఁడు మిక్కిలి క్రొత్త ముప్పొకటి దెచ్చి నెత్తిని బెట్టుకొనియె.

జాన— అయ్యో! ఏమది.

మాధ—(తనలో) ఈవార్తవిన్న మిక్కిలి విచారపడునేమో! అట్లను కొని యూరకుండిన నెట్లు? (ప్రకాశముగా) తల్లీ! జానకమ్మా! బారిష్టరయ్యగారి యిల్లువప్పగించి పెట్టుకొని కాపురమున్న వార్త నెఱుంగుదు గాదా. నీవాయింటనే గలవనియు నిద్రించుచుంటి వేమో యనియు గడియకన్నంబున్నెచి లోనికిఁ బ్రవేశించి యాతని భార్య మెడలోని యాభరణములు లాగుచుండ నామె మేల్కాంచి కేకలు వేయుసరికి పెనిమిటి లేచి పట్టుకొని రక్షక భటుల వశ మొనర్చెనట

జాన—(గుండెలుబాదుకొని యేడ్చుచు) అహా! మనోహరా! చివఱకు మీకీ దుర్బుద్ధిగూడ బుట్టినదా?

గీ. కుడువఁగూటికిఁ గట్టంగ ♦ గుడ్డకును బ
రుంట మంచంబునకు నిలు ♦ చుంటకిల్లు
లేకపోయినఁగాని యీ ♦ లీల దొంగ
తనమునకుఁ బాల్పడుట మీకు ♦ ధర్మమగునె.

అయ్యో, యింతగనుకనిట్టి యకార్యంబు తెలుంగరే. మీరు హస్తంబులకు సంకెళులఁ దగిలించుకొనియీరీతి బంధనాలయంబున బరగుచుండ నేరీతిఁజూడఁగల్గుదము? హా! ప్రాణపతీ! చివర కీతల వంపు కార్యముఁగూడఁ జేసితిరే! నాకడ కేవచ్చియడిగిన బసుపుకొమ్ము గట్టుకొనియైన నిమంగళసూత్రంబిచ్చియుందునే. ఇప్పుడింకేదిగతి.

మాధ..అమ్మా! విచారపడకుము. జానకమ్మా! నీపెనిమిటికివచ్చిన భయములేదు. నీభర్తనుగూర్చినవిచారము నాకుమాత్రము లేదా? కర్మానుభవము నెవ్వరుతప్పించఁగలరు?

జాన...ఆప్తబంధువులైన మీకుఁగూడ విచారముండుట స్వాభావిక మేగదా. కాదనియనఁగలనా? కాని!

మ. సుతులున్నారని సంతసింపవలెనో ♦ శోకింపకుండంగ నా
పతిసాన్నిధ్యమునందునుంటి నిఁక లో ♦ పంబేమిలేదంచు సం
తతమార్గముఁ జెందుచుండవలెనో ♦ దైవంబుమన్నించి నా
స్థితివీక్షించి సహాయుఁడయ్యెనని నా ♦ చిత్తానరంజిల్లెదో.

ఏవిధి ధైర్యంబుగ నుండఁగల్గుదును. దేవా! ఈస్థితియందు ఆపదుద్ధారకులై ప్రాణసంరక్షణ మొనర్చుచుండిరిగదా యని యీమాత్రముగనైన జీవచ్ఛవంబనై యుంటిని. లేకున్న యీపాటికే యేనూయిరో గోయిరో చూచుకొనియుందునుగదా!

ఉ. వారికి బావలయ్యె నిట ♦ వచ్చినదాదిగఁ బితృతుల్యులై
దేవ! భవత్కృపారసము ♦ దివ్యమతిన్ గనఁజేసి యేయుపా
ప్లవియుఁగల్గకుండ భరి ♦ యించిన మీసుగుణప్రవృత్తి కే
నేవిధి నాత్మయందు స్మరి ♦ యింతునొ ఆహరిసాక్షియయ్యెడున్.

అట్టి యాదరణమే నాయందిప్పుడు గూడనుంచి, సిగ్గువిడచి, మీ నేత్రములయెదుట నీవిధి కన్నీరు మున్నీరుగా విలపించుచున్న నాదీనగతిని జూచి యొక్కపరి నాభర్తను కన్నులకుఁ గాన్పింపఁజేయుఁడు. మీపాదంబుల ముట్టి వేడుచుంటినని యనుకొని యాదరింపుఁడు. మీరును జూచుచునే యున్నారుగదా! ఇంత దైన్యదశ యందున్నను దాయాదులు జూపుచున్న మాత్సర్యము! ఇదియంతయు వారి పన్నాగమే గదా.

మాధ—తల్లీ! అదిగో వెఱ్ఱి. ఒకరొనర్చునదేమి? దైవవంచన వలనమనుజుఁడు క్రాంగునేగాని మనుజవంచన మనుజుని నేమియుఁ జేయఁజాలదమ్మా!

గీ. మనకు దినములు చెడ్డవై ♦ టను నితరుల
దూషణ మొనర్చుటలు గొప్ప ♦ దోషమమ్మ
కాలమెప్పుడే యేరీతిఁ ♦ గడువఁగలదొ
తెలియఁగారాదు సుమి బ్రహ్మ ♦ దేవునకును.

నీ భర్తను నీ కన్నుల కగుపఱచుట లోక గొప్పకార్యము కాదు. ఇప్పటికాలపు కావలిభటుల నేమూలమునన్నను దృష్టిపరచి జూచిరావచ్చును. కావున విచారపడక ధైర్యమవలంబించి లోనికిఁ బోవుదము రమ్ము. భోజనము వేళ కాలేదా?

జాన — రాకేమిచేయుదును?

గీ. మూర్ఖుఁడైన భర్త యారీతి ♦ భోజనంబు
మాటలేని చూచుకొనకుండ ♦ మసలుచుండ
పాపినై పాడు పొట్టకు ♦ ప్రాణమింత
దాసి బ్రతుకుచు నున్నాను ♦ బుద్ధిలేక.

మాధ — అబ్బా! అవన్నియు మఱచిపొమ్ము — పెందలకడ భోజనముఁజేసి పోయి వానిని చూచివత్తము. రమ్ము —

జాన — చిత్తము.

(అని నిష్క్రమింతురు.)

దేవదాసి

వేశ్యకులోద్ధరణమొనర్పఁ గంకణముఁ గట్టుకొనిన దేశ బాంధవుల ప్రోత్సాహమున వ్రాయఁబడిన నవీననాటకము. ప్రతిఆంధ్రుఁడును, ప్రతి వేశ్యయుఁ బఠింపఁదగినది.

వెల రు 0—12—0 లు మాత్రమే.

హనుమంత ప్రెస్, శనివారపు పేట.

శ్రీ

సురానంద

షష్ఠాంకము.

చెఱసాల.

సురా—(స్వగతము) అక్కటా! ఎంత విపరీతదశకుఁ గాల్పడితిని ?

గీ. నల్వురును ఛీయటంచును ♦ నాకునోట
గడ్డి పెట్టినఁగాని ల ♦ క్ష్యంబులేకఁ
గ్రాఁగి, వేశ్యాగృహంబుల ♦ కేగి వట్టి
దేబనైపోతి నా తెల్వి ♦ తెల్లవాఱ.

గీ. బ్రాహ్మణాన్వయమున జన్మఁ ♦ బడసి యార్య
కులపుధర్మంబులగ్గిలోఁ ♦ గూలఁ ద్రోసి
హీనవృత్తికిఁ దార్కొని ♦ యీవిధాన
పాతకుఁడనైతి చెఱఁగోనఁ ♦ బడితిఁ దుదకు,

గీ. సర్వమును క్షౌరమయ్యె య ♦ శంబుపోయె
బందుగులయందు నిందల ♦ బడఁగనయ్యె
చదువుకొన్నట్టి చదువు నా ♦ శంబునయ్యె
చివఱకీరీతిఁ జెరసాలఁ ♦ జేరనయ్యె.

గీ. ఎటుల నాపాలఁబడెనో యా ♦ కుటిలచరితుఁ
డైన గిరిమూర్తిగాఁడిది ♦ యలవడంగఁ
జేసి తాఁ జెడుటయెగాకఁ ♦ జెఱచె నన్నుఁ
గూడ నీత్రేతిరేఁడ్చుచు ♦ న్నాఁడుఁ దుదకు.

ఛీ! ఛీ! ఒకరిని నిందింపనేల ?

గీ. తుచ్ఛుఁడా బ్రాగుడందు దు ♦ రేచ్ఛఁ గలిగి!
హైన్యజీవితమును గడ్పు ♦ మంచు నుదుట
స్పష్టముగ మూఁడు పంక్తులు ♦ బ్రహ్మ వ్రాయఁ
బరుల నిందించినందున ♦ ఫలమదేమి!

అహోహ్యో! నా యీగతిని విని నా సతీమణి యెంతి విలపించుచున్నదో గదా! హా! సుందరీమణీ!

చ. అలిగి యెటుంగ వెన్నఁడు న ♦ హార్నిశలుఁ జెడఁద్రాగుచున్న నో
వెలఁదిక. జిక్కినాఁడగు వి ♦ వేకముఁ గోల్పడియున్నఁగాని లోఁ
దలకవు కోపభావమునఁ ♦ దప్పుడు కూఁతలఁ గూయుచున్న నో
కలికి! వివేకశీల! నిను ♦ గాంచఁగ మోమెటు లెత్తువాఁడనో.

బంట్రోతు — ఏమ్టివయ్యా! ఘుడ్బిడా చేస్తావ్ నీకి ఖుద్యాపిండా తాగేటప్పుడ్ హోష్లు తెల్యాలేదువుంది. నీకు మాటసేయ్యాకూసి నాకి తంటాల్ తెస్తాది:—

సురా — సాహెబూ! నన్నింమలకు వెక్కిరింతువు జూఁడు!

గీ. తాగిలని నొళ్లుఁజలియకఁ ♦ దండనాల
నాడితిని విధులందు నో ♦ గ్లాడినాఁడఁ
దగనిశాస్తిని గంటి దు ♦ ర్మదురంత
కార్యమొనరించి చెఱయందుఁ ♦ గాలుపెడితి.

గీ. అనుచునేను బశ్చాత్తాప ♦ మందుచుండ
నేడ్చుచుండఁగ నాయేడ్పు ♦ హెచ్చుఁజేయ
సాగినావు సలామయ్య ♦ సాహెబేంద్ర
వెక్కిరింపకు మయ్య నిన్ ♦ మ్రొక్కెదయ్య.

బంట్రోతు — అరే మా మాటాకి యెదిరిచేస్తావ్ ఏం ఘూచారం తల్గిందివోయ్. మాహిన్స్పెక్టర్ సాఫ్ ఆయేతో మా ఖూదూ మేమట్టి గొడ్తాస్ నికి.

సురా—అయ్యా! నేను మాట్లాడను గాని నా కోర్కె సాయము
మాత్రమొనర్పుము, నీమేలు మఱువను

బంట్రో—ఏట్లాంవోయ్.

సురా—గీ. ననుగురించి గుండెలు బాదు • కొనుచు నవ్వ
నేనివచ్చినచో నేవి • ధాన నేని
నాకుఁ జూపించఁగోరుచు • న్నాఁడ నిన్ను
ముట్టఁజెప్పుదురే దైవ • ముగముఁ జెంది.

బంట్రో—దాస్కి నామీ ఫర్వాలేదువోయ్. నీది ప్యారీవస్తాది అంటాన్ అయితేసరి. ఇనాం దిమాతో మాదీ నామ్ పోయింది వోయ్ ఖానీచురానందుల్! మాఖీఖురాక్ మే హల్లా సారామల్లి బరాంది యివ్వే పరమ్‌తో సువ్వర్‌ది ఘోస్ తిన్నహాంతవో సంవుంది హైంసాబో లేతో బొమ్మాక్ ఫుండగ్ భ్యామ్మల్ బిల్లగోచి పట్టి ముఖాక్ బూడ్దె తల్గించి నేట్టు నామ్టిచో సత్కుతాక్ గందా! ఖంచన్కి, ఫినాకీ డబ్బుహంతా హజామత్ చేసి అయ్యా వారిలాఖా బూకుంటే పళ్యాంబిడ్డల్ నొట్టా బత్కా వాలా అనుకున్నావ్. హెంత మొండివి వోయ్.

సురా—సాహెబూ! గతమును జ్ఞప్తికిఁ దెచ్చి నేల నేడ్పింతువు?
గీ. మూర్ఖుఁడను గాన నే సర్వ • మును వృథాగ
పాడుగావించి యీరీతి • భ్రష్టుఁడ నయి
భార్య నేడ్పించుచును నింక • వసుధయందుఁ
బ్రతుకుచున్నాఁడ జీవచ్ఛ • వంబ నగుచు.

అయ్యా! నాకు రాత్రి నిద్దుర లేకుంటచే బడలియున్నాఁడ. ఇంచుక విశ్రమింతును.

బంట్రో—అచ్ఛా! సోజాక్.

(సురానందుఁడు పరుండును. బంట్రోతు పహరా యిచ్చుచుండును.)

(మాధవుఁడు జానకమ్మయుఁ బ్రవేశించును)

మాధ—అమ్మా! జానకమ్మా!

గీ. అదియె చెలినాల నీవు న ♦ మ్మదిగరమ్ము
పరులుచూచిన నందుఁ గా ♦ వలెనుగాయు
వానికా మాటవచ్చును ♦ భంగమగును
మనము చూడంగవచ్చిన ♦ పనియుఁగూడ.

మఱియు నొక సంగతి.

గీ. వానిఁగని యీలున గుండె ♦ బాదు కొనుచు
నేడ్వఁ బోకమ్మ నినుఁజూచి ♦ మేల్కువాఁడుఁ
గూడ నిద్వావు నొకసారి ♦ ఘొల్లుమనిన
హానియగు పిమ్మటను దూర ♦ కమ్మ నన్ను.

జాన—ఆర్యా! అట్లనే ధైర్యమున నుందునుగాని నా హృదయేశ్వరుడేఁడీ!

మాధ—అదుగో! మెల్లగఁ జూడుము.

గీ. మట్టిఁగొట్టిన రొమ్ముడిలితో ♦ మాసినట్టి
బట్టతో చిక్కి నగమైన ♦ పొట్టతో వి
రించి వ్రాసిన వ్రాతి ని ♦ లంచు కొనుచు!
నిద్రఁ బోవుచునున్నాఁడు ♦ నేలమీఁదఁ.

నీ విచ్చటనే యుండుము. ముందుగ నేను వీని లోఁబఱచుకొని వానిని లేపుదును.

జాన—చిత్తము

మాధ—ఏమండీ సాహెబుగారు.

బంట్రో—కోణ్ హైంతుమ్ కడబినే కర్నకో జావ్.

మాధ—కొంచెము శాంతింపుఁడు. మీకు జీతమెంత?

బంట్రో—ఎంతా అండి. పన్నెండు రూపాయల్ యిస్తారు ఖర్చు కాలములో పిల్లల్కు మేకల్కు పెట్టాబత్కావాలా పంతుల్ సాప్ యెన్కటి రోజుల్కు రోజూడ్గారికి నాల్గునూపెన్సల్ రాపిస్తే ఆదా రూపాయి వస్తుండింది. ఇప్పా దేషం అంతా తెగ్లిమీరింది ఘుటాకాదిగ్దా.

మాధ—నాకొక సాయమొనర్పవలయును (అని చేతిలో నేదియో పెట్టుచు) సాహెబూ! ఈ బిడ మా మఱఁదలు సురానందుని భార్య. ఈతని మసితినిగూర్చివిని ధైర్యమును జిక్కఁ బట్టలేక చూచి పోవుదమన్న భ్రాంతిచే నిటు వచ్చినది. దయయుంచి యించుక తడవు మాట్లాడనిమ్ము.

బంట్రో—మా ఫోలీసువా డుండాడూ లేదు ఆడ్కి ఘూంచెం ఘాబ్రా చేస్తాద్ గాని అది ఖాస్త చేతిలో దాలేతూ ఆకుటుల్ గీకుటుల్ అన్ని సఫాయి చేస్తాది. మీకీమాట నేస్కుంట మాకపోయింది లేదు. జాన పర్వాని.

మాధ—అయ్యా! నీవు కడు మంచివాఁడవు. పిల్లలు గన్నవానికి జాలి యుండదా! (తనలో) ధనములోనున్న మహత్తు మఱియొక దాని యందు లేదుగదా!

గీ. కఠినునైనను తృటిలోనఁ ♦ గరగఁజేసి
రాజ శాసనములను ది ♦ రస్కరించి
తగిన స్వాతంత్ర్యమును దార్చి ♦ తప్పదారి
యందుఁ ద్రొక్కించుమాహాత్మ్య ♦ మందుఁగలదు.

(కొట్టువద్దకుఁ బోయి) సురానందా!

సురా—(లేచి మాధవుని జూచి మరలఁ బరుండి ఏడ్చుచుండును).

మాధ—సురానందా! లెమ్ము. ఏడ్వకుము. కర్మానుభవమున కేడ్చుటంకులకు?

సురా—

మ. హితవాక్యంబుల నెన్ని తెల్పినను నే । నింతేని నాలింపకే
గతి ముప్పుం గొని తెచ్చుకొంటిని యప । ఖ్యాతిం దలం దాల్చితిం
పతితుండన్ శిరమెట్లు లెత్తఁగఁగుదున్ । భవ్యాత్మకా! పాపసం
గతులన్ మున్ను చరించునట్టి ఫలమున్ । గంటిన్ సుమీ! నేటితో

మాధ—తమ్ముఁడా! విచారింపకుము. నిన్నుఁ జూచి పోవలయునని వచ్చిన యీ నీ భార్యారత్నమును నొక్కతూరిఁ గల యెత్తి చూడుము.

సురా—అన్నా! చూడఁజాలఁ జూడఁజాలను. తుచ్ఛుఁడనై పాప భీతి వర్జించి సుకుమారమైన శరీరమును బేపచువ్వలతో వెదురు కఱ్ఱలతో గోఁకళ్ళతో నరచేతులతో మర్దించిన పాపాత్ముఁడను. వివాహకాలమునఁ బుట్టింటివారు పెట్టిన వస్త్రువులను గూడ నోలు చుకొని పోయినప్పుడుఁ గూడఁ గల్లెత్తు మాటాడి యెఱుంగని సుగుణాలలామను బలు తెఱంగుల నేడ్పించిన క్రూరకర్ముఁడను. కాలాతీతమై యింటికిఁ జేరినను అంతవఱకుఁ గ్రుక్కెడు నీరమైన బుచ్చుకొనక మదీయరాకకు నిరీక్షించుచు గొనగొనలు విసవిసలు లేక సకలోపచారము లొనర్చి యాదరించిన పరమసాధ్విని గోల పెట్టిన తుచ్ఛుఁడను. నా యీదీనావస్థను జూచి యోర్వఁజాలకఁ బుట్టింటివారు తీసుకొని పోవవచ్చినను నాకు భర్తతోడిదిగనే లోకంబుగాన నేను రానని నిర్భయంబుగ శగించి ప్రత్యుత్తర మిచ్చిన మానవతీలలామను బాధించిన చండాలుఁడను. ఒక్క నాడేని ముచ్చటికేని యొక్క చీరనేనిఁ దెచ్చుట లేకపోఁగా మీఁదు మిక్కిలి వద్దని కాళ్ళపైఁబడి ప్రాల్మాలుచుండ వెనుకకు నెట్టి పెట్టెలందునఁ గలట్టి విలువఁగల కోకల నెత్తుకొని పోయి నప్పుడైనను మొగము మాడ్చుకొని యెఱుంగని ధర్మపత్నిని నిర్ద యుండనై బండ బూతులఁ దిట్టిన చెనఁటిని. ఇంటిలో నున్న

దియు లేనిదియు నొక్క నాడేని విచారించుట లేక పోఁగా వెళ్లు సరికి సిద్ధంబుగ నన్నంబు బెట్టలేదని చావమోది మానుషమునకు మ్రగ్గ మూడి ఆ విధంబుగఁ గాలంబుఁ గడపిన యర్ధాంగలక్ష్మిని యధ్వాన్నగతిని నాదరించిన యధమాధముఁడను. ఇట్టి యకార్యంబు లొనర్చుచున్నను నాపై నీగవాలినంతనే ప్రపంచంబు మునిఁగిపోయిన రీతిఁ బరితపించు ప్రాణేశ్వరిని పరితాపపఱచిన పాతకుఁడను. కాపురమునకు వచ్చినది మొదలు నేటిదనుక సాటివారిలో ఫలాని వారి కోడలు గాదా యని యనిపించుకొన్న సాధ్వీలలామను సకలరీతుల రొష్టు పెట్టిన కఠినాత్ముఁడను ఇంటికిఁ బదిమంది స్నేహితులను రప్పించి వారితోఁగూడి చెడఁద్రాగి లోపలినుండి యదియు నిదియుఁ దెమ్మన సిగ్గుపడినపుడు, ఆ దుండగీయుల మధ్యకు, ఆ తుచ్ఛుల మధ్యకు, ఆ త్రాగుబోతుల మధ్యకు నీడ్చుకొనివచ్చి మదీయ క్రోధానల తీవ్రమును జూపించుచు జుట్టుపట్టి యీడ్చుకొని వచ్చి యమ్మానవతీ లలామచే సకలోపచారములఁ జేయించి హింస పెట్టిన కలుషాత్ముఁడను. నేను త్రాగునదిగాక నా యింతిని త్రాగుమని నిర్బంధించినపుడు " నాధా! ఇది హైందవాంగనలకు విరుద్ధ సాంప్రదాయము సకల పాపాకరంబగు నీ దురంతకార్యమును నాచే నేలఁ జేయించెదరు. మీ పూనిక నిరాకరించినందులకు క్షమింపుఁడని" కాళ్లవ్రేళ్ళబడి ప్రాల్మాలినపుడు నిర్దయుండనై హింసించి బలవంతమున నా పతివ్రతాలలామచేఁ ద్రాగించిన మూర్ఖుఁడను. అట్టి కొంపను ఋణస్థులు వచ్చి స్వాధీన పరచుకొన్నను వచ్చి సతీమణిని సరియగు స్థితియందుంచుటకైనఁ బూనుకొనకఁ ద్రాగి తందనాల నాడుచుండుటయే గాక ఆ యింటిలో నున్నది నా సాధ్వియే యనుకొని కడకు మాంగల్యమును గూడ నూడలాగఁబోయి యీవిధి రవ్వఁదెచ్చుకొన్న యీ పాపాత్ముఁడి

యందు దయవుంచి చూడవచ్చిన సద్గుణరాసిని సిగ్గులేక, పాప
భీతిలేకఁ జూడలేకున్న కనుఁడను. అట్టివాఁడను అట్టి యధముఁ
డను జేయుటకు సందేహింపఁ గౌగిలించుకొని తిరుగుచుని నేను మొగముఁ
బెట్టుకొని చూచుచును చూడఁజాల. చూడఁజాల.

గీ. బ్రతికియున్నను వచ్చిన ♦ వానిపోల్చు
కొనక చూచుకొని యట్టి ఖలుని, యీ ♦ నీచునిపుడు
నాశ్రయింపఁజూచుచునా తార ♦ లరుగుఁడయ్యె
సౌముఖ్యమ్ము చూసునేఁ జూడఁ ♦ జాలఁగాను

జాన—ప్రాణేశ్వరా! జరిగినదేదో జరిగినది. దానిని విచారించిన
లాభమేమి? మగవారికైన మీరు కట్టి యిట్టి జింతింపఁ దానందాన
నైన నేనేరీతి ధైర్యముఁ జిక్కఁబట్టఁ గలను. చెప్పుఁడు.

సుం—ఓ కాంతామణీ! నన్నింకఁ బ్రాణేశ్వరా యని పిలవకుము.

గీ. పరమసాధ్వివి నీ దివ్య ♦ వర్తనంబు
వెగటుగాఁ గాంచి యిప్పుడు నీ ♦ మొగము జూసి
గని పలుకరించుటకట్టి యీ ♦ చెనటి నీకు
ప్రాణనాథుఁడె నీ పాలి ♦ యముఁడు గాక.

ఇవ్వంతి నన్ను నీ ప్రాణేశ్వరుఁడని నీవనుకొందువు దానివలన
నీకు ఫలితమేమి?

గీ. ఈ కాభవమును దాటి ♦ యింక నేను
పుడమిపైఁ గాలుపెట్టిన ♦ బ్రహ్మగదా త
దీయ ప్రాణేశ్వరుండ కాఁగ ♦ తలియఁగలను
కాంత నేఁటికిఁ దొలఁగుము ♦ యంతదాక.

జాన—నాథా! అశ్లీలంబులువల్కి నన్ను మఱింత వ్యాకుల పరచుట
మీకు భవ్యంబగునా.

గీ. నగలు నాకొంబులెల్ల వోయి ♦ నను వగవను
గృహము ఋణదాతపాలైన ♦ నేడ్వఁబోను

భూములారీతిఁ బోయిన ♦ బోగలేదు
మీరలు సుఖానసుంట నే ♦ కోరుకొందు.

దేవా! జరిగిన లోపమును మీయన్నగారెట్టులో తంటాలు పడి సర్దెదనని వాగ్దత్త మొసర్చియున్నారు. త్వరలో విముక్తులగు మార్గమును వారు జూతురు. కాన యింక నేని

సురా—(అర్ధోక్తిలో) దేవీ! జరిగినదానికిఁ బచ్చినట్లు పడియుండుట మాని యింకమీఁదఁ గూడనా? (చెంపలు వాయించుకొనుచు) అన్నా! మాధవా! బుద్ధివచ్చినది.

గీ. జుట్టుగొరిగించి సున్నపు ♦ బొట్టుఁబెట్టి
గాడ్దెపైనన్ను నెక్కించి ♦ గ్రామమంతఁ
ద్రిప్పుఁడారీతినిఁ కమీఁదఁ ♦ దిరుగుదేని
నన్నుఁగాపాడుమయ్యరో ♦ యన్న యిపుడు.

మఱియు:—

సీ. త్రాగఁబోయిన నింకఁ ♦ గల్లితో సాంగత్య
మొనరించినట్లిదే ♦ యొట్టు సుమ్ము
సాని సంపర్కకాం ♦ క్షను బోతినాయింక
భార్య సూత్రము తెగి ♦ పడినయట్లు
సంగ్రహణార్థము ♦ జనితినా యింకనా
చెల్లెలితోఁ బొందు ♦ చేసినట్లు
దుండగపుం జట్టు ♦ తోఁగూడి పోతినా
యక్క సంపర్కమే ♦ నందినట్లు.
గాన ననునమ్మి యీయపఖ్యాతిఁ బాపి
నన్నునాభార్యతోఁ జేర్చి ♦ నాకిఁకేని
జీవనాధార మొక్కండు ♦ జేసిమఱల
మంచివాఁ డనిపించి ర ♦ క్షించుమయ్య.

మాధ—తమ్ముఁడా! నేటికీ యపభ్రంశపు మాటలు? భయము
లేదు, కాపాడెదను.

సురా—అన్నా! మాధవరాయ

గీ. నాదు గన్నడి హితముల ♦ నచ్చఁజెప్ప
వినక దూరిన పల్కుల ♦ మనమునందు
నుంచుకొనకయ్య నన్ను మ ♦ న్నించునటులు
భారమిఁక నీదె నా నమ ♦ స్కారమయ్య.

మాధవా! నేను వచ్చువఱకే సతీమణి నెల్ల గాపాడుమా.

గీ. భాగ్యములకయి దేవ్వని ♦ యోగ్యురాలు
పరుషవాక్య మాడని యట్టి ♦ భవ్యురాలు
నాదు యిల్లాలు దీనినీ ♦ నాల్గు నాళ్ళు
గరుణఁ గాపాడుమయ్య దుః ♦ ఖమునుమాన్ప

మాధ—తమ్ముఁడా! పవిత్ర చరిత్రుల నెవరు గాపాడ వలయును? వారి సుగుణములఁ జూచి, వారివినయసంపదలఁ గాంచి, వారిభక్తి ప్రపత్తుల నవలోకించి, వారి ధర్మములఁ బరికించి, వారి పాలిఁట సదా భగవంతుఁడే కరుణాళుఁడై యుండఁగలఁడు. నీవు విచార పడకుము. మేము పోయివచ్చెదము.

సురా. ప్రేయసీ పెడలెదవా?

గీ. ఈగతిఁ జరించె పతియని ♦ నెదఁదలంచి
దుఖపడకు మనంబునఁ ♦ తోయజాక్షి
అన్నగారి కంతటి కృప ♦ యున్నయెడల
వైళమే నిన్ను కలసెదు ♦ వాఁడ సాధ్వి.

అన్నా! ఈ అపవిత్రమగు స్థలమునందు, దోమకాటులమధ్య నిలువలేకుంటిని. చూచుటకై వచ్చిపోవుచున్న వారిమోముల జూడఁ జాలకుంటిని. ఈ దుర్భర పరిభవానలంబున క్రుస్సుచున్నవాఁడ నగుట

చేసి నిశ్రీహారంబు లెట్టివియో మఱచి యుంటిని. నన్ని యాపద నుండి యుద్ధరించితిర నేసి మఱల నీయుపవర్గ మార్గంబునం జోరకుండ జీవింతును. నీ పాదమాన. ఏమాత్రమును సుత్తిచేయకు సుమీ.

బంట్రో — అన్గానయ్యా! ఘంటాయిస్పత్తావుంది ఇనస్పెక్టర్ సాప్ ఉండాగ్ మాకీ తంటాల్ తెస్తాయి పోండి. పోండి.

మాధ — తమ్ముండా! నీ వీబట్టలను నీవద్ద నుంచుకొనుము. ఆ మాసిన బట్టల మా కిమ్ము.

(అట్లు చేయును.)

మేమింక పోయి వత్తుము.

సురా. మంచిది పోయిరండు.

(అందఱు నిష్క్రమింతురు)

ఋణబాధ.

ప్రపంచానుభవమునిండఁ, జక్కని శైలితో వివిధ విషయములతో కరుణారసభరితమై యొప్పాఱు చక్కని నవల. అనేకమంది పండితులు వ్రాతప్రతి విలోకించి సెబాసనిరి.

వెల రు 0—12—0 లు.

వలయువారు :—

హనుమంత విలాస్, శనివారపు పేట,

శ్రీ

సురానంద.

సప్తమాంకము.

(ప్రవేశము గురవఁడు, వెంకన్న)

గుర — గేఁరా! యంకన్నా! మరి యిత్తర్యాల కరుసంతా నీదీ నంటి యిగిందా! యింకా ఆ యవారమే లేదాగే ఏందోయి కమాం మీఁసు.

వెంక — మరిసి పోలేదనే. యింటిమకర మొగ్గసికి పారనూకినా ఛాత్తు గ్లుగాలోంకాయన్నట్టు కెల్తా ననాఁడు. ఆమాం రాన్లోత్తాండేమో అని యెగురు నూత్తున్నా.

గుర — యింకాపున్నా యంటాఁవ్రి మకరలు

వెంక — లేవంట్రామరి. నంజముండనుపుట్టింటి కాడ్కి. తరిమేసినానా? నాటిప్రొద్దునుఁచి మనవెవారం నాచామిరంగా యెట్టాపుంట మంటే అట్టాపుందిరా!

గుర — యదవ నాగన్నా! యిదేందోయ్ పిల్లాన్ని తరిమినోణ్ణినిన్నే సూసినా! గోఁగ లకింటికెల్లినా యింత బువ్వన్నా యెట్టదంట్రా

(తెర ఆలో)

యెలిగిందాలా మటము మాది ♦ రామగురుఁడు సీతారాం
జగజ్జ్యోతి యెలిగించాలి ♦ రామగురుఁడు సీతారాం

దొంగబావాజి — (ప్రవేసించి) పిల్లలు మేకలు సలగుండాలి రామగురుడు సీతారామం,

గుర — ఏవోరోసి ఏది.

బావా— జయసీతారాం మాది యర్లారామదాసు గారి మటము. సీతారాం బిహాటనం చేస్కుంటూ యిట్లా బయలుదేరు తాం.

వెంక—గురవన్నా! బావాజీలు పెళనలు చెపుతారంటారు. హాస్తం చూస్తానంటారు మటి యీాయన కాడనుంచి కల్లువానవొస్తుంది. మనలాంటి యవారమేనా లేంది.

గుర—ఏదో రేుడుత్తారుగాని ఓయి యిదిగోనయ్యోయి నీవు బావా జీలయితే కమ్మేత్తావా? మటి ఏమరొామ్ముకాడనుండి ఆరతి కర్పూరం కొంతిపొడుము కుంకం పసుపు యియిన్ని తీత్తావా? యెంకానేయి చూచి శకాౖలుసెప్తావా?

బావా—రాం రాం. ఏగోచూస్తాం మీా వ్యవహారానికి మీారుపొండి.

గుర—నువ్వు మాబుద్ధిమంతుడల్లే వున్నావే పక మాతోపాటు కూసంతే డుద్దువుగాని. ఆ కల్లుకోట్లో సేరితే యేడబాయింపు మీాదన్నా పతిగాక్క. చంపాయించుకోచ్చుగా.

సురా—(ప్రవేసించి తనలో) మావాళ్ళు నాకు పేరు పట్టి సందుకు సార్థకం లేకపోతే యెట్లా! ఏటక్కు వ్యవహారం చేతిన్నైతేనేమి బయటపడ్డా. అంత వగలేద్పేడ్చిం టెంకులకంటే రిమాండులో వున్నన్నాళ్ళుగుటకదిగితే వొట్టు. ఎట్లాగా అనుకుంటే దాటుకు న్నాం. ఆ చలి గూడా తీరింది. నరాలనాగయ్యా! యింకేమే దుస్తావులే. బ్రాందిసారాలుతో గుండెలుమండిపోయినాయి. బొమి కలు కనబడుతూవున్నాయి. కల్లు నీళ్ళల్లోబడ్డావా? డబ్బుతక్కువ. వొంట్లో వున్న పుడుకుకోగం పోతుందన్నారు. దాని కోసం దేవు లాడుదామన్నా కాండబ్బు దొరక్కుండావుంది. వుండాకోరులు. యిది మాత్రం వూరికే యిస్తున్నారు. గిరాకీ చేశారు. ముంత అణాకాని. ఈ పెధవ జంర్ఘుం కొంప దీస్తువుంది. ఎవరెక్కడ చూచిపోతారో అని మొగాన గుడ్డడ్డము బెట్టుకొని అటు యిటు

ముందు వెనక చూచుకుంటూ నేఁ కులస్తుఁడైనా సరే గబగబా చేతులో వున్న రేక లాక్కోవడం. నాలుగు గుక్కలు పోసుకోడం. వుడాయించడంగావుంది. ఇన్ని యేమువు లేడిస్తేనే గాని రోజు తెల్లారడం లేదు. కాళిదాసుగా రంతటి వాఁడు, భార్గవుఁడంతటివాఁడు తాగేవాళ్లట మున్ను. నేఁడవలేక వ్యవసాయమని యిప్పటివాళ్లకు బుట్టిందిదొమ్మ- వ్యాసులవారు కల్లు గీసేవాట్ట. తెల్లవారి పాచిమొగాన మూఁడు అణాల్దినే డిసినాగాని నేమంత మజాగా లేదు. యెవరూ దొరికేట్టు కూడా లేదు. ఇంటికాడ తడుముకు రావడానికి మా ఆవిడ మెళ్లో పసుపుకొమ్ముమాత్రమే వున్నది. వీళ్లంతా యెవళ్లో యిక్కడ చేరారు. వీళ్ళేనా? గవల్ల గురవఁడు. గొల్లవెంకడు. వీడొకఁడా దొంగబావాజీ.

(తెఱలో)

ఏతీఱుగ నను దయచూచెదవో ♦ యినవంచోత్తమ రామా
నాతరమాబవ చాగరమీఁదను ♦ నలిన దలేచ్చన రామా

కోట-(ప్రవేసించి) శ్రీ రఘునందన సీతారమణా ♦ చితజనపోచక రామా
కారుణ్ణాలయ బక్తవొరద నను ♦ కన్నదె కానుపు రామా.

సురా—ఓరి నీ ముండామొయ్య! అప్పుడే యెప్పుడు తెల్లవారిందిరా నీకు? ఏక్కడో వేశావు పద్దు.

కోట—వోరిచ్చేదేంటి? నేను జమీంద్దారుణ్ణి, రాజుని, రాజాగిజానాకు తెల్తే, శక్ర ర్తంతోణ్ని. నూస్కో నాదెబ్బయితే యియ్యాల కరుసంతా నాదే సరే నంటావా!

సురా—అయితే యేమంటావు.

కోట—అనేదేంటి? రా నాతో మటి సిత్తుగా వేసుకుందారి,

సురా—డబ్బులు చూపు మరి?

కోట—(నడుమున నున్న డబ్బులు కొట్టి చూపును) నూసుకో యింటిమీఁద పెంకకెళ్లి యాలాం పాడ్తే వచ్చాయి.

సురా—పట్టపగలే.

కోట—పట్టపగలేంటయ్యా! ఏం నాయింటికి నేను దొరను కానా? వోడి పెళ్ళాం మెళ్ళో నన్నొతెంచా నంటావా! వోరింట్లున్నా కన్నమేచాసంటావా? అదంతా మీ బాప్మల్కి. సెల్లుబాటు మొన్ననేగా మన యవారాలు జరిగాయి.

సురా—పోనీయరా! ఆగోడవెందుకు? వాళ్ళందరికీ శ్మశాన వైరాగ్యతత్వం చెప్పి డబాయించి తప్పించుకొని యివతల పడ్డాను. కాని కోటన్నా ఆ నాలుగు నాళ్లు మూతిముంచాను కాదే పిచ్చి యెత్తి పోయింకంటే నమ్మాపు? అలవాటు కాకుండా వుండాలి గాని వదలడం చస్తేనే సుమీ! ఏమంటావు?

కోట—మరి యిప్పుడేమంటావు? పొద్దెక్కుతోంది కల్లుకు తెల్లారడం లేదు. కల్లు దుకాణం దాకా రానిత్తారంటావా? గన మ్నోమి పజ. తోట్లన్ని గురరెపుబల్లు. ఎయల్ దేశాని కొచ్చి నట్టుగా చెంబు లెత్తుకు రావడం, యిదంతా యెందుకయ్యా? చెట్టుమీదనుంచి కిందికి రానిత్తురా అన్నట్టుగా వుందయ్యా? చంకురు మియ్యా తాళ్ళమీద తాండవమాడు తుండాడంటే.

సురా—పట్టపగలు కల్లుపీళ్ళకు రానట్రూ? దుకాణం అంటేగవళ్ళి నరిసి మన్నారిగుందే గనుక మనాట లెట్లావున్న పరిసిపోతూ వున్నాయి.

గుర—పంతులారిని ఆదొడ్డికాడ గడ్డివామికింద కూకోవెట్టి యెత్కొల్లి యిద్దారి.

సురా—మీకుగూడ తెలిసిందిరా! ఎవరితో అనమాకండర్రో!

గుర—అమ్మో! అనడమే. సచ్చినా మనమాటా కాడ్డోవడమే. నాలిక్కాల్సాలిగాదూ? ఆగంగానమ్మోరు చాచ్చిగా—నీపాదాల చాచ్చిగా వోర్కి తెల్నియను. తెలిచిందంటే నాలిక కాల్చు.

మా రాజా ! వెంకన్నా ! మరి తొందరిగెల్లి చాత్తుర్లగారి నడిగి దబ్బెత్తుకురా. అనే !

వెంక — మరి మీరంతా యిక్కడే కూకుంటారా !

సురా — ఆహా !

వెంక — మరి కూకోండి. యెల్లొత్తాను. (నిష్క్రమించును.)

సురా — గురవడూ ! నాకెట్లా చేరుతుందిరా !

గుర — కుండతో !

సురా — కుండతోనే ! పగ లేనా ?

గుర — అంతగా ప వ రేనా సూత్తారంటే సిన్న గోనెముక్కడ్డం వేసుకోని మట్టుకొత్తా లెగుండి.

సురా — సరే. ఏదో యేడ్పేదుద్దాముగాని కోటప్పా ? నీ పాట విని చాలా కాలమయింది. రా.

కోట — మరి ఘుంటా వేంటి. సూసుకో నా తమాసా !

గురుడవునీవని దైవమునీవని ♦ యురుధాత్రంబులు రామా

గురుదైవంబని యెఱుఁగక తిరిగేటి ♦ ఖూరుడనైతిని రామా !

బల్ కూరుఁడనైతిని రామా ! పెద్ద ♦ కూరుడనైతిని రామా !

దీ. దీ. దీ. (అని ఆట మొగలు పెట్టును.)

తాండవమున నకిలాండకోటి బెమ్మాండనాయకా రామా ?

బందనమున నీనామము నమ్మిన బెమ్మానందము రామా ?

ఆ రాములోరి పేరుతలిత్తే ఎంత బెమ్మానందముగా వుంటుందో నాలుగు ముంతలు కల్లు సిల్లోసుకుంటే అంతే ఆనందం — ఆ రామయ్య తండి మాకు పెత్తెచ్చంగా కనిపిత్తాఁడు. చుమా !

సురా — సరేగాని కోటప్పా ! యివన్నీ అమ్ముతున్నావుగదా ! తరువాత యేమి చేద్దామని నీ యూసా.

కోట — నేనా ? నాకేమయ్యా ! చూదమ్ముండావోణ్ని. చిగ్గొదిలిన్నీ. నువ్వేం చాత్తావో చెప్పమరి సూద్దారి.

సురా —అదే తోచలేమురా !

కోట—తోచేదేంది. నగిసాం చాగరోగతన్నారు. చరేనా ? అంతే నంటావా ? వొప్పుకో మరి.

సురా— అంటె చావమనేనా ?

కోట...సావక సేసేదేందో చెప్పరాదంటయ్యా ! నే నంటావా ?

సీ. ఉన్న దూలాలమ్మి ♦ సిన్నమకరాలమ్మి
యింటిపై కప్పమ్మి ♦ యిటుకమ్మి పెంకమ్మి
యింటిలో గోయెట్టి ♦ మెలంగ బెసుదు
పాటిమన్నమ్మినే ♦ బాగుపడుదు
వంగతోట్టును ♦ గొంగూరమడి తోతు !
ఆటినమ్మ్కొని చా ♦ పాటసేతు !
కూలినాలిని సేసి ♦ సీలకు గడియింతు !
అంములో చగము నా ♦ యాలికెత్తు
అంతిగాగాకపోతె నా ♦ వ్వంత పంగ
నామములబెట్టి జోలె చం ♦ కను గగిల్చి
అర రాచంబోయని పదా ♦ లాడుకొనుచు
బయలు దేరుదు నే బయం ♦ పడనుచామి.

ఇంకనువ్వంటివా ! చంగీతాలురావు. ఛాత్రాలురావు. వైద్దీకంరాదు. వేదాలురావు. ముష్టెత్తడంరాదు. పోసి ! చాతుర్లు గారూ ! నాటకాల్లో సెరతావంటయ్యా ! కాదయ్యో. దేవుఁడా నాటకాలంటే మాటలనుకుంటుంనావా. మొన్నోపాలి సూశ్నా. ఆడ గూడా పడలాడాలి. ఆటలాడాలి. బెదురుమోతు గొడ్డల్లే వుండటాని కేలా ! ఆసోచాలు. ఆబొమ్మలు. ఆతెల్లదీపాలు. ఆదిరీసులు. యేం బాగుందయ్యా. వారేవా !

సురా—నీభార్యను పుట్టింటికంపావంటగా. నిజమేనా ?

కోట—ఆముండను తగిలేచిన కాడనుంచే నా పేనం చుకంగా వుంది.

సురా—నీవదృష్టవంతుఁడవు గనుక సుఖపడితివి. నా భార్యను వెళ్ళమంటే వెళ్ళదు గందా.

కోట—ఆమ్మో ! ఆ అమ్మోరేనా కదిలేది. తెల్లారి లెగిసి ఆ తల్లి మొగం సూత్తే పాపాలన్నీ నాశనమై పోవాల్సిందేగాని చామాన్నమా. చాచ్చాతుపారతమ్మోరు. అన్నపూర్నాదేవి. సేతులెత్తి దండమెట్టాలి. ఏంత తాగుంటేనేమయ్యా ! సాకునున్నా ! ఎదుటనున్నా మంచికి మంచి సెబ్బరకు సెబ్బ సెప్పుకుంటారుగదా! నీపాలిటెట్టపడ్డదో మారాజా ! మానుబావుఁడవు. నా యిల్లాలుందిబాబూ ! ఓమాలి కోపంవచ్చి బంకుచ్చు కెంటమడితే నీ జిమ్మదియ్యా ! నీ మొగాన ముద్దు లెట్టుకోమని ఘంకామీద ఛడేల్ మని దెబ్బ కొట్టి తుఱ్ఱునెగిరిపోయింది. దాని తచ్చాగోయ్యా ! మల్లీ దాన్ని మొగం చూత్తే నీ యెడంకాలి జోడు నా మొల్లో కట్టు. గుమ్మంలో కొత్తేనా నాచామిగంగా ! పంబ పంబో యని యూపసువ్వ యీపుమీద మోగొద్దంటయ్యా !

(తెఱలలో వాద్యముల మ్రోత)

గుర—అదేంటయ్యో ! చాత్తుర్లుగారూ !

(ఒకఁడువచ్చి అందరికి తలకొక కాగితమునిచ్చి పోవును.)

కోట—సూడవయ్యా చాత్తుర్లు.

సురా—(చదువును) ,, మద్యపాన నిషేధమును గూర్చి చౌకులో బహిరంగసభ జరుగునుగాన నెల్లరు విచ్చేయఁ బ్రార్థితులు. సభాకాలము సాయంకాలము. 5-30 లకు. ''

వెధవలు వీళ్లు చెప్పేవాళ్లు, మనం వినేవాళ్లమునా. వీళ్ళే మనకు దొరలల్లేవుండే.

గుర—తాగొద్దంటారేందయ్యా !

సురా—అవును.

గుర—ఆళ్ల దేంబోయిందంట.

సురా—నే ననేది అదే.

గుర—యీ సబలు చాలా నాళ్లనుంచి జరుగుతుండాయి గందా వోరన్నా మానేచారా ?

సుర—వీరి మాటలు లెక్కా! పత్రమా! నూనుకి అచ్చావేచు వెన్నను దుకానంలో.

కోట—పోసి ఆరేంచబుతారో. విందారి.

గుర—నాకూ అట్టాగే వుందిరా ?

సురా—వారుచెప్పేది నే చెబుతా వినండి. ఈపద్దతంతా తప్పంటారు తాగవద్దంటారు. శాస్త్ర చదువుకున్నవాళ్ళు గనుక చిలువలుకు పలువలు పలువలకు చిలువలు, పన్ని కధలుగా చెబుతారు. దాన్ని పూర్వపక్షం చేద్దామని నేనుగూడా కొన్నిగ్రంధాలు చూచా. శాస్త్రకేయులంతా తాగవచ్చునన్నారు. శ్లోకాలు వ్రాశారు.

గుర—నీవీ గొడవంతా యెప్పుడు నేర్చుకున్నావంట.

సురా—ఇప్పుడు శాస్త్ర యీ వ్యవహారంలో దిగిన కాడనుంచి లేదు కాని. మా ముసలాడు బాగున్నప్పుడంతా చదువుకోనడమేగా నాపని. అసలు యీ ఆధారములన్ని చూడకుండానే యిందులో దిగానకున్నావా?

కోట—అట్లా అయితే ఆళ్ళమాట మనకెందుకు? సిత్తుగా తాగొచ్చునన్నమాటే.

సురా—ఆహా! [illegible]కుగా. నడిరోడ్డుమీద. కాలుమీద కాలు వేసుకొని లొటెత్తి దంచొచ్చు. అడ్డంవచ్చిన వాళ్ళని మెత్తగా దంచొచ్చు. మన్ని కాదనేవా రెవరు!

(వెంకన్న ప్రవేశము.)

అమ్మయ్యా ! రండి. అంతారండి.

కోట—కరుసంతా సిద్దేనా ?

వెంక—ఆహా !

గుర—అట్లయితే మనమంతా తాగుదారి. చబకెల్దాం. ఆళ్ళమాట విందాం. నచ్చుద్దాచరే వూరుకొందాం లేకపోద్ది నాలుగురాళ్ళు యిసుర్దారి. బుర్రలు మోత మోగాలి.

సురా—అట్లా చేశామా ! మన్ని యెవరును యేమియు ననరు ?

కోట—పోలీచాళ్ళేమనరు గందా ?

సురా—అందులో వుండే పసందు చూచే వచ్చితినిగా.

కోట—అందుకనేగా ! సదువుకొన్నాయన గూడా మాతో వుంటే కూసంత మంచి దెందుకైనా ! అని అనుకోడం.

గురు—అయితే పదండి మరి. ప్రొద్దెక్కకుండా !

(అందఱు నిష్క్రమింతురు.

శ్రీ

సురానంద

అష్టమాంకము.

[ఆసుపత్రియందొక గదిలో మంచముమీఁద సురానందుఁడు కూర్చుండి ప్రవేశము].

సురా—ఒకసారి చెప్పుదిబ్బలఁ దిన్నప్పుడు తిన్నఁగా బుద్ధికలిగి యుండరాదా! ఈ దెబ్బలాట లెందులకు? ఎండు రోగముమీఁదఁ గల్లు త్రాగితే నంజురోగం కూడా సంప్రాప్తమయినది. ఇఁక నేను బ్రతికి బయటపడే మార్గమేమీ కనుపించలేదు. ఈ ఆసుపత్రిలో నాలుగు డబ్బులుంటే తిన్నఁగా చూస్తారుగాని నావంటి వారి మొగం చూడనే చూడరు. వీళ్ళ చర్యలు బావగారి మీద బరాతమువలె నుండును. ఎత్తాను జన్మ. పాడుజన్మ. ఒకరిని సుఖపెట్టితినా నేను సుఖపడితినా! తల్లిదండ్రులు చచ్చిరి. ఖైదులోఁ బెట్టినప్పుడే చచ్చిపోవలసిన భార్యా యేదో యింకా నాలుగు దినాలు భూమిమీఁదనూకలుండఁబట్టి అంతవఱకయినా బ్రతికింది. ఏకాకినైతిని, దరిద్రుఁడనైతిని, రోగినైతిని, మిత్రద్రోహినైతిని. దేశద్రోహినైతిని, బంధువిదూరుఁడనైతిని. (దగ్గుచు) ఈదగ్గుతో రాత్రింబవళ్ళు నాదుంప తెగిపోతూవుంది. ఒళ్ళంతా కళ్లేమై పోయె. పొగరుఁబోతుతనంగా రాడీ ముండవాళ్ళతో చేరి తిరిగితే పాపం యేనాటికైనా బ్రద్దలుకాకుండా వుంటుందా! కులగోత్రాలు లేకుండా మాలవాడితో, మంగలవాడితో, యూనాది వాడితో, బుడబుక్కలవాడితో, కల్లుదుకాణాల్లో చేరి తప్ప తాగిన తుప్పతులవాడిని. ఎక్కడో నరకలోకం వుందంటారు,

ఇక్కడనే వుంది ఈ శస్త్రీలేమిటి ? ఈబాధేమిటి ! పాకవాళ్లి నీళ్ళు బోస్తే తాగుతున్నానా ? నా బ్రాహ్మణీక మిట్లావుంది. ఓ పాడు మనస్సా ! కాసేపు బుద్ధిచెప్పకోరాదా ! పశ్చాత్తాపముఁ జెంది భగవంతుణ్ని యిప్పుడు తలచుకొన్నా సూక్ష్మముగా మోక్షమన్నా దొరకుతుంది. వేసుకో ! చెంపలు వేసుకో. నీచరిత్రలోకానికిఁ జాటు. అలవాటున్నవారిని యీ భండాలపు వృత్తిని విసర్జించుమని బోధించుము.

గీ. యశము నశియించె గౌరవ ♦ మడఁగిపోయె
ఆర్యసంతతియందప ♦ ఖ్యాతి కలిగె
ధనముక్షీణించె బలము నా ♦ శనము జెందె
రూపము హరించిపోయె నా ♦ శనముడిగె.

గీ. గుండెలును మాడిపోయె నా ♦ యండపడియె
దుఃఖము భరింపలేక నా ♦ తోయజాక్షి
ప్రాణములఁ గోలుపోయె నీ ♦ వరుసరోగ
పూరితుఁడనై చు బాధల ♦ పొందుచుంటి.

గీ. చేతఁగాను లేకుండుటఁ ♦ జేసినాఁడ
దొంగతనమును భటులకు ♦ లొంగినాఁడ
చేతమలమూత్రముల పాత్రి ♦ సిగ్గులేకఁ
దాల్చిమోసితిఁ జెరనున్న ♦ తరుణమందు.

గీ. వెలవెలందికి కోరిన ♦ విధముగా నె
వ్రాసియిచ్చితి భూముల ♦ పట్టెడన్న
మునకుఁ గట్టంగగుడ్డకు ♦ మోమువాచి
బయటకుం గొట్టబడితి ని ♦ వరుసఁ దుదకు.

గీ. కోలుపోతిని గృహము లో ♦ కులకొసంగ
వలసిన ఋణంబు క్రిందను ♦ నిలువనీడ

లేక నల్లాడుచుంటి నీ ♦ లీలవారి
వారి పంచలఁజేరి ని ♦ ర్భాగ్యవశత.

గీ. చదివితిని మూడుభాషల ♦ శాస్త్రములను
వేదముల నేర్చుకొంటి ని ♦ విధినిబుద్ధి
మాలిఁదిరుగుట వాటిని ♦ మంటఁబెట్టి
పశువునై పోతి మెదడును ♦ పాడుపడియె.

గీ. దుండగఁపు జట్టుతోఁగూడి ♦ దుష్క్రియాప
రుండనై వారివీరిని ♦ బండబూతు
లెల్లఁదిట్టి కొట్టినపను ♦ లెల్లనన్ను
కట్టిగుదుపుచున్నది ♦ యిట్టులకట.

గీ. కానజనఘోష హేతువౌ ♦ కార్యములను
దవిలిచెడిపోక సత్క్రియా ♦ దక్షులగుచు
భరతమాతకు యశము గూ ♦ ర్పంగ వలయు
ఆర్యకులధర్మముల గౌర ♦ వాదులెల్ల
నిలుపవలయుఁ బ్రమోదంబు ♦ గొలుపవలయు.

[అప్పుడు కల్లగుడ్డలతోఁ గాంపౌండరు పరివార సహితుఁడై ప్రవేశించును.]

కాంపౌం — సురానందా! బాధ యెట్లున్నది?

సురా — ఎట్లున్నదని చెప్పుదును. బ్రతికినవాఁడను గాను, చచ్చిన వాడను గాకుంటిని. దగ్గువలన నిద్దుర పట్టుటలేదు. పుళ్ళన్నియును మంటలు పోటులుపుట్టి కూర్చుండ లేను. పండుకొన లేను. నిలువఁ బడలేను. నాఅవస్థ పరమాత్ముఁడే యెఱుఁగ వలయును. రామ రామా!

కాంపౌం — నీనోట రామనామము వెలువడినది. ఆశ్చర్యము.

సురా — అయ్యా! నాకు వేఱుగ నరకలోక బాధలు కావలయునా?

అన్నియుఁ బొందుచుంటిని. ఏమో! ఇప్పుడైన భగవంతుని గొలుచుకొనిన నా యవస్థలఁ దప్పించునేమో అని ఆశ-

(కట్లూడఁదీసి మఱలకట్లు గట్టుచుండ బాధతో) అమ్మయ్యా! అనుచుండును.

కాంచ—ఇప్పుడమ్మయ్యాగా వుందా నాయనా! (అని కట్లు కట్టుచుండును).

సురా—బాబూ! నెమ్మదిగాఁ గట్టండి. బాధకోర్వ లేకున్నాఁడను. దిక్కులేని నాఁడనని దయనఁ గటాక్షించవచ్చును.

కాంచ—దిక్కులేకేమి నీపూర్వులనెఱుఁగనా? నీ కర్మమున కెవరేమి చేతురు?

సురా—కర్మముగాదా మఱి!

గీ. ధనము సర్వస్వమును వృథా ♦ త్రాగుటకును
భోగములకును వెచ్చించి ♦ రోగములను
దెచ్చుకొని యాసుపత్రికి ♦ వచ్చి యిట్టి
బాధపొందుట కర్మాను ♦ భవమె నిజము.

అయ్యా, ఈనాస్థితిని జూచుకున్న జీవితము పై నాశరో నశించుచున్నది. అక్కడనుభవించ వలసిన వెన్నియోయుండ నిక్కడఁ గూడ నేలనేడ్పింతురు. అబ్బా! దాహము. నోరు తడియారుచున్నయది.

కాంచ—మేమెంతచేసిన నేమి ప్రయోజనము.

(డాక్టరుగారు ప్రవేసించి)

డాక్టర్—వెల్ హౌ యిజ్ పేషెన్ట్.

సురా—అయ్యో:-ఇట్లా వున్నానండి.

గీ. చావు బ్రతుకులలోన ని ♦ శ్చయము లేనొ
మెలుగలేకుండ మంచాన ♦ దొరలిదొరలి

దగ్గుచును మూల్గుచును పరా ♦ త్పరుని దయకు
నెదురు చూచుచు నున్నాఁడ ♦ నిటుల దేవ.

డాక్టర్—(రోగినిచూచి పెదవి విరచి కాంపౌడరుతో వెడలిపోవును)

సురా—(ఆయాసముగా) అయింది. సర్వమంగళ మైనది. ధనము నకు...మానమునకు...ప్రాణమునకు నీళ్లు వదలుకొనవచ్చును ?

మ. ధనసర్వస్వము...బాడు...చేసి—జమునై...
దౌర్భాగ్యునై—త్రాగుబోతునై—దొంగనునై...
కృతఘ్నునయి—బంధుద్రోహినై—ప్రాణకాంతను
గోల్పోయిన పాతకుండనయి...నానారోగజా
లంబు—చేతను—చావంగను—సిద్ధమైన
నను రాధాకృష్ణ—గొంపోఁగదే—:

(చెంపలు వాయించుకొని) భగవంతుఁడా! అపరాధిని- క్షమింపుము. తండ్రీ నీకేలదయవచ్చును ? మహాద్రోహిని. ఇది మరణ వేదన గాఁబోలును. అరుగో- యమకింకరులు. అమ్మయ్యో! ఎంత భీకరముగానున్నారు. వీండ్లతో అరణ్యాలులో ముళ్లలో-పొదల్లో! పురుగులలో- పుట్టలలో నడిచి పోవలసిందేనా ! ఆకొండల మీఁద కాళ్ళుఁగాలవా ! ఎత్తులుమీఁద కెక్కఁగలనా ! ఏరులు దాటవలసిందేనా ? ఈదలేనుగందా ! నామాట వింటారా ! నామీఁదదయ తలుస్తారా ! చేతగాదంటే పూరుకుంటారా ! యమలోక శిక్షల పుస్తకంలో తాగుబోతునకు సీసంగాచి గొంతుకలో పోయడంశిక్ష చెప్పినారే- వేడిగాదూ ? గొంతుగాలదూ? నాయట్టి పాపాత్ముఁడికీ శిక్షకావల్సిందే- బ్రాందివేడి. సారావేడి. కల్లువేడి. యిన్నివేడులు పట్టిన నాకడుపెంతకైనఁ దగినదే—ఏమంటారు ! రమ్మంటారా! నాయన్లారా! ఎట్లారాను ? డాక్టరుగారితో చెప్పకుండా నేనా ? మాధవయ్యను జూడకుండానేనా ? కాస్త టయిం యివ్వరాదూ ? యివ్వనంటారా !

బాబుల్లారా! మా అన్నయ్యను రానీయండి. ఏమన్నా యిప్పిస్తాను. లంచా లొద్దంటారా! మీవంటి కింకరులకెందరికో యిచ్చాగా! మీ కెందుకు వద్దు? పోనీయండి. ఆమిట్టిచూపు లెందులకు? మూలిగే నక్కమీద తాడిపండు పడ్డట్టుగా నామీద నేనా మీ పౌరుషము. ఏమంటారు! ఆఁ. దగ్గఱకువచ్చి చెబుతారా? అమ్మయ్యో! దగ్గఱకు రాకండి. రానవడంలేదు. వస్తాను. గదలెత్తకండి. మొత్తకండి— (అని కనులుమూసి మఱలఁ దెఱచి ఏమిది! ఎవరును కనుపించరే! ఇది మరణవేదనమా? అదుగో! చేతులకుఁ గాళ్ళకుఁ బ్రాళ్ళనువేసి బంధిస్తూ వున్నారు. హర! హరా! వెళ్ళవలసిందేనా? ఓ భారత లోకమా!

కీర్తన.

ముఖారి - రూపకం.

పోవుచున్నానో - పుణ్యలోకమా? నిన్నుఁబాసి॥ పో॥

1. జడుఁడనౌచునమ్మా నీదు। కడుపునందుఁబుట్టి యిట్టి। చెడుగులఁ జేసిన దానికి॥ శిక్షపొందగ యమపురికిదె॥ పో॥

2. మదిని భశ్చాత్తాపమంది। వదలుఁడంచు బ్రతిమాలితి। వదలము నడు వుమటంచును! గదలతో బెదరించి లాగఁగ॥ పో॥

(అని ప్రాణముల వదులును)

(తెఱవాలును.)

శ్రీ

సురానంద

నవమాంకము.

(ప్రవేశము. మాధవరావు)

అక్కటా! కథాంతమైనది. కథానాయకుఁ డస్తమించె. లోకమున కీకథ నీతిదాయకమై యలరాఱుఁ గాత ఆహా! త్రాగుడం దలవాటు పడిన వారిదురవస్థ లెంతవిపరీత స్థితిలోనున్నయవి.

మ. ధనసర్వస్వమడంగి పోవుటలు నిం ♦ దల్ బొందుటల్ సద్యశం
బునునగ్గిఁ బడఁద్రోసికొంటలు కులం ♦ బుఁ మట్టిపాల్సేయుటల్
జనఘోషంబున మెల్లి రోగములతో ♦ చావందుటల్ ఆసుప
త్రిని యిద్దేఫలమై చెలంగఁగద ధా ♦ త్రిఁ మద్యపాహీంలకున్,
ఓ భారతాంబా! భారతాంబా!

భరత—(ప్రవేశించి) ఎవ్వరీ భక్తుఁడు నన్నుస్మరించి నాఁడు.

మాధ—(సాష్టాంగదండ ప్రణామంబు లాచరించి) తల్లీ! నీవే నమ్మా! భారతాంబవు? నీరూపంబునుజూచి నీవే భారతాంబవని భవద్దర్శన భాగ్యంబు లభియించుటఁజేసి పుట్టెడు దుఃఖములో నుండియు సంతసించు చున్నాఁడను.

భరత—నాయనా! భారతీయా! ఈనారూప మిప్పటిది గాదు.

సీ. ఏనాఁడు నాపాల ♦ నీబ్రాంది దిగినదో
యానాఁడె యీరూప ♦ మందినాను
ఏనాఁడు సారాయ ♦ మెల్లెడ వెలిగెనో
యానాఁడె యీరూప ♦ మందినాను